ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
5-5-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 93 పేజీలు: 12 వెల: 6.50

## భారత్ నౌకలను అనుమతించబోం

## తెరుచుకున్న బద్రీనాథ్ దేవాలయం

5లో

# మూడేళ్లలో 'అమరావతి'



- పర్యవేక్షణ బాధ్యత మంత్రులదే
- త్వరలోనే నామినేటెడ్ భర్తీ
- కడపలో 3 రోజులు మహానాడు
- టెలి కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** మూడేళ్లలో అమరావతి రాజధాని నిర్మాణ పనులను పూర్తి చేసి, ఘనంగా ప్రారంభోత్సవాలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.ఈ విషయంలో ఆకుంఠిత దీక్ష,సంకల్పంతో అందరు కలిసి పనిచేద్దాన్నారు. వాగ్దానం చేసాం, ఇక పనైయిపోయిందనే దిశలో కాకుండా పరిపూర్ణ కార్యచరణతో పని చేయాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులకు ఆకర్షించడంలో అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు ఒక స్థిర లక్ష్యంతో శ్రమించాలన్నారు. ప్రధాని సభ విజయవంతమైన నేపథ్యంలో కూటమి మంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు, ముఖ్య నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇక అంతా మీ చేతుల్లోనే ఉందంటూ పురపాలక శాఖ మంత్రి నారాయణకు లక్ష్యాన్ని నిర్ధేశించారు. నిర్ధేశిత లక్ష్యం మేరకు పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా సిఎంకు నారాయణ తెలిపారు. రాజధాని పునఃప్రారంభానికి ప్రధాని మోడీ అంకురార్పణ చేయడంతో ఇక పనులపై దృష్టి సారించినట్లు తెలిపారు.

ఇప్పటికే రూ.49వేల కోట్ల విలువైన 74 పనులకు అధికారులు ఏజెన్సీలను ఖరారు చేసి, ఎల్ఓఏలను అందచేశామన్నారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టరులను త్వరగా ప్రారంభించేలా చూడటంతో పాటు సకాలంలో పూర్తి చేయించడంపై దృష్టి సారించారు.ఐకానిక్ టవర్లు,హైకోర్టు,అసెంబ్లీ భవనాల లోపలి భాగాల నిర్మాణంపై చర్చించారు. త్వరలో ఐఐటి నిపుణుల క్షేత్ర పరిశీలన చేస్తామని తెలిపారు.నమూనాల పరిశీలన,ఖరారుకు సీఆర్డీఏ, ఐఐటి మద్రాసు మధ్య ఒప్పందం ఉంది. భవనాల డిజైన్లను ఐఐటి నిపుణులు పరిశీలించి ఆమోద ముద్ర వేస్తారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల నీటిలో నానిన ఐకానిక్ టవర్లు,హైకోర్టు పునాదుల పటిష్టతను ఐఐటీ నిపుణులు మరోసారి పరిశీలించనున్నారు. గతేడాది ఆగస్టులో నీరున్నప్పుడు ఓసారి పరిశీలించారు. నీరు తోడాక మరోసారి పరీక్షించాలని ఐఐటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి 2 నెలల క్రిందటే సిఆర్‌డిఏ లేఖ రాసింది. ఇప్పటికే హైకోర్టు నిర్మాణానికి టెండరు ఖరారైంది. ఐకానిక్ టవర్ల టెండర్లూ ఖరారైతే నిపుణులను అమరావతికి రప్పించాలన్న ఆలోచనలో సిఆర్‌డిఏ అధికారులు ఉన్నారు. నమూనాలు ఖరారైనందున,ఆ భవనాల్లో అధికారులు,సిబ్బంది ఛాంబర్లు ఎలా డిజైన్ చేయాలనే అంశంపై నమూనాలను పరిశీలించారు. హైకోర్టు భవనం టవర్ పైకి సందర్శకులు వెళ్తే అమరావతి నగరం మొత్తం కనిపించేలా డిజైన్‌లో స్వల్ప మార్పులు చేయాలని సూచించినట్లు మంత్రి సిఎం చంద్రబాబు నాయుడుకు వివరించారు. సచివాలయం,విభాగాధిపతుల కార్యాలయాల టవర్ల టెండర్ల గడువును 5వ తేదీ వరకు సిఆర్‌డిఏ అధికారులు పొడిగించిన విషయాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వచ్చారు. గత నెలలో 3 ప్యాకేజీల క్రింద రూ.4,689.82 కోట్ల అంచనాలతో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. ప్రస్తుతం మొదటి ప్యాకేజీ క్రింద రూ.1,126.51 కోట్లతో జిఏడి టవర్ నిర్మాణం, రెండో ప్యాకేజీలో రూ.1,897.86 కోట్లతో 1.2 టవర్లు కలిపి,మూడో ప్యాకేజీ కింద రూ.1,684.45 కోట్లతో 3.4 టవర్లు కలిపి నిర్మించనున్నారు. తొలుత ఈ నెల 1 వరకే బిడ్లుదాఖలు చేసేందుకు >>2



# పాక్‌కు భారత్ మరో ఝలక్

## బాగ్‌లిహార్ డ్యామ్ గేట్లు మూసివేత

### పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌కు నీరు లేనట్లే

**న్యూఢిల్లీ, మే 4:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌ను అన్ని వైపుల నుంచి భారత్ దిగ్బంధిస్తోంది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపేసిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా బాగ్‌లిహార్ ఆనకట్ట నుంచి దాయాది దేశానికి నీటి సరఫరాను నిలిపివేసింది. పొరుగు దేశాన్ని ఎండగట్టే చర్యల్లో ఇది రెండోదిగా చెప్పాలి. ఓ క్షిపణిని పరీక్షించిన నేపథ్యంలో ఆ విషయం బయటకు వచ్చింది. నీటి ప్రవాహాన్ని ఆపేందుకు బాగ్‌లిహార్ డ్యామ్ స్లూయిస్ స్పిల్‌వేపై ఉన్న గేట్లను కిందకు >>2



# కడపలో మహానాడు

### 26, 27, 28 తేదీల్లో నిర్వహణ

### మహానాడు వేదిక ముస్తాబు షురూ

**కడప (పెండ్లిమర్రి) మే 4, ప్రభాత వార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న మహానాడుకు వేదిక ఖరారు అయ్యింది. మొదటిసారిగా కడపలో ఈనెల 26, 27, 28 తేదీలలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మహానాడును కడప నగర శివారులోని పబ్బాపురంలోని ఉపాధ్యాయులకు సంబంధించిన స్థలంలో నిర్వహిస్తున్నారు. మహానాడు వేదిక ఖరారు కావ డంతో ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డితో పాటు >>2

# పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**నాయుడుపేట, మే 4 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా నాయుడుపేట, ఓజిలి మండలాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో పిడుగుపాటుకు గురై ఇద్దరు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. నాయుడుపేట మండలం వద్దిగుంట కండ్రిగలో అల్లం భాస్కర్(45), ఓజిలి మండలం గొల్లపాళెంలో కార్తీక్ (13)అనే బాలుడు పిడుగుపాటుకు మృతిచెందారు. బాలుడు కార్తీక్ పంటపొలాల్లో వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురై అపస్మారకస్థితిలో పడిఉండటంతో పక్కనే ఉన్న స్థానికులు గుర్తించి 108సహాయంతో చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అప్పటికే బాలుడు మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడి తల్లిదండ్రుల రోదన పలువురిని కంటతడి పెట్టిం చింది. ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం..

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 4, ప్రభాతవార్త :** నేడు ప్రపంచమంతా భారతీయ యోగాను అభ్య సిస్తూ, సాధనకు ప్రాధాన్యతనిస్తున్న నేప థ్యంలో యోగా ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన విస్తరిస్తోందని, యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చునని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్య పేట పట్టణంలోని లయన్స్‌క్లబ్ సమావేశ మందిరంలో గాయత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన అభినందన, సన్మాన సభకు రాజగోపాల్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఇటీవల భారతదేశం తరఫున ఢిల్లీలో జరిగిన రెండవ ఆసియన్ యోగ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకాన్ని సాధించిన విజయవాడకు చెందిన యోగసాధకురాలు బాలశిరీషను ఎంఎల్ఏ రాజగోపాల్ అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.



ఆదివారం విజయవాడ సమీపంలో బందరు రోడ్డులో చెట్టుకూలిన దృశ్యం

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

## దెబ్బతిన్న ఉద్యాన పంటలు

### వరి, మొక్కజొన్నకు తీరని నష్టం

### విజయవాడలో ఈదురుగాలులతో వర్షం

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఆదివారం ఉదయం నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈదురు గాలుల దాటికి చెట్లనుంచి మామిడికాయలు రాలిపోయాయి. దీంతో మామిడి రైతులు లబోదిబోమంటున్నారు. పలుచోట్ల రహదారుల వెంట వృక్షాలు నేలకొరిగాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తిప్పలు పడుతున్నారు. వర్షం ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించింది.

విజయవాడ నగరంలో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. పలుచోట్ల రహదారులపై నీరు నిల్చింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. చాలా రోజులుగా వేసవి ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న విజయవాడ వాసులకు ఈ వర్షం కొంత ఉపశమనంకల్గించింది. విజయవాడలోని మొగల్రాజపురం, పటమట ప్రాంతాల్లో భారీ వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో నీరు నిల్చింది.పండిట్ నెహ్రూ బస్టాంట్ సమీపం లోకి వర్షపు నీరు చేరింది. భారీ వర్షాల వల్ల ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును మూసివేశారు. శ్రీ కనకదుర్గానగర గుండా భక్తులు రాకపోకలు కొనసాగించేలా ఏర్పాట్లు చేశారు. పెనమలూరు,గన్నవరం నియోజక వర్గాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు కొన్ని చోట్ల చెట్లు రోడ్లపై పడ్డాయి. ఉయ్యూరు-కాటూరు రోడ్డుపై చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కల్గింది. ఎన్టీఆర్,కృష్ణాజిల్లాలో భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. వరి, మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం కల్గింది.ఎన్టీఆర్ జిల్లాలో భారీ వర్షం పడుతోంది. చెట్లు, హోర్డింగ్‌లు నేలకొరిగాయి. రోడ్లపై మోకాళ్ల లోతులో నీరు నిలిచింది. స్వయంగా కలెక్టర్ లక్ష్మీశా రంగంలోకి దిగారు. మోటార్లు పెట్టి నీటిని తోడించే చర్యలను కలెక్టర్ చేపట్టారు. రోడ్లపై పడిన చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించేలా దగ్గరుండి కలెక్టర్ లక్ష్మీశా పర్యవేక్షించారు. ఈరోజు ఈదురు గాలులతో కూడిన వర్షం పడిందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ట్రాఫిక్‌కు అంత >>2



## టెలికమ్యూనికేషన్ బ్యూరో డైరెక్టర్‌గా రేవతి

### అంతర్జాతీయ పదవికి శ్రీకాళహస్తి మహిళ

**తొట్టంబేడు,మే 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన ఓ మహిళకు అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ బ్యూరో డైరెక్టర్‌గా భారత దేశం తరఫున నామినేట్ చేసారు.ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. ఆదివారం ఈ సమాచారం అందటంతో పలువురు ప్రముఖులు ఆమెను అభినందించారు. గతంలో రేవతి ఇండియా తరఫున ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్‌లో రేడియో రెగ్యులైజేషన్ బోర్డులో అడ్వకేటింగ్ సేవలో పని చేస్తున్నారు.ఆదినుంచి శ్రీకాళహస్తికి చెందిన మహిళలకు అరుదైన అవకాశం లభిస్తుంది.జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన మహిళల్లో >>2

# క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో 25 వేల ఉద్యోగాలు

## భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశపు తొలి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజా రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ శుభపరిణామాన్ని ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని 'ఎక్స్' వేదికగా ఆయన పేర్కొన్నారు. 25,000 ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ రూపొందిందని వివరించారు. విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షించడానికి పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడానికి ఇది దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో స్థానికుల ప్రతిభను ప్రపంచానికి అందించే శక్తివంతమైన సాధనమిదని చెప్పారు. ఈ ప్రపంచస్థాయి సృజనాత్మక టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్,కథల తయారీతో పాటు ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుందని వెల్లడించారు. అత్యాధునిక మౌలిక సదుపాయాలు,ప్రపంచ భాగస్వామ్యాలు మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్ ల్యాండ్ అకాడమీ వేదిక కానుందని తెలిపారు. సృజనాత్మక,డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా ఇది మారుతుందన్నారు. పరిపాలనా విధానాల్లో తాము తీసుకుని వస్తున్న మార్పులకు ప్రజలనుంచి అనుహ్య స్పందన లభిస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఎక్స్' ఖాతాలోనే ఒకప్పుడు పాలనను ప్రజల వద్దకు తీసుకుని వెళ్లామని చంద్రబాబు అన్నారు..ఇప్పుడు ఏకంగా ప్రజల చేతుల్లోకే పరిపాలన వెళ్లిందన్నారు.పాలన సంస్కరణల్లో మనం తీసుకున్న ప్రతి రంగం విజయవంతమైందన్నారు. వాటప్స్ గవర్నెన్స్‌తో ప్రజలు ప్రభుత్వం నుంచి >>2



ప్రమాదంలో ధ్వంసమైన వాహనాలు

# ఒక్కచోటే మూడు ప్రమాదాలు

### ఐదుగురు మృతి

**ఒంగోలు, ప్రభాతవార్త :** ప్రకాశం జిల్లాలో దాదాపు ఒకే సమయంలో మూడు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. ఆదివారం తెల్లవారుజామున ఒంగోలు మండలం కొప్పోలు సమీపంలో కోడిగుడ్ల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడి ముగ్గురు మృతి చెందారు. నెల్లూరు నగరానికి చెందిన లారీ డ్రైవర్ రమణయ్య(60), నెల్లూరు జిల్లా గుడిపల్లిపాడుకు చెందిన ఆర్.బాబు(45), అదే గ్రామానికి చెందిన నాగేంద్ర (25) అక్కడికక్కడే మృతి చెందారు. బోల్తా పడిన లారీని మరో లారీ ఢీకొనడంతో పలువురికి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆ ట్రాఫిక్‌లో ఆగి ఉన్న కారును వెనుక నుంచి మరో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో రెండు లారీల మధ్య ఇన్నోవా కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న టి.పావని(25), కౌషిక్(14) మృతి చెందారు. వీరు గుంటూరు జిల్లా కాకాణి నుంచి తిరుమలకు దైవదర్శనం కోసం వెళ్తున్నట్లుగా గుర్తించారు. ఈ కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు.

**సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్న ఎస్పీ:** ఒంగోలు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదస్థలాన్ని స్వయంగా పరిశీలించిన >>2

# ప్రపంచస్థాయి డిజైన్లతో 'అమరావతి'

### - మంత్రి నారాయణ



**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నగరంలో నిర్మించే భవనాలు ప్రపంచ ప్రఖ్యాత డిజైన్లతో ఉండేరీతిలో చర్యలు తీసుకుంటున్నట్లు పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఆయన 'ఎక్స్' వేదికలో ఆ విషయంలో రాజీపడొద్దని రాజధానికి డిజైన్లు అందిస్తున్న నార్మన్ ఫోస్టర్స్, హాఫీజ్ కాంట్రాక్టర్, ఎల్అండ్‌టి సంస్థల ప్రతినిధులకు స్పష్టం చేసారు.వారితో కీలకంగా జరిపిన సమావేశంలో అసెంబ్లీ, సెక్రటేరియట్, ఇతర నిర్మాణాల్లో ఆధునికత ఉట్టిపడేలా ఉండాలని సూచించినట్లు వివరించారు. గ్రీన్ బిల్డింగ్ తరహాలో నిర్మిస్తున్న భవనాలకు తగిన విధంగా రూపకల్పన ఉండాలని సూచించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా డిజైన్లు సిద్ధం చేయాలన్నారు. దీనిపై ఆయా సంస్థల ప్రతినిధులు వారు >>2

# కుప్పం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి భూసేకరణ సర్వే

**కుప్పం, మే 4 ప్రభాతవార్త :** కుప్పం నియోజకవర్గంలోని రామకుప్పం మండలం,శాంతిపురం మండలాల మధ్యలో ఎయిర్‌పోర్ట్ నిర్మించాలని సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయించిన విషయం విదితమే. 2019లో సిఎం చంద్రబాబునాయుడు ఎయిర్‌పోర్టు నిర్మాణంకు శంకుస్థాపన చేసి 100 కోట్ల నిధులు కూడా మంజూరు చేశారు. అప్పట్లో దాదాపు 483 ఎకరాల మేర భూములను కార్గో ఎయిర్‌స్ట్రిప్ నిర్మాణం కోసం సేకరించి పలువురు రైతులకు భూపరిహారం సైతం అందించారు. అయితే అదే ఏడాది వైఎస్సార్సీ ప్రభుత్వం రావడంతో కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది జరిగిన ఎన్నికల్లో సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి మరలా అధికారంలో వచ్చింది. దీంతో కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణ ఆశలు రెక్కలు తొడిగాయి. శాంతిపురం మండలం అమ్మవారిపేట, రామకుప్పం మండలం కిలాక్ పోడు, విజలాపురం ప్రాంతాల మధ్య >>2

5-5pg2exHMNWJQE.qxd:5-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1






ఆదివారం న్యూఢిల్లీలోని సుబ్రమణ్యం ఆడిటోరియంలో కొత్తగా రూపొందించిన వరివంగడాలను ఆవిష్కరిస్తున్న కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

# మూడేళ్లలో 'అమరావతి'

>> గడువిప్పనున్నారు. కాంట్రాక్టర్లు విజ్ఞప్తిపై మరో 4 రోజులు పొడిగించారు.ఈ సందర్భంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ అమరావతి ఒక నగరం కాదు,అధునాతన శక్తిగా మారుతుంది అంటూ అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన ప్రసంగం స్ఫూర్తి నింపిందని తెలిపారు.ప్రధాని ఇలా ఆనందం గర్వకారణమని చెప్పారు. ప్రజలందరి భాగస్వామ్యం, మూడు పార్టీల నాయకులు,కార్యకర్తల కృషితో సభ విజయవంతమైందని వెల్లడించారు. మంత్రులు,ఎంఎల్ఏలు సమన్వయంతో పనిచేశారని,ప్రభుత్వ యంత్రాంగం సమర్థంగా విధులు నిర్వర్తించిందంటూ సిఎం అభినందించారు. రాష్ట్ర వృద్ధిరేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందని ప్రధాని వ్యాఖ్యలు భవిష్యత్ రాజధానిని ఆవిష్కరించాయని పేర్కొన్నారు. ప్రజా రాజధానికి ఆయన భరోసా ఇవ్వడాని, దేశానికే అమరావతి మార్గదర్శిగా రూపొందుతుందన్నారు. ప్రజలందరి భాగస్వామ్యంతోనే సభ విజయవంతమైందని చెప్పారు. అమరావతి ఆవశ్యకతను వివరించేందుకే ప్రధాని చేతుల మీదుగా పనులు పునఃప్రారంభించామని వివరించారు. అమరావతి నగరం కాదు, ఒక శక్తిగా మారుతుందన్న ప్రధాని మాటలు స్ఫూర్తిని నింపాయని తెలిపారు. రాష్ట్ర వృద్ధి రేటుకు అమరావతి కేంద్రంగా ఉంటుందని ఆయన చేసిన వ్యాఖ్యలు భవిష్యత్ రాజధానిని ఆవిష్కరించాయని చెప్పారు. మోదీ ప్రసంగం ప్రజల పట్ల ఉన్న అభిమానానికి, రాష్ట్రాభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలిచిందని తెలిపారు.మంత్రులు, నేతలకు అప్పగించిన పనులను బాధ్యతగా వ్యవహరించి బ్రహ్మాండంగా పని చేశారని అభినందించారు. లక్షల మంది ప్రజలు పోటెత్తినా ఎక్కడా ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అన్ని ప్రాంతాల ప్రజల భాగస్వామ్యంతో ఉత్సాహంగా కార్యక్రమం జరిగిందన్నారు. సభ నిర్వహణకు సమన్వయ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని వివరించారు. ఈ కార్యక్రమంపై అన్ని వర్గాల ప్రజల్లో సానుకూలత వ్యక్తమైందని మంత్రులు పార్థసారథి, సత్యకుమార్, నాదెండ్ల మనోహర్,తమ అభిప్రాయాలు చెప్పారు. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తిచేసే ప్రాంతంలో పనులు కూడా జరపాలని చంద్రబాబు సూచించారని అన్నారు. మనదైన స్థితిలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి రూ.11,400 కోట్లు కేంద్రం నిధులు కేటాయించేలా చేసుకున్నాం. ఉత్తరాంధ్ర వాసుల కల అయిన రైల్వేజోన్ సాధించాం.

మూతపడే స్థితిలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు ఊపిరిపోసి రూ.11,400 కోట్లు కేంద్రం నిధులు కేటాయించేలా చేసుకున్నాం. ఉత్తరాంధ్ర వాసుల కల అయిన రైల్వేజోన్ సాధించాం. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నాం. బిపిసిఎల్, ఆర్సెలార్ మిట్టల్, సీమలో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్స్, ఒర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసుకుంటున్నాం. లేపాక్షికొప్పర్తి కారిడార్ తీసుకొస్తాం. ఇటీవల 11 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కులు ప్రారంభించాం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లో పార్కులు ఏర్పాటు చేస్తాం. కడపలో 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు మహానాడు.

**మిగిలిన నామినేటెడ్ పదవులు త్వరలోనే భర్తీ చేస్తామన్న సిఎం చంద్రబాబు..**

రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమం విజయవంతంలో కార్యకర్తల కృషి అభినందనీయమని ముఖ్యమంత్రి అన్నారు.ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేసినా వైఎస్సార్సీపీ చౌకబారు విమర్శలు చేస్తోంది..తిప్పికొట్టండని శ్రేణులకు సూచించారు.

# పాక్‌కు భారత్ మరో ఝలక్

>> దించేశారు. దీంతో పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు ఇక్కడ నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. ఇది స్వల్పకాల చర్యగా అక్కడి అధికారి ఒకరు వెల్లడించారు. దీంతో అవసరమైతే భారత్ కఠిన చర్యలు తీసుకోగలదని పాక్‌కు తెలియజేసినట్లైందని చెప్పారు. బాగ్ లిహార్ డ్యామ్‌ను 900 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి నిమిత్తం చినాబ్ నదిపై 2008లో నిర్మించారు. డ్యామ్ పొడవు దాదాపు 145 మీటర్లు కాగా, సింధు జలాల ఒప్పందం కింద పాక్‌కు అత్యధిక వాటా నీళ్లు లభించిన నదుల్లో చినాబ్ కూడా ఒకటి. పంజాబ్ ప్రావిన్స్‌లో ఎక్కువగా పంటపొలాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. ఉగ్రదాడి జరిగిన తర్వాత ఏప్రిల్ 26న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపేసింది. ఆ తర్వాత 29 నాటికే ఈ డ్యామ్ నుంచి పాకిస్థాన్‌కు వెళుతున్న జలాలు నిలిచిపోయినట్లు ఉపగ్రహ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్‌లోని సియాల్ కోట్ వద్దకు వచ్చేసరికి చినాబ్ పూర్తిగా ఎండిపోయింది. పాక్‌లోని పంజాబ్‌లో పత్తి, వరి సాగుకు ఈ నీరు చాలా ముఖ్యం. గత వారం జీలం నది వరద ప్రవాహం పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భయపెట్టింది. అక్కడి ముజఫరాబాద్ సమీపంలో గత వారం జీలం నదిలో నీటి మట్టం ఒక్కసారిగా కొన్ని అడుగులు పెరిగిపోయింది. దీంతో స్థానిక అధికారులు హట్టియాన్ బాలా అనే ప్రాంతంలో ఎమర్జెన్సీ ప్రకటించాల్సి వచ్చింది.

**ఎయిర్‌చీఫ్‌తో ప్రధానిమోడీ ఎమర్జెన్సీ మీట్**

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్ర మోడీ సైనికాధికారులతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ తో ప్రధాని భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధాని నరేంద్రమోదీ నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఉగ్రదాడికి ప్రతిగా భారత సైన్యం తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ముందురోజు భారత నౌకాదళాధిపతి, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠీ కూడా ప్రధానితో సమావేశమయ్యారు. ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా రెండుసార్లు సమావేశమైంది. తొలి భేటీలో భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు సింధూ జలాల పంపిణీని నిలిపివేయాలని, ఉగ్రదాడికి ప్రతిగా ధీటైన జవాబు చెప్పాలని నిర్ణయించారు. రెండో భేటీలో ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు ప్రకటించారు. దాడి చేయాల్సిన లక్ష్యాలు, దాడి సమయం త్రివిధ దళాలే నిర్ణయిస్తాయని తెలిపారు. గతవారం యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత వాయుసేన పాకిస్థాన్‌లోకి ప్రవేశించి దాడి చేసింది. నాటితో పోల్చుకొంటే రఫేల్ యుద్ధ విమానాలు, ఎస్400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో ఐఎఎఫ్ శక్తి గణనీయంగా పెరిగింది.

# 25 వేల ఉద్యోగాలు

>> అవసరమైన సేవలు అందుకుంటున్నారన్నారు. గతంలో నేను ప్రజల వద్దకు పాలన ప్రవేశపెట్టాను. ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రపంచం వేగంగా మారుతోంది. ఈ పోటీ ప్రపంచంలో నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉండాలి. ప్రతి ఒక్కరూ హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలి. కేవలం 25 ఏళ్లలోనే అమెరికన్ల కంటే రెండింతలు ఆదాయం సంపాదించింది మన తెలుగువారే అయినందుకు నాకు గర్వంగా ఉంది. నేనూ, ప్రధాని మోడీ, మిత్రులు పవన్ కల్యాణ్ ఆలోచించేంది ఒకటే. మన రాష్ట్రం, దేశం బాగుండాలని. ప్రపంచంలో మనదేశం అగ్రస్థానంలో ఉంటే, దేశాన్ని నడిపించే శక్తి తెలుగుజాతికి ఇవ్వాలని ఆ భగవంతుణ్ని కోరకుంటున్నాను.గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం కళ తప్పిందన్నారుజ. గత ప్రభుత్వ పాలనలో ఆ ఐదేళ్లూ రాష్ట్రం కళ తప్పింది. అందరం కూర్చుని సంతోషంగా మాట్లాడుకునే పరిస్థితి లేదు. గడిచిన ప్రభుత్వం సృష్టించిన సమస్యలు నా సుధీర్ఘ రాజకీయ అనుభవంలో ఏనాడు చూడలేదు. అన్నీ చిక్కుముడులే. ఒక్కో చిక్కుముడిని విడదీస్తూ వ్యవస్థను సరిచేస్తున్నాం. ఈ ఏడాది రూ. 3.22 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టాం. ప్రజల ఆదాయం పెరగాలి. తద్వారా జీవన ప్రమాణాలు పెరిగి అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలి. మనం విశాలతతో ఆలోచించాలి. టెక్నాలజీని యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఆనాడు నేను హైటెక్ సిటీ నిర్మించాను. ఐటీని ప్రమోట్ చేశాను. దీంతో వేలాది మంది ఐటీ నిపుణులు పుట్టుకొచ్చారు. వారంతా దేశ, విదేశాల్లో ఆర్థికంగా స్థిరపడ్డారు. వారి తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నారు. అప్పుడు ఐటీ ప్రమోట్ చేశాను. ఇప్పుడు ఎఐ, క్వాంటమ్ వ్యాలీ గురించి మాట్లాడుతున్నాను. అలాగే ఆనాడు నేను సెల్ ఫోన్లను ప్రమోట్ చేస్తే దాన్ని కూడా కొందరు ఎగతాళి చేశారు. ఈరోజు సెల్ ఫోన్ లేకపోతే మనం ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది. అయితే సెల్ ఫోన్‌ను సక్రమంగా వినియోగించుకుంటే జీవితంలో అనూహ్య మార్పులు వస్తాయి. వ్యసనంగా మారితే మాత్రం సమస్యలు వస్తాయి.పేదరిక లేని రాష్ట్రమే గమ్యం.అందుకే పీ4ను తీసుకుని వచ్చాను.ప్రపంచం మొత్తం అధ్యయనం చేసి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సిఎం చంద్రబాబు తెలిపారు. ఇది డబ్బుతో పరిష్కారమయ్యేది కాదని మనస్సు పెట్టి పనిచేసి సమస్యను పరిష్కరించేదని చెప్పారు. సాయాజీరావు చేసిన సాయం అంబేద్కర్ ఎదుగుదలకు ఎలా ఉపయోగపడిందో మార్గదర్శిలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఇలా కొందరు గొప్ప వ్యక్తులుగా ఎదగడానికి వెనుకుండి దోహదపడిన వారు ఉన్నారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ లేకుంటే తానూ సాధారణ వ్యక్తిగానే ఉండేవాడినని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన వద్ద నేర్చుకున్న క్రమశిక్షణ, పట్టుదలే తన ఎదుగుదలకు ఆదర్శమని వెల్లడించారు. పీ4 విధానం సరికొత్త చరిత్రకు శ్రీకారం అవుతుందన్నారు. రాష్ట్రాన్ని పేదరికం లేని ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకే ఉగాది నాడు ఈ విధానానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. గత ఐదు దశాబ్ధాలుగా రాజకీయరంగంలో తనను ఆదరిస్తున్న తెలుగు ప్రజలకే ఈ జీవితం అంకితం తప్ప వేరే ఆలోచనలు లేవని సీఎం స్పష్టంచేశారు. జనసంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది.

ఈ 9 నెలల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా పీపుల్స్ ఫస్ట్ నినాదంతోనే పాలన సాగిస్తున్నాం. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి అందిస్తూనే మరోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం. ఇప్పటి వరకూ అనుకున్న ఏ ప్రణాళిక విఫలం కాలేదు. అలాగే పీ4 కూడా విజయవంతమవుతుందనే నమ్మకం ఉంది. సమాజంలో ఉన్నతస్థాయిలో ఉన్న 10 శాతం మంది నిరుపేదలుగా ఉన్న 20 శాతం మందితో కలిసి పనిచేయడమే ఈ విధానం. ప్రజల్ని ఆస్తిగా తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి. మట్టిలో మాణిక్యాల్ని అబ్దుల్ కలాంల్లా తయారు చేద్దాం. బంగారు కుటుంబాల జీవితాల్లో మార్పు తెచ్చే వరకూ నా ప్రయత్నాన్ని వదిలిపెట్టనుఅని చంద్రబాబు స్పష్టంచేశారు.

# రావిగుంటపల్లిలో పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**రాపూరు (నెల్లూరు), మే 4, ప్రభాతవార్త :** రాపూరు మండలంలోని రావిగుంటపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై తాటిబోయిన చిన్నయ్య(51),మృతి చెందాడు. మృతుడు గ్రామానికి సమీపంలోని అడవులలో గొర్రెలు మోపుతుండగా ఒక్కసారిగా వచ్చిన ఈదురుగాలులు, ఉరుములు,మేరుపులతో కూడిన గాలికి పిడుగుపడటంతో పిడుగు పాటుకు గురైనాడు.సహచర గొర్రెల కాపరుల సమాచారంతో చిన్నయ్య కుటుంబ సభ్యులు, సహచరులు అక్కడికి వెల్లి చూడగా చిన్నయ్య మృతి చెంది వున్నాడు. మృతునికి బార్య,కుమారుడు,కుమార్తె వున్నారు. నీరుపేద కుటుంబం అయిన మృతుని కటుంబాన్ని అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కడపలో మహానాడు

>> పలువురు నాయకులు పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమానికి పూజ చేశారు. సుమారు 10 జేసీబీలను, ప్రొక్లైన్లను ఏర్పాటు చేసి స్థలాన్ని చదును చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నెల 9వ తేదీన భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించి పనులను మొదలు పెట్టనున్నారు. నాలుగు లైన్ల రింగురోడ్డు కావడంతో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అధికారులు పేర్కొన్నారు. సుమారు నగరానికి పది కిలోమీటర్ల దూరంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు గానీ మరే ఇతర సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ఈ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.

# ప్రపంచస్థాయి డిజైన్లతో 'అమరావతి'

>> రూపొందించిన డిజైన్లకు సంబంధించిన పద్ధతి, అలా ఎందుకు ఏర్పాటు చేశామనే అంశాలను మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి మాట్లాడు తూ.. వీలైనంత త్వరగా వాటిని ఖరారు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గతంలో రాజధాని నిర్మాణానికి సంబంధించి మాకీ అసోసియేట్స్, నార్మన్ ఫోస్టర్స్, వాస్తుశిల్పి సంస్థలు ప్రణాళికలు రూపొందించాయి. వీటిల్లో తొలుత మాకీ అసోసియేట్స్ ప్లాను ఎంపిక చేశారు. అనంతరం వాటిని వద్దనుకున్నారు. తరువాత నార్మన్ ఫోస్టర్స్ రూపొందించిన ప్లానును ఆమోదించారు. ప్రస్తుతం అదే ప్లానును అమలు చేయాలని నిర్ణయించారు.రాజధాని .పునఃప్రారంభ పనులు మొదలైన నేపథ్యంలో ఆలస్యం చేయడానికి వీల్లేదని సూచించారు. అయితే ప్రస్తుతం ఉన్న ప్లాను నార్మన్ ఫోస్టర్స్ సంస్థ ఇచ్చిన నేపథ్యంలో వాటిని మెరుగుదల చేయడం, మరింత అధునాతనంగా రూపొందించే అంశంపై మంత్రి నారాయణ పలు సూచనలు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 05-05-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
అష్టమి ఉ.7.37
ఆశ్లేష మ.2.05
వర్జ్యం రా.3.00-తె.4.43
దు.మ.12.31-మ.1.22, 2) మ.3.04-3.55
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాలు నిదానిస్తాయి. ఆకస్మిక ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** కొత్త ఋణ యత్నాలు చేస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం:** ఉద్యోగాలలో పనిభారం పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** కొత్త వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. పాతబాకీలు వసూలవుతాయి. వస్తువులు సేకరణ.

**కన్య :** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.ఉద్యోగాలలో హోదాలు పొందుతారు. ఇంటా బయటా అనుకూలం.

**తుల :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. అప్పుల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**వృశ్చికం:** నూతన పరిచయాలు విస్తరిస్తాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు. వాహనయోగం.

**ధనుస్సు:** వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో మరింత ఉత్సాహంగా సాగుతారు. వస్తులాభం.

**మకరం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** ఋబాధలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా సాగుతాయి.

**మీనం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

>> రాయం లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. కూలిన చెట్లను వెంటనే తొలగించామని చెప్పారు. రేపు, ఎల్లుండి కూడా ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్ల కింద నిల్చోవద్దని, వాహనాలు రక్షణగా ఉండే ప్రదేశాల్లో పార్కింగ్ చేయాలని చెప్పారు. వర్షాలు పడే సమయంలో తప్పని సరైతేనే ప్రజలు బయటకు రావాలని అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా కాల్ చేయాలని కలెక్టర్ లక్ష్మీశా సూచించారు.

ఇక అల్లూరి, అనకాపల్లి, శ్రీసత్యసాయి జిల్లాల్లో శనివారం పలుచోట్ల భారీ వర్షం కురిసింది. వర్ష బీభత్సవానికి పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. శ్రీసత్యసాయి జిల్లాలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రెండు గంటలపాటు ఏకధాటిగా కుండపోత వర్షం పడింది. ఉరుములు, మెరుపులతో పలుచోట్ల పిడుగులు పడ్డాయి. అరకులోయ సహా పలు ప్రాంతాల్లో వానకు గాలి తోడైంది. రాజవొమ్మంగిలో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎంపిడిఒ కార్యాలయం సమీపంలోని భారీ మామిడి చెట్టు పడి వ్యవసాయ శాఖ కార్యాలయ భవనం దెబ్బతింది. కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీ కొత్త బొర్రంపేటలో ఈదురుగాలులకు ఇంటి పైకప్పులు ఎగిరిపోయాయి. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలో భారీ వర్షానికి పలు గ్రామాల్లో రోడ్లు జలమయమయ్యాయి. నక్కపల్లిలో మోటమర్రి సత్రం వద్ద చెట్టు విరిగి షాపులపై పడింది. వైసిపి కార్యాలయంతోపాటు అక్కడ ఉన్న పలు దుకాణాలు దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రాజయ్యపేటలో విద్యుత్ స్తంభం, కొబ్బరి చెట్టు విరిగిపోయాయి. మాడుగుల మండలం ఘాట్‌రోడ్డు, పాడేరు వెళ్లే ప్రధాన రహదారిలో చెట్లు పడిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. శ్రీ సత్యసాయి జిల్లాలో వర్షం కన్నా విపరీతమైన ఈదురు గాలుల వల్ల ఎక్కువ నష్టం జరిగింది. బుక్కపట్నం, నల్లమాడ, ధర్మవరం, కదిరి మండలాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. 22 ఎకరాల్లో అరటి చెట్లు నేలకు ఒరిగినట్లు అధికారులు తెలిపారు. భీమవరంలో ఉదయం నుంచి కుండపోతగా వర్షం కురుస్తోంది. భారీ ఈదురుగాలులకు పలు ప్రాంతాల్లో వృక్షాలు నేలకూలాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పట్టణంలోని రహదారులు జలమయమయ్యాయి. ఉండి, భీమవరం, ఆకివీడు, కాళ్ల మండలాలల్లో ఆరబెట్టిన ధాన్యం రాసులు వర్షానికి తడిసి ముద్దమడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏలూరు జిల్లా పోలవరం, జంగారెడ్డిగూడెం నియోజకవర్గాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపిలేని వర్షంతో జనజీవనం స్తంభించింది. రహదారులన్నీ జలమయమయ్యాయి. పోలవరం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డి టగూడెం మండలాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. వర్షాలతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ప్రజలు వేసవితాపం నుంచి ఉపశమనం పొందారు. కోనసీమజిల్లాలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. అమలాపురం, అంబాజీపేట, అయినవల్లి, మామిడికుదురు, కొత్తపేట, పి.గన్నవరం మండలాల్లో జోరు వాన కురిసింది. వర్షం కురవడంపై కొబ్బరిరైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. అకాల వర్షానికి ధాన్యం తడవడంతో వరి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిప్రాంతాల్లో పొలాల్లో కోతకోసి ఆరబెట్టిన ధాన్యం తడవకుండా రైతులు పట్టలు కప్పుతున్నారు.



ఆదివారం ఎమ్మెల్యే బాలకృష్ణను సత్కరిస్తున్న అనిల్, నాగరాజు దంపతులు

# ఎమ్మెల్యే బాలకృష్ణకు సన్మానం

**హిందూపురం మే 4 ప్రభాతవార్త :** తెలుగు సినీ పరిశ్రమ దిగ్గజం, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌర సన్మాన సభ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో సాయంత్రం ఆహ్లాదకరమైన వాతావరణంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన వేడుకలను వీక్షించేందుకు నియోజకవర్గం నుంచి కాకుండా జిల్లా నలుమూలల నుంచి వేలాదిమంది నందమూరి అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. సాయంత్రం 7:40 గంటలకు వేదిక వద్దకు బాలయ్య, వసుంధర దేవి దంపతులు రాగానే ప్రాంగణమంతా జై బాలయ్య నినాదాలతో హోరెత్తించింది. బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాస్ రావు, పిఏలు వీరయ్య, బాలాజీ లతోపాటు మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు కార్యక్రమం నిర్వాహకులుగా సక్సెస్ అయ్యారు. ముఖ్య అతిథులుగా మంత్రి సవితమ్మ ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, ఎంపీ పార్థసారథి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న మొదలగు నాయకులు హాజరయ్యారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ హిందూపురం ప్రజల దాహార్తి తీర్చిన బాలయ్య దేవుడు అని పొగడ్తలతో ముంచేత్తారు. బాలకృష్ణ సినిమాల్లో పంచ్ డైలాగులను పల్లె రఘునాథ్ రెడ్డి వేదికపై చెప్పడంతో బాలయ్య అభిమానులు కేరింతలు కొట్టారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ తండ్రి ఎన్టీఆర్ మంచి స్ఫూర్తి పొంది సినీ, రాజకీయ రంగాల్లో ప్రజల ఆశీస్సులను పొందాలని అన్నారు. పద్మభూషణ్ అవార్డు తనకు రావడం తల్లితండ్రుల ఆశీర్వాదం అన్నారు. హిందూపురం అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని వివరించారు. తనపై అభిమానంతో నాయకులు ఇంత పెద్ద ఎత్తున పౌర సన్మాన సభ చేయడం పై అభినందనలు తెలియజేశారు. అనంతరం బాలయ్యను పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు సన్మానం చేశారు. హైదరాబాద్ శ్రేయ సంస్థ నేతృతంలో ఏర్పాటు చేసిన భారీ వేదికపై డాన్సర్లు బాలయ్య పాటలకు స్టెప్పులేసి అదరహో అనిపించారు. పలువురు సంగీత కళాకారులు అద్భుతమైన రీతిలో పాటలు ఆలపించి శభాష్ అనిపించుకున్నారు.

# టెలికమ్యూనికేషన్ బ్యూరో డైరెక్టర్‌గా రేవతి

>> మొదటి మహిళ శ్రీకాళహస్తికి చెందిన ఉపాధ్యాయురాలు కావటం విశేషం. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో రేవతికి గుర్తింపు రావటం శ్రీకాళహస్తికి గర్వకారణం అని పలువురు అభినందించారు. వివరాలు ఇలా ఉన్నాయి.తొట్టంబేడు మండలం చిన్నకనపర్తికి చెందిన కోడలు ఎం.రేవతి. భారత ప్రభుత్వం సారథ్యంలో రేడియో కమ్యూనికేషన్ శాఖలో అత్యున్నత స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. తన ప్రతిభా పాటవాలతో అంచెలంచెలుగా ఎదిగిన రేవతి రెండేళ్ల క్రితం ఇండియా తరఫున ఇంటర్నేషనల్ రేడియో కమ్యూనికేషన్ సలహా కమిటి సభ్యురాలుగా ఎంపికయ్యారు. 136 దేశాలు మద్దతుతో రెండేళ్ల క్రితం ఎంపికైన రేవతి ప్రస్తుతం అరుదైన బ్యూరో డైరెక్టర్‌గా ఎంపికయ్యారు.

అంతర్జాతీయ స్థాయిలో మొట్టమొదటి సారిగా టెలికమ్యూనికేషన్ రంగంలో ఓ మహిళ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఈ గొప్పదనం భారత దేశానికి దక్కింది. అది కూడా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి చెందిన కోడలికి దక్కటం ముదావహం అని పలువురు ప్రశంసించారు.అత్యంత జనాభా కల్గిన ఆసియా,ఆఫ్రికా,ఆస్ట్రేలియా ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశం అందుకున్న మొట్టమొదటి మహిళ శ్రీకాళహస్తికి చెందిన వారు కావటం ఈ ప్రాంతంలోని ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు. రేవతి టెలిస్పక్టమ్ సాటిలైట్ అర్బిటర్ మేనేజ్‌మెంట్ విభాగంలో సుమారు 30 సంవత్సరాలుగా విశేష సేవలందిస్తున్నారు.ఆమెకు శివయ్య ఆశీర్వదంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావటం శివయ్య ప్రసాదంగా చెబుతున్నారు.

## రాహుల్ గాంధీని హిందూమతంనుంచి బహిష్కరిస్తున్నాం.. బద్రీనాథ్ స్వామీ అవిముక్తేశ్వరానందజీ సంచలనం

**డెహ్రాడూన్, మే 4:** కాంగ్రెస్ నాయకుడు రాయ్‌బరేలీ ఎంపి రాహుల్‌గాంధీ శ్రీరాముడిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈక్రమంలో జ్యోతిర్మఠానికి చెందిన శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి సంచలన ప్రకటనచేసారు. రాహుల్ గాంధీ ఇకపై హిందూ మతంలో భాగం కాదని అన్నారు. ఆతడిని హిందూ మతంనుంచి బహిష్కరిస్తామని ప్రకటించారు. బద్రీనాథ్‌లోని శంకరాచార్య ఆశ్రమంలో స్వామి అవిముక్తేశ్వరానంద మాట్లాడుతూ రాహుల్‌గాంధీ నిత్యం హిందువుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా వ్యాఖలుచేస్తున్నారని, మనుస్మృతికి సంబంధించి రాహుల్‌గాంధీ పార్లమెంటులోచేసిన ప్రకటన సనాతన ధర్మ అనుచరులందరినీ బాధకు గురిచేసిందన్నారు.

# భూసేకరణ సర్వే

>> పూర్తిస్థాయిలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణంకు సిఎం చంద్రబాబు అంగీకరించారు. దీంతో గతంలో సేకరించిన ఎయిర్‌పోర్టు భూములకు అదనంగా మరో 600 ఎకరాల భూసేకరణ చేసి పూర్తిస్థాయి ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టడంతో పాటు ఇక్కడే విమానాల మరమ్మత్తుల కేంద్రం ఏర్పాటుకు సైతం ప్రభుత్వం తగు చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం ఓ పక్క రెవెన్యూ మరో పక్క ఆర్‌అండ్‌బి అధికారులు భూముల్ని గుర్తించి సర్వే పనుల్లో నిమగ్నమవుతున్నారు. సుమారు 1100-1200 ఎకరాల విస్తీర్ణంలో కుప్పం ఎయిర్‌పోర్టును నిర్మించనున్నారు. శనివారం రాష్ట్ర ఉన్నతాధికారి ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదిత స్థలాలను స్థానిక అధికారులతో కలసి పరిశీలించారు. ప్రతిపాదిత భూములను సమీప గ్రామాల ప్రజలు ఇబ్బంది పడకుండా భూసేకరణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిసింది. భూసేకరణ సాధ్యాసాధ్యాలపై త్వరగా నివేదిక అందించాలని ఆయన పేర్కొన్నట్లు సమాచారం. అవసరమైన రోడ్ల నిర్మాణంపై కూడా చర్చించినట్లు తెలిసింది. ఏది ఏమైనా సాధ్యమైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ నిర్మాణంకు అవసరమైన భూములు సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) అనుమతులు రాగానే కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణపనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# ఒక్కచోటే మూడు ప్రమాదాలు

>> ప్రకాశం జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ ప్రమాద కారణాలపై ఆరా, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. వాహన చోదకులు వేగ పరిమితుల పట్ల జాగ్రత్త వహించి వాహనాలను నడపాలని, రహదారి భద్రత సూత్రాలను పాటిస్తూ సురక్షితంగా, క్షేమంగా గమ్యానికి చేరుకోవాలని ఎస్పీ కోరారు. ఎన్‌హెచ్-16 నేషనల్ హైవే కొప్పోలు ఫ్లైఓవర్ బ్రిడ్జి ఒంగోలు నుండి నెల్లూరు వైపు మార్గంలో ఆదివారం తెల్లవారుజామున మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు మరణించడం అత్యంత బాధాకరంగా ఉందని ఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదం చాలా దురదృష్టకరమని మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ప్రమాదం జరిగిన తీరు, కారణాలను పరిస్థితిని నిషితంగా సమీక్షించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి సమగ్ర విచారణ జరుపుతామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ దామోదర్, ఒంగోలు ఉప రవాణా కమీషనర్ సుశీల అన్నారు. కొప్పోలు నేషనల్ హైవే మీద ఆగి ఉన్న లారీని వెనుక వస్తున్న కోడిగుడ్ల లారీ ఢీకొనడంతో లారీ తిరగబడిన ప్రమాదంలో ముగ్గురు మరణించారని, అదే మార్గంలో సుమారు 500 మీటర్ల సమీపంలో ఆగి ఉన్న కారు, ట్రాక్టర్‌ను అదే మార్గం వైపు నుండి వెళ్తున్న లారీ రెండింటిని ఢీకొనగా ఎటువంటి ప్రమాదం జరగలేదని, సుమారు 500 మీటర్ల సమపంలో అదే మార్గంలో ఆగి ఉన్న కారును, నెల్లూరు వైపు వెళ్తున్న కారును వెనుక ఉన్న లారీ బలంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు మరణించగా ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయని ఎస్పీ తెలిపారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ సంఘమిత్ర ఆసుపత్రికి పంపించడం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రెండు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్‌ను ప్రొక్లైన్‌ల సహాయంతో త్వరితగతిన చర్యలు చేపట్టి ట్రాఫిక్ క్లియర్ చేశారని ఎస్పీ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే.నాగేశ్వరరావు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ అజయ్‌కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, గిద్దలూరు సీఐ సురేష్, నేషనల్ హైవే అధికారులు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.



# డిప్యూటీ స్పీకర్‌పై చర్యలు తీసుకోండి

## సీఎం చంద్రబాబుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు బహిరంగ లేఖ

**విజయవాడ, మే4, ప్రభాతవార్త ప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే కె.రఘురామకృష్ణం రాజుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆదివారం బహిరంగలేఖ రాశారు. కె.రఘురామకృష్ణంరాజు ఆదేశాలు, ప్రోద్బలంతో పేదలకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్ళను, చిన్నదు కాణాలను బుల్డోజర్లతో తొలగించటం. పాలకోడేరు అల్లూరి సీతారామరాజు నగర్ పేదలపై, మహిళలపై మగపోలీసుల బలప్రయోగాన్ని ప్రదర్శించటంపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం పాలకోడేరు, ఆకివీడు, ఉండి, కాళ్ల మండలాలు కలిగి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానిక ఎమ్మెల్యే కె.రఘురామకృష్ణంరాజు ప్రోద్బలంతో ప్రారంభంలో ఆకివీడు మండలంలో 355, పాలకోడేరు మండలంలో 165, కాళ్ల మండలంలో 100 మొత్తం 700 పైగా పేదల ఇళ్లను, ఉండిలో చిన్న దుకాణాలు అక్రమంగా కూల్చేశారు. నియోజకవర్గంలో ఇంకా పెద్దసంఖ్యలో కూల్చడానికి పేద ప్రజలకు నోటీసులు కూడా ఇచ్చియున్నారు. మే 15లోగా అన్ని ఇళ్లు కూల్చేస్తామని బహిరంగంగా ప్రకటించారు. ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన ఇళ్లను సైతం కూల్చేస్తామనడం చాలా అన్యాయం అమానుషం. అందరికీ ఇళ్ళు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వ నిర్ణయానికి, స్పూర్తికి ఇది పూర్తి విరుద్ధం.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

**నెల్లూరు క్రైమ్, మే 4, ప్రభాతవార్త :** స్థానిక బుజబుజ నెల్లూరులో విజయ్ అనే దుండగుడు కత్తితో దాడి చేసిన ఘటనలో మహిళ చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. వివరాల్లోకి వెళితే బుజబుజ నెల్లూరుకు చెందిన మాబున్నీసా తన పిల్లలతో కలిసి వెళుతున్న సందర్భంలో అదే ప్రాంతానికి చెందిన విజయ్ అనే వ్యక్తి కత్తితో దాడికి దిగాడు. ఈ క్రమంలో తీవ్ర గాయాల పాలైన మాబున్నీసాను స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం ఆమె మృతి చెందారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న వేదయపాలెం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# చిత్తూరులో భారీ వర్షం

## ఎండ నుండి ప్రజలకు ఉపశమనం

**చిత్తూరు రూరల్, మే 4 ప్రభాతవార్త:** చిత్తూరు, దాని పరిసర ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం 3 గంటల నుండి భారీ వర్షం కురిసింది. గత నెల రోజులుగా తీవ్ర ఎండలతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు ఈ వర్షం ఉపశమనం కల్పించింది. మార్చి నెల మధ్య నుండి జిల్లాలో భారీ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండలు తీవ్రంగా వుండటంతో గత నెల రోజుల నుండి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలు రోడ్లపై కన్పించడం లేదు. ఈ పరిస్థితుల్లో ఆదివారం ఒక్కసారిగా ఒక ఒక గంట పాటు ఓ స్థాయిలో వర్షం కురవడంతో ప్రజలకు ఎండల నుండి భారీ ఉపశమనం కల్గించినట్లైంది. ఈ వర్ష సమయంలో చిత్తూరు, దాని పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఈదురు గాలులు వీచాయి. చిత్తూరు కొంగారెడ్డిపల్లి గాండ్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ వర్షానికి పెద్ద చెట్టు నేల కూలింది. చిత్తూరు నగర పరిధిలోని కొన్ని ప్రధాన రోడ్లలో చిన్న చెట్లు నేల కూలడంతో ట్రాఫిక్‌కు కొంత అంతరాయం ఏర్పడింది. చిత్తూరు పరిసర ప్రాంతాలైన యాద మరి, బంగారుపాళ్యం, గుడిపాల,



కొంగారెడ్డిపల్లి గాండ్లపల్లి పాఠశాల వద్ద కూలిన చెట్టు

తవణంపల్లి మండలాల్లో సైతం ఓ మోస్తరు వర్షం కురవడంతో అక్కడి ప్రజలు ఎండల నుండి ఉపశమనం పొందారు. చిత్తూరు పరిసర ప్రాంతాల్లో సైతం పెద్ద ఎత్తున గాలులు వీయడంతో మామిడి పంటకు తీరని నష్టం వాటిల్లింది. ఇప్పటికే పంట సరిగా లేదని బాధపడుతున్న రైతులకు ప్రస్తుత ఆకాల వర్షంతో మరింత నష్టం కలుగనుంది.

# అభివృద్ధిని అటకెక్కించిన గత ప్రభుత్వం: మంత్రి నారాయణ

**నెల్లూరు, మే 4, ప్రభాతవార్త-బ్యూరో:** వ్యక్తులపై అక్రమ కేసులు బనాయించడంపై పెట్టిన శ్రద్ధతో పదోవంతు దృష్టి కూడా విద్యాలయాలపై వైసీపీ ప్రభుత్వం పెట్టలేదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఐదేళ్ల పాటు సాగిన జగన్ సర్కార్ అస్తవ్యస్త పాలనతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారైందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో మూతపడ్డ వీఆర్ హైస్కూల్‌ని ఆధునీకరించి నిరుపేద విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామన్నారు. ఆదివారం సాయంత్రం మంత్రి నారాయణ వీఆర్‌సీ పాఠశాల పునర్నిర్మాణ పనులను కమిషనర్ నందన్‌తో కలిసి పరిశీలించారు. అన్ని తరగతి గదులను పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల ఆట పాటలకు అనుకూలంగా గ్రౌండ్‌లో ఉన్నటువంటి పాత శిథిలమైన భవనాలను తొలగించి మైదానాన్ని నిర్మించాలని ఆదేశించామన్నారు. నెల్లూరు నగర బొడ్డులో మూడు షిఫ్టుల్లో 8 వేలకు పైగా విద్యార్థులు



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

చదువుకున్న ప్రతిష్టాత్మక కాలేజీని గత ప్రభుత్వ నిర్వాహకులు నిర్వీర్యం చేశాన్నారు. గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నగరంలోని పేదలు, నిరుపేదలకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తామన్నారు. ఎన్‌ఎంసీ కంపెనీ ఆధ్వర్యంలో పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అన్ని పనులు అనుకున్న విధంగా పూర్తి చేసి వచ్చే విద్యాసంవత్సరం పాఠశాలలు ప్రారంభించే నాటికి పూర్తి స్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. మొదటి సంవత్సరంలో వేయి మంది పేదలకు అడ్మిషన్స్ కల్పిస్తామని, ఉచిత బస్సు, భోజన వసతితో పాటు సాయంకాలం ఆటపాటల అనంతరం స్నాక్స్ అందించి వారి ఇళ్ల వద్ద దింపుతామన్నారు. ఆ విధంగా వచ్చే విద్యాసంవత్సరం పేదల అడ్మిషన్లు రెండు వేలకు పెంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, స్థానిక కార్పొరేటర్లు, టీడీపీ నేతలు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారి అండదండలతో రాష్ట్రాభివృద్ధి: మంత్రి ఆనం



**వరికుంటపాడు (నెల్లూరు), మే 4, ప్రభాతవార్త** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగ అత్యంత ప్రతిష్టాత్మకంగ నిర్మించిన అంకాళమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటుసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్, కనిగిరి శాసనసభ్యుడు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంఎల్‌సిలు బీదా రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్‌లు అమ్మవారి సన్నిదికి చేరుకొని గ్రామ దేవత అంకాళమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అదే గ్రామంలో విపిఆర్ అమృతధారలో భాగంగ విపిఆర్ ఫౌండేషన్ ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంటును మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్‌ఎలు కాకర్ల సురేష్, ఉగ్ర నరసింహారెడ్డి, ఎంఎల్‌సిలు బీదా రవిచంద్ర, కంచర్ల శ్రీకాంత్‌లు ప్రారంభించారు. అనంతరం మహిళలకు బిందెలతో నీటినిఅందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ కొమ్మి లక్ష్మీనాయుడు, మండలపార్టీ కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు, మాజీ జట్‌పి చైర్మన్ చెంచల్‌బాబుయాదవ్, నాయకులు ముజ్జే లక్ష్మీనారాయణ, నాదెండ్ల రాజేంద్ర, పోలు బోయిన శ్రీకాంత్‌యాదవ్, ఎంఎల్‌ఎ పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, కాకర్ల వెంకట్, జట్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర, వివిద గ్రామాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

## వాల్ పోస్టర్స్ విడుదల చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు

**విజయవాడ, మే4, ప్రభాతవార్త ప్రతినిధి:** నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని బీజేపీ ఎన్నికల ముసాయిదాలో ప్రకటించి మోసగించారని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు అన్నారు. ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు, మాట్లాడుతూ యువతను అన్ని రకాలుగా మోసం చేస్తున్న పాలకులపై ఉద్యమించడానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయని వారు తెలిపారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభల వాల్ పోస్టర్స్‌ను రైతు పేట చంద్ర రాజేశ్వర రావు భవన్ నందు విడుదల చేసారు, మోదీ మూడో సారి అధికారంలోకి వచ్చినా ఇప్పటికి ఆ హామీ అమలు కాలేదని, తాను చెప్పిన ఏటా 2 కోట్ల ప్రకారం ఇప్పటికి 12సంవత్సరాల కాలంలో 24కోట్ల ఉద్యోగాలు భర్తీ కావాలని,



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు తదితరులు

మోడీ మాటలన్నీ నీటి మూటలేనని వారు ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో మోడీ ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని బలవంతంగా దేశంలో మత ఉన్మాదం అనే కాషాయ విష బీజాలను విద్యార్థులు, యువత మెదలల్లో చొప్పించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. దేశంలో ఎన్నికల సంస్కరణలు జరగాలని, సామాజిక న్యాయం కొరకు ఉద్యమించాలని, భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి, అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పుటూరి అరుణ్ కుమార్, ఎఐవైఎఫ్ నాయకులు ఎం. ఈస్వరాచారి, విష్ణు, మనోజ్ లు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో ఘాట్‌రోడ్డు మూసివేత

**ఇంద్రకీలాద్రి, మే 4, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయానికి చేరుకునే భక్తుల భద్రతా దృష్ట్యా ఘాట్‌రోడ్డును ఆదివారం మూసివేశారు. ఈ సందర్భంగా భక్తులను కనకదుర్గానగర్ నుండి రాకపోకలు సాగే చర్యలను ఇఓ కె రామచంద్ర మోహన్ తీసుకున్నారు.

**దుర్గమ్మ భక్తుల భద్రతలో లోటుపాట్లు లేవు: స్పష్టం చేసిన ఇఓ:** దుర్గమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకునే భక్తులు, మహిళా సెక్యూరిటీ సిబ్బంది భద్రతకు ఎటువంటి లోటు పాట్లు లేవని ఇఓ కె రామచంద్రమోహన్ స్పష్టం చేశారు. దేవస్థానంలో విధి నిర్వహణలో వున్న మహిళా సెక్యూరిటీగార్డు ఉదంతంలో భాగంగా పోలీస్‌స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చామన్నారు. ఈ సంఘటనపైప్రాథమిక విచారణ చేశామన్నారు.

**దుర్గమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ:** దుర్గమ్మ దర్శనానికి ఆదివారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయంలో జరిగే నిత్యపూజలు, శాంతి కళ్యాణం,



చండీహోమం, లక్షకుంకుమార్చన తదితర ఆర్జిత సేవల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ చర్యలు తీసుకున్నారు.

**జగన్మాతకు నృత్యకళార్చన:** సనాతన ధర్మప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు సకల కళలకు ఆరాధ్యదేవత ఆదిపరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మవారి సన్నిథిలో ఆదివారం నూతన రాజగోపుర ప్రాంగణంలో కూచిపూడి నృత్య ప్రదర్శనతో నృత్య కళార్చన నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన నృత్యగురువు మునిపల్లి మహతి ఆధ్వర్యంలో విద్యార్థులు 19 మంది లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేసి భక్తుల మన్ననలందుకున్నారు. వారికి శ్రీ దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాట్లు చేసి, ప్రసాదం, మెమొంటోలు అందించారు. వేదాశీర్వచనాలందించారు.

# ఆఫీసులో అసాంఘిక కార్యకలాపాలు

## టూరిజం ఉద్యోగి తీరుపై విమర్శలు

**విజయవాడ, మే4, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని ఓ ప్రభుత్వ కార్యాలయాన్ని తన అవాంఛనీయ వ్యక్తిగత అవసరాల కేంద్రంగా ఒక ఉద్యోగి మార్చుకున్నాడు. పనివేళలు పూర్తయ్యాక ఆఫీసుకు తాళం వేసి అందరూ ఇంటికి వెళ్లిపోయిన తర్వాత సదరు ఉద్యోగి తిరిగి ఆఫీసుకు వచ్చాడు. వస్తూ ఓ యువతిని తీసుకుని వచ్చేవాడు. బహుశా అతను పనిమీద ఆఫీస్ వచ్చేవాడనుకునే వారు వాచ్‌మెన్‌లు, అయితే ఈ విషయాన్ని నిత్యకృత్యం చేసాడతను. తన వెంట వచ్చేమహిళతో కలిసి అదేపనిగా రావడం వారికి అనుమానం కలిగించింది. ప్రతి రోజు ఇద్దరూ లోపలికి వెళ్లి కొద్ది సమయం తర్వాత తిరిగి బయటకు వచ్చారు. ఆపై ఆఫీసుకు తాళం వేసి వెళ్లిపోయాడు. ఈ ఘటన విజయవాడ టూరిజం డివిజనల్ ఆఫీసులో చోటు చేసుకుంది. ఈ విషయం తీవ్ర అనుమానాలకు దారితీసింది. టూరిజం డివిజనల్ ఆఫీసులో కీలక ఉద్యోగి కావడంతో తనను అడిగే వారు లేరనే ధైర్యమో లేక మరేమిటో కానీ మహిళతో దర్జాగా తన ఇంట్లోకి వెళ్లినట్లు ఆఫీసు తాళం తెరిచి లోపలికి వెళ్లడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారం సదరు డిపార్టుమెంట్‌లో కలకలం రేపింది. కార్యాలయం ప్రవేశ ద్వారంలో, లోపలా అమర్చిన సీసీటీవీ కెమెరాల్లో సదరు ఉద్యోగి నిర్వాకం రికార్డైంది. దీనిపై విచారణకు ఆదేశించామని, నివేదిక అందగానే సదరు ఉద్యోగిపై చర్యలు తీసు కుంటామని ఉన్నతాధికారులు వివరించారు. అయితే సదరు ఉద్యోగి చేసిన పని ఇప్పుడు ఆ శాఖలో కలకలం రేపింది. సదరు ఉద్యోగి ఒక్కరేనా ఇంకా ఎవరైనా ఇలా చేస్తున్నారా అనేసందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

# మల్లన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

**శ్రీశైలంప్రాజెక్టు, మే4, ప్రభాతవార్త:** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్య క్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని రద్దీని తలపించాయి. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసి పోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. మల్లన్న దర్శన బాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్య నిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు.



# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.1.50 కోట్ల విరాళం

**తిరుమల, మే 4, ప్రభాతవార్త ప్రతినిధి:** బెంగుళూరుకు చెందిన సుయుగ్ వెంచర్స్ ఎల్ఎల్పీ సంస్థ చైర్మన్ యతీష్ సూరినేని ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు ఆదివారం రూ.1.50 కోట్లు విరాళంగా అందించారు. తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఓ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ పాల్గొన్నారు.



## తిరుమలలో విశ్రాంతి భవనాలకు భగవంతుడి పేర్లు

**తిరుమల, మే 4, ప్రభాతవార్త ప్రతినిధి:** పరమ పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ మరింత ఉట్టిపడేలా, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు ఒక్కొక్కటిగా కార్యరూపం దాల్చితున్నాయి. అందులో భాగంగా తిరుమలలోని పలు గెస్ట్ హౌస్‌లకు దాతలు తమ స్వంత పేర్లు పెట్టుకొని ఉండటాన్ని చైర్మన్ తీవ్రంగా వ్యతిరేకించారు. తిరుమలలో ఎద్దైనా సరే భగవంతుని నామంతో ఉండాలని, గోవిందా నామ స్మరణ మాత్రమే వినబడాలని, దాతల నిర్మించిన టీటీడీకి ఇచ్చిన విశ్రాంతి భవనాల్లో 42 వాటికి దాతల సొంత పేర్లు ఉన్నాయి. వెంటనే వాటిని మార్చాలని గత డిసెంబర్ నెల 24వ తేదీ జరిగిన పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. భగవంతుడికి సంభందించి 75 పేర్లను సూచించి, వాటిలో ఎదైనా ఒకటి గెస్ట్ హౌస్‌కు పేరుగా పెట్టుకోవాలని బోర్డు అదేశించింది. ఈ మేరకు 42 గెస్ట్ హౌస్‌లకు పేర్లు మారాయి. జిఎంఆర్ విశ్రాంతి భవనానికి ఆనంద నికేతనం, మాగుంటనిలయంకు, రాఘవ నిలయం, మైహోమ్ పద్మాప్రియకు పద్మాప్రీయ నిలయం, సుధాకృష్ణ నిలయంకు, వైకుంఠ నిలయం, శ్రీరచన కు విధాత నిలయం, పాండవ విశ్రాంతి భవనంకు విరజా నిలయంగా పేర్లు మార్పుచేసారు దాతలు. ఇకపై నిర్మా ణాలు జరిగే ఏ కార్యాలయమైనా, విశ్రాంతి భవనమైనా, భగవంతుడి నామాలతోఉండాలని చైర్మన్ అధికారులకు సూచించారు.

## యోగాలో జాతీయ స్థాయి అవార్డు సాధనే లక్ష్యం

### తిరుమల ఆలయం ముందు కాకినాడ చిన్నారి యోగాసనాలు



**తిరుమల, మే 4 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ స్థాయిలో అవార్డు సాధించాలనేది తన లక్ష్యమని కాకినాడకు చెందిన రేఖాడు చైత్ర వాసుకి పేర్కొంది. ఆదివారం తిరుమలలో శ్రీవారి దర్శనం అనంతరం ఆమె ఆలయం ముందర యోగాసనాలు వేసి ఆకట్టుకుంది. ఈసందర్భంగా వాసుకి మాట్లాడుతూ తాను జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని రాణించాలని అందుకు స్వామివారి ఆశీస్సులు కోరినట్లు తెలిపింది. ఇదివరకే తాను 300కుపైగా యోగాసనాల్లో శిక్షణ పొందానని, ఎన్నో యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు చెప్పింది. తమ పాఠశాల ఉపాధ్యాయుడు యోగాలో తనకు ఆదర్శమని తెలిపింది. తన తల్లిదండ్రుల ప్రోత్సాహం యోగాలో మరింత ముందుకు సాగే దిశగా తీసుకెళ్లిందని పేర్కొంది.

# తిరుపతిలో గాలివాన బీభత్సం

## నేలకూలిన వృక్షాలు.. విరిగిన విద్యుత్ స్థంభాలు

## రెండుకార్లు.. నాలుగు టు వీలర్లు ధ్వంసం, భారీ నష్టం

**తిరుపతి, మే 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మండే ఎండలకు ఉపశమనంగా ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా గాలివాన భీభత్సం సృష్టించింది. ఎండలనుంచి వరుణదేవుడు కరుణించాడని జనం సంబరపడేలోపు తిరుపతి నగరంలో చాలాచోట్ల గాలిధాటికి భారీ చెట్లు నేలకూలాయి. వాటికి అనుబంధంగా ఉన్న విద్యుత్ స్థంభాలు విరగడం, నేలవాలడంతో విద్యుత్ వేర్లు తెగి కిందకుపడ్డాయి. దీంతో ఒక్కసారిగా నగరంలోని అనేక కాలనీలు చీకటిమయంగా మారాయి. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో మొదలైన బలమైన వానకు గాలి తోడైంది. దీంతో గంట సమయం కురిసిన వానకు, ఈదురుగాలుల ధాటికి భారీగానే నష్టం వాటిల్లింది. ప్రధాన ప్రాంతం పెద్ద కాపు లేఔట్, గంగమ్మగుడి, డిఆర్ మహల్, కర్నాల వీధి, దొడ్డాపురం వీధి, టాటా నగర్ తదితర ప్రాంతాల్లో చెట్లు కూలాయి. దీంతో ఆయా చోట్ల కార్లు, స్కూటర్లు భారీగా ధ్వంసమయ్యాయి. వెంటనే విద్యుత్ అధికారులు సరఫరా నిలిపేశారు. మధ్యాహ్నం 1గంటనుంచి రాత్రి 11గంటల దాకా చెట్లు తొలగించడం, విద్యుత్ స్థంభాలు నుంచి లైన్లు పునరుద్ధరణ కాలేదు.



అర్ధరాత్రి దాకా తిరుపతి నగరంలో అనేక ప్రాంతాలు, కాలనీలు చీకట్లో అలమటించాయి. భారీగా కూలిన చెట్లను తొలగించేందుకు నగర పాలక సంస్థ కమీషనర్ మౌర్య, హెల్త్ అధికారి, విద్యుత్ అధికారులు దాదాపు తొమ్మిది గంటలకు పైగా శ్రమించారు. ఆదివారం కావడంతో జనం ఇళ్లలోనే ఉండడంతో ప్రాణనష్టం జరగలేదు. ప్రజలకు ఇబ్బంది కలిగిన ప్రాంతాల్లో ఎపి యాదవ సంక్షేమం మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ తదితరులు పర్యటించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ పునరుద్ధరణ, చెట్లు తొలగించే కార్యక్రమాల్ని దగ్గరుండి పర్యవేక్షించారు. కర్నాల వీధి రైల్వే గేటు పక్కన ఓ మహావృక్షం నేల కూలడంతో అక్కడి కార్పొరేటర్ నరసింహాచారి పర్య వేక్షణలో తొలగించారు. 12వ డివిజన్ కార్పొరేటర్ ఎస్‌కె బాబు డిఆర్ మహల్ వద్ద పడ్డ చెట్లను తొలగించే కార్యక్రమాలు చేపట్టారు. తాతయ్య గుంట గంగమ్మ ఆలయం రోడ్డులో ఆటో డ్రైవర్‌కు స్వల్పగాయాల య్యాయి. అలాగే ఓకారు, ఓఆటో, ఓ జీపు, రెండు బైకులు, రెండు దుకాణాలు దెబ్బతిన్నాయి.

యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహా యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ మాట్లాడుతూ ప్రజలంతా గ ంగజాతర వస్తున్న సందర్భంగా తిరుపతిలో వర్షాలు పడడం సహజంగా జరుగుతుందన్నారు. ఇలాంటి ఘటనలు జరిగినపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ ఈతమాకుల హేమంత్‌కుమార్, నాగప్రతాప్, దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుధాకర్ బాబు, సుబ్రమణ్యం, శరవణ, రామారావు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు punjab national bank
...the name you can BANK upon!
సాధారణ పరిపాలన విభాగం-జోనల్ ఆఫీస్: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-500004, ఈ-మెయిల్: zohydgad@pnb.co.in ఫోన్: (040)-24475113/18

ఎంపానెల్‌మెంట్ నోటీసు

పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్ జోనల్ ఆఫీస్, "వివిధ కేటగిరీల పనుల కోసం ఆర్కిటెక్ట్‌లు/ఆర్కిటెక్చరల్ సంస్థలను ఎంప్యానెలింగ్ చేయడానికి దరఖాస్తులను" ఆహ్వానిస్తుంది.
అర్హత, నిబంధనలు & షరతులు మరియు దరఖాస్తు ఫారమ్‌ల వివరాలు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.pnbindia.in/Tender.aspxలో అందుబాటులో ఉన్నాయి. వీటిని 05.05.2025న 10:00 గంటల నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
మద్దతునిచ్చే అన్ని పత్రాలతో నిర్ణీత నమూనాలో పూర్తి చేసిన పత్రాలను "చీఫ్ మేనేజర్, GAD, పంజాబ్ నేషనల్ బ్యాంక్, జోనల్ ఆఫీస్: హైదరాబాద్, 6-1-73, రెండవ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్ - 500 004"కి 04.06.2025 నాటికి సాయంత్రం 5.00 గంటల లోగా పంపవలెను.
బ్యాంకు ప్రస్తుత ప్యానెల్‌లోని అన్ని ఆర్కిటెక్ట్స్ /ఆర్కిటెక్చరల్ సంస్థలన్నీ ఈ తాజా ప్రక్రియలో పరిశీలించబడుటకు తాజాగా దాఖలు చేసుకొనవలసి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న ప్యానెళ్లు నూతన ప్యానెళ్లు ఆమోదం పొందిన తరువాత రద్దు అవుతాయి.
పైన పేర్కొన్న పనికి సంబంధించి ఏదైనా సవరణ/స్పష్టీకరణ పైన పేర్కొన్న బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే విడుదల చేయబడతాయి. కావున బ్యాంకు వెబ్ సైట్ ను తరచుగా సందర్శించగలరు.
చీఫ్ మేనేజర్

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
NIWAS HOUSING FINANCE
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసిత గృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ / RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. అందువలన NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణ బకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణ బకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే NHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం / రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీతలు / హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం |
|---|---|---|---|---|
| 1 | పలాస LNPALLAP-07220025909 | గురునాథరావు లాడి (రుణగ్రహీత) సంధ్య అంబటి (సహ-రుణగ్రహీత) | 18-ఏప్రిల్ 2025 | రూ.322160/- (రూపాయలు మూడు లక్షల ఇరవై రెండు వేల ఒక వంద అరవై మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : శ్రీకాకుళం జిల్లా, కాశీబుగ్గ సబ్ డివిజన్, వజ్రపు కొత్తూరు మండలం, అనంతగిరి గ్రామ పంచాయతీ, అనంతగిరి రెవెన్యూ గ్రామంలో ఉన్న SC నం.1327270011000387, కొత్త Asst నం.130, పాత Asst నం.224, ఇ.నం.1-203 కలిగి ఉన్న సర్వే నం.303లో పార్ట్ క్రింద కవర్ 35-83 చ.గ. లేదా 30.1 చ.మీ. యొక్క విస్తీర్ణం కొరకు ఒక ఖాళీ స్థలంలో నిర్మించబడిన 322.5 చ.అ" కొలత RCC స్లాబ్ ఇల్లు కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం ఆదంతా. మరియు ఈ విధంగా సరిహద్దులు: తూర్పు: ఉరిటి రాజన్న యొక్క స్లాబ్ ఇల్లు, పడమర: ఐనపన తేజేశ్వరరావు యొక్క గోడౌన్, ఉత్తరం: CC రోడ్, దక్షిణం: మామిటి వందన యొక్క స్లాబ్ ఇల్లు కొలతలు (ఖాళీ స్థలం మరియు స్లాబ్ ఇల్లు) తూర్పు నుంచి పడమర: 7.6 అ" లేదా 2.287 మీ" ఉత్తరం నుంచి దక్షిణం: 43 అ" లేదా 13.11 మీ" | | | |
| 2 | శ్రీకాకుళం LNSRK0HL-08230034572 | శ్రీనివాస రావు కోరాడ (రుణగ్రహీత) ఈశ్వరమ్మ కోరాడ (సహ-రుణగ్రహీత) | 18-ఏప్రిల్ 2025 | రూ.730067/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై వేల అరవై ఏడు మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్ డివిజన్, పొందూరు మండలం, కొంచాడ గ్రామ పంచాయతీ, కొంచాడ రెవెన్యూ గ్రామంలో ఉన్న RCC 582 చ.అ"లో 385 చ.గ" లేదా 321.91 చ.మీ" యొక్క విస్తీర్ణం కొరకు ఒక ఖాళీ స్థలంలో నిర్మించనున్న ప్రతిపాదిత RCC గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ ఇల్లు, సర్వే నం.44-25 కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. కొలత తూర్పు నుంచి పడమర: 38.5 అ" లేదా 11.47 మీ" ఉత్తరం: నుంచి దక్షిణం: 90 అ" లేదా 27.45 మీ". సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: కోరాడ ఆదమ్మ యొక్క ఖాళీ స్థలం, పడమర: కోరాడ వెంకటరావు యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: దేవర పెంటమ్మ యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: పంచాయతీ రోడ్. | | | |

ప్రదేశం : పలాస, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 05.05.2025
సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

సోమరిలా, బలహీనంగా నూరేళ్లు బతకడం కన్నా దృఢసంకల్పంతో కొద్ది కాలమైనా జీవించడం ఉత్తమం.

-అరిస్టాటిల్

# మనిషి ద్రోహమే!


విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ,ఆస్తినష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుడి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్‌లో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తంచేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడంఅటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే కొండలు తొలచి ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంటపొలాలను జనావాసాలు మార్చడం ఒకటేమిటి ఎన్ని రకాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత జనాభా నూటయాభై కోట్లకు చేరుకోవడానికి ఇంకెంతో సమయం పట్టదు. కానీ అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై పెరగనున్న ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే విషయంలో పటిష్టమైన ప్రణాళికలు లేకపోవడం దురదృష్టకరం. ప్రధానంగా అటవీ సంపద ఊహించని విధంగా హరించుకుపోతున్నది. భారతదేశంలో రోజుకు మూడువందల ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి గతంలో వెల్లడించింది. బొగ్గుగనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నది. ఇక పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల్ వాడకం గూర్చి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్య నియంత్రణ మాటలకే పరిమితమవుతున్నది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపు స్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ, ధుమ్ముధూళి, అన్ని కలిపి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగిపోక తప్పదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలుహెచ్చరించారు. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతిగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురవకపోవడం, కురిస్తే ఒకేసారి ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. ముఖ్యంగా భారతదేశంలో ఈ అకాల వర్షాలు వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో గత ఎనిమిది వారాలుగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈదురుగాలులు, వడగండ్ల వానలు, రైతులను అతలాకుతలం చేస్తున్నాయి. చేతికి అందాల్సిన పంటలు నీటిపాలైపోతున్నాయి.పండ్ల తోటల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఒక్క తెలుగు రాష్ట్రాలకే ఈ అకాల వర్షాలు పరిమితం కాలేదు. దేశమంతా విస్తరిస్తూనే ఉన్నాయి. వీటితోపాటు వరదలు, తుఫాన్‌లు భూకంపాలు లాంటి ఉపద్రవాలు పర్యావరణానికి హాని కలిగించిన కారణంగా జనారణ్యాలపై దాడులు చేస్తున్నాయి. ఏటా సగటున దాదాపు మూడువందల ఎనభైకి పైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులు వెల్లడిస్తున్నాయి. లక్షలాది మంది ఈ ఉపద్రవాలతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టం గురించి చెప్పాల్సిన పనిలేదు. అయితే పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యల కారణంగా ప్రాణ,ఆస్తుల నష్టం కొంత వరకు నియంత్రించలేకపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంత పురోభివృద్ధివైపు పయనించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి మానవుడు బయటపడలేకపోతున్నాడు. ఆర్థికంగా, సాంకేతికపరంగా ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు ప్రకృతి ముందు తల వంచక తప్పలేదు. మొన్న ఆ మధ్య చైనాలోని సెంట్రల్ వానన్ ప్రావెన్సీలో ఒక్కరోజే ఏకంగా 457.5 మిల్లీ మీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లో నది ఉగ్రరూపం దాల్చి ముంచెత్తింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయేకాదు ప్రపంచంలోని అనేకదేశాలు ఈ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉన్నది. చిన్నచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ముంబయి నగరానికి ప్రతి వర్షాకాలంలో వరద ముంపు తప్పడం లేదు. ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. ఏదిఏమైనా ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ప్రధానంగా ప్రజల్లో అవగాహన కల్పించాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారీ మూల్యం చెల్లించక తప్పదు.

నిస్వార్థత ఎంత అధికంగా ఉంటుందో, విజయం అంత అధికంగా లభిస్తుంది.



బెర్నార్డ్ షా

మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.



ప్లినీ

# దేశ భద్రతే 'ప్రయార్టీ ఐటమ్'

**అమెరికా, రష్యా, బ్రిటన్‌లు కూడా కంటితుడుపు చర్యగానే ఆ రిజల్యూషన్‌ను భావించారు. ఫ్రాన్స్ కోఆర్డినేట్ చేయాల్సిన పరిస్థితులలో సెక్యూరిటీ కౌన్సిల్ మెంబర్లందర్నీ ఏకతాటిపై నడిపించి మతపరమైన చర్యగా పహల్గాం ఘటనను భావించి, ఉగ్రవాదులు న్యాయానికి పట్టుబడే విధంగా చర్యలు తీసుకున్నట్లయితే యు.యన్.ఎస్.సి ప్రకటన సముచితంగా ఉండేది. ఉక్రెయిన్ హమాస్ సంఘర్షణలప్పుడు యు.యన్ జనరల్ బాడీసమావేశమై ఏవిధంగా స్పందించిందో ఆ విధంగానే పహల్గాంలో ఉగ్రవాద దాడిని ఖండించే విధంగా స్పందింప చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలి. భారత్ ఆ విషయంలో తగు చర్యలు తీసుకొని ఉగ్రవాదానికి, వెనుకుండి నడిపిస్తున్న పాకిస్థాన్‌కు గ్లోబల్ ఖండనను తెలియచేసినప్పుడే వెనుకడుగు వేస్తుంది. భారత్ రక్షణ జాగ్రత్తల బాధ్యతను ప్రయారిటీ ఐటమ్‌గా పెట్టుకోక తప్పదు.**



రావులపాటి సీతారాంరావు

ప్రపంచంలోని అన్ని దేశాలూ అభివృద్ధి సాధనలో అహర్నిశలూ కృషి చేస్తూనే ఉన్నాయి.కానీ దేశాల భద్రత దృష్ట్యా అపరిమితంగా సైన్యాల పెంపుదల కోసం, ఆయుధాల ఉత్పత్తి, దిగుమతుల కోసం, మరీ ముఖ్యంగా అణ్వాయుధాల నిమిత్తం విపరీతంగా ఖర్చు చేస్తున్న మాట వాస్తవం. దేశ సంపదలో అభివృద్ధి కోసం కొంత భాగం వినియోగపడుతుంటే, మిలటరీ దళాల కోసం ఖర్చు ఎక్కువగా ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న విషయాన్ని ఎవరూ కాదనలేని పరిస్థితి. నిజం మాట్లాడుతే ఈ పరిస్థితిని చాలా దేశాలు ఎదుర్కొక తప్పటం లేదు. అలాంటి గత్యంతరం లేని పరిస్థితినే ఇండియా ఎదుర్కోవాల్సి వస్తున్నది. పహల్గాం ఘటన ఈ సందర్భంగా ప్రస్తావించక తప్పదు. జమ్మూ,కాశ్మీరు ప్రాంతం ఈ మధ్యనే పెద్దగా అలజడులు లేకుండా ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా పయనిస్తున్న తరుణంలో ఈ సంఘటన కాశ్మీర్ టూరిజం మీద ఎదుర్కోలేని దెబ్బకొట్టింది. కాశ్మీర్ ఆర్థిక సంపద ఎక్కువ భాగం పర్యాటక వ్యవస్థ మీదనే ఆధారపడి ఉన్నది. అక్కడి ప్రకృతి సౌందర్యంతోపాటు సహజమైన ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదించటానికీ, అనుభవించడానికి ఎంతో మంది యాత్రికులు ప్రపంచం నలుమూలల నుంచీ వస్తుంటారు. ఈ మధ్య వారి రాపిడి విపరీతంగా పెరిగింది. ఆర్థిక సంపద కాశ్మీర్‌లో కొత్త పంథాలో నడుస్తున్న సమయంలో ఈ దురదృష్టకర మారణకాండ కోలుకోలేనంతగా కాశ్మీర్ వ్యవస్థను దెబ్బతీసింది. దీనివల్ల ఒక్క కాశ్మీరే కాదు దేశంలోని ఆర్థిక వనరులు, రక్షణ భద్రత నిమిత్తం ఖర్చుపెట్టాల్సిన అగత్యం ఏర్పడింది. ఎన్ని మాటలు ప్రభుత్వాలు చెప్పినా, మిలటరీ సాయుధ సంపత్తి సమకూర్చలేకపోతే దేశానికి అన్ని వేళలా భద్రత కల్పించడం కష్టం. అభద్రత లోపాలులేకుండా ఉన్నప్పుడే సమగ్ర రక్షణ దేశానికి ఏర్పడుతుంది. ఒకసారి ప్రపంచంలోని ముఖ్య దేశాలు మిలటరీ వ్యవస్థ కోసం పెట్టిన ఖర్చును పరిశీలిస్తే సామాన్యులు ఆశ్చర్యానికి లోనుకాక తప్పదు. ఈ మధ్యనే స్వీడిష్ థింక్ ట్యాంక్ పేరిట మిలటరీ కోసం చేస్తున్న ఖర్చువిషయంలో చేసిన స్టడీ వెలుగులోకి వచ్చింది. 2024 సంవత్సరం బేస్‌గా పెట్టుకొని ఆ స్టడీ కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు బయటపెట్టింది. 2024లో భారతదేశం తొమ్మిదిరెట్లు పాకిస్థాన్ కంటే ఎక్కువగా మిలటరీ నిమిత్తం ఖర్చుపెట్టింది. పహల్గాం తరువాత అంటే 2025సంవత్సరం నుంచి సైనిక దళాలూ, ఆయుధ సంపత్తి కోసం మరింతగా ఖర్చుపెట్టక తప్పదు. మనదేశం ఈ ఖర్చు విషయంలో అయిదవ స్థానంలో ఉంది. 86.1 బిలియన్ డాలర్ల నుంచి 1.6 శాతం పెరిగింది. పాకిస్థాన్ 10.2 బిలియన్లు పెట్టిందని స్టాక్ హోం ఇంటర్ నేషనల్ పీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సిప్రి) కూడా తెల్పింది. యు.యస్.ఏ, చైనా, రష్యా, జర్మనీ, ఇండియా ఎక్కువగా రక్షణ నిమిత్తం ఖర్చుపెట్టే ప్రథమ ఐదుస్థానాల్లో వరుసగా ఉన్నాయి. మొత్తం గ్లోబల్ టోటల్‌లో ఈ అయిదు దేశాలు పెట్టే ఖర్చు కలుపుతే దాదాపు 60శాతం ఉంటుంది. ఈ అయిదు దేశాలు కలిసి 1.035 బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టున్నాయి. చైనా దేశం తన భద్రత ఖర్చును ఏడు శాతం ఎక్కువ చేసింది. ఆసియా దేశాలతో పోలుస్తే చైనా చేసే ఖర్చు 50 శాతం ఉంటుంది. రష్యా కూడా ఖర్చు బాగానే ఎక్కువగా పెట్టున్నది. ఉక్రెయిన్ యుద్ధం వల్ల రష్యా మిలటరీ ఖర్చు దాదాపు 149 బిలియన్ డాలర్లకు 2024 చేరుకుంది. ఇది 8శాతం 2023 సంవత్సరం ఖర్చు కంటే ఎక్కువ. ఉక్రెయిన్ మొత్తం ఖర్చు (మిలటరీ కోసం) 2.9 శాతం పెరిగి 64.7 బిలియన్ల డాలర్లకు చేరుకుంది. ఈ ఖర్చుల విష



యం ప్రస్తావించడానికి కారణం ఒక్కటే. యుద్ధమేఘాలు దేశాల మధ్య కమ్ముకున్నప్పుడు ఏ దేశమూ భద్రత విషయంలో ఖర్చుపెట్టడానికి వెనుకాడదు. అభివృద్ధి తప్పక కుంటుపడ్తుంది. అది వేరే విషయం. కానీ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడవల్సిన బాధ్యత పదవిలో ఉన్న ప్రభుత్వానిదే! ఇవ్వాల పాకిస్థాన్ అస్తవ్యస్తంగా ఉండటానికి కారణం ఆర్థిక పురోభివృద్ధిని సాధించడానికి ప్రణాళికలను ఏర్పరుచుకొని తగు చర్యలు తీసుకోలేకపోవటమే. కేవలం మత పరమైన భావజాలంతో మిలటరీపరంగా బలాన్ని పెంచుకొని దాయాది ఇండియాను అన్నివిధాల దెబ్బతీయాలనే దురాలోచనే పాకిస్థాన్‌ను బలహీనపర్చింది. ఆర్థికాభివృద్ధి ప్రక్కన పెట్టి ఆర్మీ సహాయాంతో ఇండియాను జయించాలనుకుంటే కుదరదు. ప్రజాస్వామ్య పద్ధతులకు తిలోదకాలు ఇచ్చి చైనాతో జట్టుకట్టి ఇండియా మీద పైచేయి సాధించాలనుకోవటం పాకిస్థాన్ చేసిన పెద్ద తప్పిదం. అందుకే ప్రస్తుత స్థితిని అనుభవించక తప్పటంలేదు. భారతదేశం మొదటి నుంచీ ఏ దేశం జోలికి పోలేదు. తగాదాలు పెట్టుకొని ప్రపంచ నాయకత్వాన్ని పొందాలని ఎన్నడూ ఆశించలేదు. అభివృద్ధి సాధించడంలో ఇతర దేశాలతో పోటీపడిన మాట వాస్తవం. అభివృద్ధి వరకే పోటీని పరిమితం చేయడం వల్ల ప్రపంచ దేశాల్లో గౌరవ ప్రధానమైన స్థానాన్ని పొందగలిగింది. చైనాతో కానీ, పాకిస్థాన్‌తో కానీ కావాలని ఇండియా ఎన్నడూ యుద్ధాలు తెచ్చుకోలేదు. ఆ రెండు దేశాలు తమ బలాలను నిరూపించుకోవడానికి సరిహద్దును తారుమారు చేసి పై చేయి సాధించాలని ప్రయత్నించినప్పుడు దీటుగా జవాబివ్వటమే కాదు. తిరుగులేని రీతిలో దాడులను త్రిప్పికొట్టింది. భద్రతకు సంబంధించినంత వరకు మిలటరీ పరంగా అన్ని అవసరాలను క్రమపద్ధతిలో తీర్చింది. ఆధునిక ఆయుధాలను, యుద్ధవిమానాలను అణ్వాయుధాలను సమకూర్చుకొని శాంతి సూత్రాన్ని పక్కనపెట్టలేదు. ఇండియా తన మీద దాడి చేసినప్పుడు మాత్రమే దేశ రోక్షణ కోసం తగువిధంగా జవాబిచ్చింది. మంచి ఊపులో దేశ ఆర్థిక పురోభివృద్ధి ఉన్నప్పుడు పాకిస్థాన్ పహల్గాం ఘటన ఆధారంగా ఆర్థికంగా బలహీనపర్చేందుకు వేసిన ఎత్తుగడ. యుద్ధం కొనసాగిస్తే పాకిస్థాన్‌కు మంచిది. ఇండియాకు కాదు. అగ్రదేశాలు భారతదేశంతో శత్రుత్వం కావాలని ఎన్నడూ తెచ్చుకోలేదు. కానీ భారతదేశం అగ్రదేశాల సరసన అణుశక్తిగా ఎదగటం ఒక విధంగా ఆ దేశాలకు ఇష్టం లేదు. అందుకే పాకిస్థాన్ వెనుకవుండి ప్రోత్సహిస్తున్న ఉగ్రవాదాన్ని నిర్దాక్షణ్యంగా ఖండించి నిర్మూలించే పనికి అమెరికా,రష్యా లాంటి దేశాలు పూనుకున్నట్లయితే అఫ్ఘానిస్థాన్, బెలూచిస్థాన్, అంతెందుకు బంగ్లాదేశ్ ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలు అసలు తలెత్తకనేపోయేవి. అమెరికా తన తప్పిదాన్ని ట్విన్‌టవర్ నిర్మూలనతో తెలుసుకోగలిగింది. వియత్నాం విషయంలో ఇతర చిన్నచిన్న దేశాలలో అవసరమున్నా, లేకపోయినా అమెరికా తలదూర్చిన తర్వాత తనే విచారించింది. అయినా తగురీతిలో యు.యస్ స్పందన ఇప్పుడు లేదన్నది వాస్తవం. ట్రంప్ సమాధానాలు ఎవరికీ అర్థంకాని పరిస్థితిలో చైనా, రష్యాలు ఎలాంటి విధానాలు అమలు చేస్తాయో ఎవరూ ఊహించలేకపోతున్నారు. ఉగ్రవాదాన్ని అన్ని దేశాలూ కలిసి కట్టుగా సమిసిపోయేట్లు చేస్తేనే ప్రపంచంలో శాంతికి విఘాతం ఉండదు. యునైటెడ్ సెక్యూరిటీ కౌన్సిల్ పహల్గాం విషయంలో కొన్ని రోజుల క్రిందట ఆమోదించిన ప్రకటన ఉండాల్సిన విధంగా ఉండకపోవడం వల్ల గ్లోబల్ సమస్యలు, ఉగ్రవాదం వల్ల మరింతగా పెరిగే అవకాశాన్ని అనవసరంగా కల్పించినట్లయింది. పాకిస్థాన్ సభ్యత్వం ఎన్.సిలో నాన్ పర్మినెంట్ మెంబరుగా (2025-2026) ఉండటం వల్ల లభించింది. చైనా పర్మినెంట్ మెంబర్ అవటం వల్ల ఆ రిజల్యూషన్‌ను పటిష్ట రీతిలో ఉగ్రవాదాన్ని నిర్మూలించే విధంగా తయారు చేయనివ్వలేదు. అమెరికా, రష్యా, బ్రిటన్‌లు కూడా కంటితుడుపు చర్యగానే ఆ రిజల్యూషన్‌ను భావించారు. ఫ్రాన్స్ కో ఆర్డినేట్ చేయాల్సిన పరిస్థితులలో సెక్యూరిటీ కౌన్సిల్ మెంబర్లందర్నీ ఏకతాటిపై నడిపించి మతపరమైన చర్యగా పహల్గాం ఘటనను భావించి, ఉగ్రవాదులు న్యాయానికి పట్టుబడే విధంగా చర్యలు తీసుకున్నట్లయితే యు.యన్.ఎస్.సి ప్రకటన సముచితంగా ఉండేది. ఉక్రెయిన్ హమాస్ సంఘర్షణలప్పుడు యు.యన్ జనరల్ బాడీ సమావేశమై ఏ విధంగా స్పందించిందో ఆ విధంగానే పహల్గాంలో ఉగ్రవాద దాడిని ఖండించే విధంగా స్పందింప చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలి. భారత్ ఆ విషయంలో తగుచర్యలు తీసుకొని ఉగ్రవాదానికి,వెనుకుండి నడిపిస్తున్న పాకిస్థాన్‌కు గ్లోబల్ ఖండనను తెలియచేసినప్పుడే వెనుకడుగు వేస్తుంది. భారత్ రక్షణ జాగ్రత్తల బాధ్యతను ప్రయారిటీ ఐటమ్‌గా పెట్టుకోక తప్పదు. •

# అమరావతి ప్రగతి సంకేతం

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి, పాలనా సామర్థ్యానికి, భవిష్యత్ అభివృద్ధికి ఒక సమగ్ర రాజధాని అవసరమైంది. ఈ నేపథ్యంలో 2015లో అమరావతిని రాజధానిగా ప్రకటించడం జరిగింది. ఈ ప్రక్రియలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆశలు అమరావతిపై స్థిరపడ్డాయి. కృష్ణా నదీ తీరంలో, అభివృద్ధికి అనువైన ప్రదేశంగా భావించబడిన అమరావతి, భౌగోళికంగా మధ్యలో ఉండటం, తక్కువగా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడం దీన్ని మరింత ప్రత్యేకంగా చేశాయి. అమరావతిని నిర్మించేందుకు 33,000 ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా సమర్పించారు. ఇది దేశంలోనే విశేషమైన ప్రజా భాగస్వామ్య ఉదాహరణగా నిలిచింది. రైతులు తమ భూములను ఇవ్వడమే కాక, భవిష్యత్తులో అక్కడ అభివృద్ధి జరగాలని ఆశతో ఎంతో నమ్మకంతో వ్యవహరించారు. వారి త్యాగం భారత ప్రజాస్వామ్యంలో ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. అయితే 2019లో రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానులు ప్రకటించడంతో, అమరావతికి తీవ్ర అన్యాయం జరిగింది. ఇది రైతుల నమ్మకాన్ని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసింది. అప్పటి నుండి వేలాది మంది రైతులు నిరవధికంగా ఆందోళనలో పాల్గొంటూ, రాజధాని హక్కు కోసం పోరాటం కొనసాగించారు. ఇదిభారతదేశంలో ఒక అరుదైన ప్రజా ఉద్యమంగా చరిత్రలో నిలిచింది. ఈ నేపథ్యంలో 2022లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతినే శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ కీలక తీర్పును వెలువరించింది. ప్రభుత్వ విధానాలు ప్రజలనమ్మకానికి విరుద్ధంగా ఉండకూడదన్న సందేశాన్ని కోర్టు స్పష్టంగా తెలిపింది. అయినప్పటికీ, అమలులో అసంపూర్ణత కొనసాగుతుండగా ఇప్పుడు కేంద్రం అడుగులు వేయడం రాష్ట్రప్రజలకు కొత్త నమ్మకాన్ని కలిగిస్తోంది. 2025 మే 2న, గౌరవ ప్రధాని నరేంద్ర



మోడీ అమరావతిలో పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది కేవలం పాలనా కార్యక్రమం మాత్రమేకాదు, రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధికి బలమైన సంకేతం. కేంద్ర ప్రభుత్వం ఈ దశలో అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించి, చట్టబద్ధతను కల్పించి రైతుల ఆశల్ని నిలబెట్టాల్సిన బాధ్యతను భుజాన వేసుకోవాలి. రైతులకు సరైన నష్ట పరిహారం, పునరావాసం, జీవితాంత భరోసా కావాలి. భూములు ఇచ్చిన రైతులు అభివృద్ధిలో భాగస్వామ్యంగా మారేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా విధానాలు రూపొందించాలి. ఇది కేవలం ఓ భరోసా మాట కాదు, ఒక బాధ్యతగా మారాలి. ఇక అభివృద్ధి ప్రణాళికను చూస్తే, అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో తీర్చిదిద్దే దిశగా నడవాలి. విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధన కేంద్రాలు ఏర్పాటుచేయాలి. ఐటి హబ్‌గా అభివృద్ధి చేసి, యువతకు లక్షలాది ఉద్యోగాలు కల్పించాలి.అదేవిధంగా ఆటోమేషన్, బయోటెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం ఇవ్వాలి. అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా ప్రాంగణాలు, స్టేడియాలు ఏర్పాటు చేయడం ద్వారా క్రీడా అభివృద్ధికి మార్గం వేయవచ్చు. యువతలో స్ఫూర్తిని పెంపొందించడంతోపాటు,క్రీడా పర్యాటనకు దోహదం చేయవచ్చు.అలాగే,ఆధునిక వైద్యశాలలు, ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యసేవలు అందించవచ్చు. ఈమౌలిక వసతులు అమరావతిని ఒక సమగ్ర జీవన కేంద్రంగా తీర్చిదిద్దతాయి. ఇవన్నీ కలిపిచూస్తే, అమరావతి అభివృద్ధి కేవలం రాజధాని నిర్మాణం మాత్రమే కాదు. అది ఒక రాష్ట్రం ఆత్మగౌరవానికి, ప్రజల భవిష్యత్తుకి నిలకడగా మారే మార్గం. ఇది రైతుల త్యాగానికి గౌరవంగా నిలవాలి. కేంద్రప్రభుత్వం చట్టబద్ధత, నిధులు, ప్రాజెక్టులు సమర్థంగా అందించాలి.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతోకలిసి ముందుకు నడవాలి.అప్పుడు మాత్రమే అమరావతి ఒక అభివృద్ధి చిహ్నంగా నిలుస్తుంది. •

# భారత్‌కు సకల దేశాల మద్దతు

కనుమ ఎల్లారెడ్డి

పాక్ కు ఎప్పటికి బుద్ధి వస్తుందో తెలియదు కాని ఉగ్రవాదంతో చెట్టా పట్టాల్ వేసుకుంది. భారత్ పై అంత అక్కసు ఉంటే పహల్గాం దాడి కాకుండా, అమాయక పర్యాటకుల ప్రాణాలు తీసి చాలా పెద్ద తప్పు చేసింది. భారత్ పై ఎందుకు దాయది దేశం ఇటువంటి చర్యలకు పాల్పడుతోందో అర్థం కావడం లేదు. ఇప్పటికే భారత్ చాలా నిగ్రహంగా ఉంది. అది భారత్‌ను తక్కువ అంచనా వేస్తోందా! అన్న అనుమానాలు రేకెత్తుత్తున్నాయి. అగ్రదేశాలయిన అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు పాక్ పై గుర్రుమంటున్నాయి. ముఖ్యంగా అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం కూడా భారత్ పక్షాన ఉండటం, ఉగ్రవాదాన్ని తరిమికొడతాం అని చెప్పడం ప్రశంసనీయం. కాగా పహల్గాం దాడిని అల్ జిరియా, గ్రీస్, సియోర్ర లియాన్, గయాన, సోమాలియా, పనామా దేశాలు భారత్‌కు సంఘీభావం ప్రకటించాయి. చివరికి ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ అంటోనియా గుటేర్రస్ కూడా ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. ముందుగానే అంతత మాత్రాన ఉన్న భారత్, పాక్ సంబంధాలు ఈ దాడితో విపరీత పరిణామాలు చోటు చేసుకుంటాయి అని ఆందోళన వెలిబుచ్చారు. ఉగ్రవాదాన్ని ఖండించి భారత్‌కు మద్దతు ప్రకటించిన దేశాలకు భారత విదేశాంగా మంత్రి జై శంకర్ కృతజ్ఞతలు చెప్పారు. పాక్ లక్ష్యం ఒకటే భారత్‌ను ఎలాగైనా అస్థిర పరచాలానే తలంపుతో ఉంది. ఆ నేపథ్యంలో పర్యాటకులను లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌తో ఇప్పటికే డంకిలు, డెంకీలు తిన్న పాక్‌కు బుద్ధి రాకపోవటం శోచనీయం.పాక్‌పై దాడికి భారత్‌లోని సైనికులు అవసరం లేదు. భారత తల్లుల గర్భంలోని పసికందులు చాలు. వారి రక్తం సలాసలా కాగిపోతోంది. భారత్ ఇక ఎంత మాత్రం ఉపేక్షించరాదు. ఏ దేశం పాక్‌కు మద్దతు ఇవ్వదు. అందు నిమిత్తమే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా పహల్గాం లో 28మంది పర్యాటకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రమూకలకు కఠినంగా శిక్ష పడాల్సిందేనని, దానికి తాము పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టంచేశారు. మరో వైపు భారత్ మాపై దాడి చేస్తుంది అని, పహల్గాం దాడిని, భారత్ ఒక సాకుగా వాడుకోవాలని చూస్తుందని, పాక్ సమాచార, ప్రసార శాఖ మంత్రి తరార్ చెప్పడం విడ్డూరం. తప్పు చేసి దాన్ని ఒక



సాకు అని పాక్ చెప్పడం సహించరాని విషయం. పైగా తమపై దాడి చెస్తే భారత్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని చెప్పడం హేయం. తరర్ మతి ఉండి మాట్లాడుతున్నాడో లేదో అతనికే తెలియాలి. రుజువులు కళ్ల ముందు కనిపిస్తున్నా, పలు దేశాలు పాక్‌ను విమర్శిస్తున్నా పాక్ కు బుద్ధి రాకపోవడం ఆ దేశానికే సిగ్గు చేటు. భారత్‌తో, పాక్ యుద్ధం చెస్తే ఏదేశం కూడా పాక్‌కు మద్దతు ప్రకటించదు. భారత్‌పై పాక్ ఎన్ని ఆంక్షలు విధించినా ఆ దేశానికే నష్టం. ఇప్పటికే చీనాబ్ నది నీరు లేక పూర్తిగా అడగంటి పోయింది. ప్రధాన నీటి వనరు కనుమరుగు కావటం పాక్‌కు తొలి దెబ్బ. పాక్‌లో ఆర్థిక వ్యవస్థ కుదేలు అయింది. భారత్ దాడి చేస్తుంది అని ఆ దేశానికి భయం పుట్టుకుంది. అందుకే భారత్ పై తప్పుడు ప్రచారం చేస్తోంది. యుద్ధానికి భారత్ విముఖంగా ఉందని ఒక ఫేక్ వార్తను ప్రచారం చేస్తోంది. ఇది భారత్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయడానికే ఇటువంటి అసంబద్ధ వార్తలు ప్రచారం చేయడం పాక్ కే చెల్లింది. పాక్‌ను దెబ్బ కొట్టాల్సిందేనని భారత్ కృత నిశ్చయంతో ఉంది. ఈసారి దాడి చెస్తే పాక్‌కు మాములుగా ఉండదు. అసలు భారత్ అంటే ఏమిటో రుచి చూపిస్తుంది. మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా గట్టి గుణపాఠం చెప్పే రోజు ముందుంది. అందుకే పాక్ వణికిపోతోంది. అమాయకులైన పర్యాటకులను పొట్టన బెట్టుకోవడం కాదు దమ్ము, ధైర్యం ఉంటే నేరుగా భారత్ ఆర్మీని ఎదుర్కోండి మీ సత్తా ఏమిటో, మా సత్తా ఏమిటో బయట పడుతుంది అని ప్రతి భారతీయుడు పిడికిలి బిగిస్తున్నాడు. ఇక ఎక్కడైనా పాక్ ఉగ్రవాదులు దాడి చెస్తే మాత్రం సహించలేదు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన దరిమిళ భక్తులకు పూర్తి రక్షణ కల్పిస్తున్నామని భారత్ ఆత్మ విశ్వాసంతో చెప్పింది. భారత్‌కు వివిధ దేశాలు మద్దతు ప్రకటించడం పట్ల, పాక్ ఇప్పటికైనా భారత్‌కు క్షమాపణ చెప్పాలి. అయినా పర్యాటకుల ప్రాణాలు తీయడం ఏ దేశ సంస్కృతి కాదు. పర్యాటకులకు మర్యాద, గౌరవం, తగిన సహాయ, సహకారాలు ఇవ్వాలి. అది భారత్‌ను చూచి పాక్ నేర్చుకోవాలి. ఇంత వరకు భారత్ ఎంతో సంయనం ప్రకటించింది. పర్యాటకుల ప్రాణాలు పోవడంతో ఇక భారత్ వెనక్కి తగ్గదు. ఏ క్షణంలో నైనా పాక్ పై భారత్ దాడి చేయాల్సిందే. దానికి మిగతా దేశాలు కూడా కలసిరావాలి. అప్పుడు కాని పాక్‌కు బుద్ధిరాదు. ఇక ఎప్పటికి ఉగ్రదాడి చేయదు అనే విధంగా పాక్‌కు గట్టి హెచ్చరిక చేయాలి. అప్పుడే పాక్ అదుపులోకి వస్తుంది. •

# ప్రజావాక్కు



### మహిళల భాగస్వామ్యం అవసరం

దేశంలో జీడీపీ లెక్కల గొడవలో పడీ అసలైన అభివృద్ధికి కొలబద్ధగా నిలిచే మహిళ భాగాస్వామ్యంలో రావాల్సిన లేదా పెరగాల్సిన వృద్ధిని పెంచలేకపోతున్నాం. సమానత్వంసాధించకుండావచ్చే అభివృద్ధి ఒకఅభివృద్ధేనా అన్నా అనుమానం రాకమానదు. ఇకపోతే మహిళలు పని చేయడానికి అనువైన పరిస్థితులు కల్పించాలి అని విశాఖ కేస్‌లో చెప్పినప్పటికీ ఆదిశగా అడుగులు పడుతున్నాయా అనేదిపెద్దప్రశ్న. ఇకపోతే దేశంలో సమానత్వం అందించే ఏకీకృత చట్టం,ఉపాధిహామీ ఒకటే అయితే కేంద్రం మితి మీరిన పోకడలువల్ల రాష్ట్ర భౌగోళిక పరిస్థితిని ఆధారంగా పనుల ఎంపికచేసుకునే స్వేచ్ఛలేకపోవడం వల్ల ఆ చట్టం మహత్తర స్ఫూర్తిదెబ్బతింటున్నది.మహబూబ్‌నగర్ వలసలు నివారించేవిధంగా ఆజిల్లా భౌగోళికపరిస్థితికి తగ్గట్టు పనులరూప కల్పన జరగాల్సిన అవసరం ఉంది.

- భారత అవినాష్, జనగామ

### వృక్షో రక్షతి రక్షితః

శబ్ద, వాయుకాలుష్యంతో మానవుడు కకావికలం అవుతున్నాడు.ఇక పశుపక్ష్యాదుల సంగతిసరేసరి.ప్రకృతి అసమతుల్యత వైపు పయనిస్తూ ఆపదలతో విలయతాండవం చేస్తున్నా నరుడుమేలుకోలేదన్న విషయం ఆందోళనకరం. ఇదిముమ్మాటికి మానవతప్పిదం.మనం ఎంత భయంకర వాతావరణంలో ఉన్నామనేది ఏదో ఒకచోట పుడమి తల్లి కన్నెర్ర కారణంగా తుఫాన్, సునామి రక్కసి విరుచుకుపడడమే ఇందుకు నిదర్శనం. అటవి సంపద, చెరువులు, భూగర్భజలాలు, ఇంకుడు గుంతలను పరిక్షించుకోవాలి. అభివృద్ధినెపంతో ఇష్టానుసారంగా పరిసరాలకు హాని తలపెట్టే పనులు ఇకనుంచి అయినా మానుకోవాలి.

- ఎం. రాజేష్ నల్గొండ

### మద్యంపై నియంత్రణ అవసరం

మద్యం, మాదకద్రవ్యాలుఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి. వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదంమోపాలి. నవతరాన్నికాపాడాలి.మద్యం, మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘా ఏర్పాటు చేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, చూసినా వారినివెంటనే అదుపులోకి తీసుకొనికఠిన శిక్షలు విధించాలి. తిరిగిఅలాంటి పనులు చేయకుండా చూడాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఆరోగ్యమే మహాభాగ్యం

ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్లు కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమీకాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పది నిమిషాలపాటు ధ్యానం చేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరు ఎక్కువగా తాగాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగాఉండాలి.పొగతాగడం, మందు వగైరాలకు వెంటనే స్వస్తి పలకాలి. భక్తి, భుక్తి మితంగా ఉండాలి.అప్పుడు వృత్తిలోకూడా ఎదగడానికి ఆస్కారంఎంతో ఉంది.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### సీనియర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ట్రాన్స్ఫర్లు చేయాలని ఒక చట్టం రూపొందించింది.అన్ని డిపార్ట్మెంట్లకు ప్రమోషన్ వస్తున్నాయి. కానీ టీచర్లకు ప్రమోషన్లు ఒక కలగానే మిగిలిపోతూ ఉన్నది. ప్రమోషన్లలోరిజర్వేషన్లు ఉండడం వలన సీనియారిటీకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కొంతమంది పుట్టిన తారీఖు నుండి ప్రమోషన్లు ఇచ్చేయమని అప్పీలుచేశారు. ఇంకొంతమంది సెకండరీ టీచర్లు డైట్ కాలేజీ లెక్చరర్‌గా, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్లుగా ప్రమోషన్ లో తమకు కొంత శాతం ఇవ్వాలని అప్పీల్ చేశారు. డ్రిల్ మాస్టర్లు కూడా ఏకంగా డిగ్రీ కాలేజీల పీడీలుగా ప్రమోషన్లు ఇమ్మని అడుగుతున్నారు. ఎవరికి తోచిన అప్పీల్ వారు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సెకండరీ టీచర్లు కొంతమంది హైస్కూల్లో జాయిన్ అయ్యి ,స్కూల్ అసిస్టెంట్స్ వర్క్ చేయవలసి వస్తుంది.

- వి. భాస్కర్ రావు, విజయనగరం జిల్లా

### డిప్యుటేషన్ రద్దు చేయాలి

గురుకులాలలో టీచర్స్ పోస్టులను గత సంవత్సరంలో భర్తీ చేయడం జరిగింది. సంవత్సరం పూర్తికాకముందే మళ్లీ డిప్యూటేషన్ అని అంటున్నారు. ఈ విధానానికి స్వస్తి పలకాలి. టీచర్స్ లెక్చరర్స్ ప్రస్తుతం పని చేస్తున్న గురుకులంలో కుటుంబ సమేతంగా క్వార్టర్స్‌లలో ఉండి విధులు నిర్వహిస్తున్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలి. డిప్యూటేషన్ విధానం వలన వికలాంగులైన టీచర్స్ లెక్చరర్స్, మహిళా టీచర్స్ లెక్చరర్స్ ఇబ్బందులు పడుతున్నారు.

-రాపాక, రవీందర్ జనగాం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

5-5Pg5exJ.qxd:5-5Pg5exJ.qxd 1/1/02 6:41 AM Page 1



# భారత్ నౌకలను అనుమతించబోం

## ప్రతీకార చర్యలకు దిగుతున్న పాకిస్థాన్

**లాహోర్, మే 4:** పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్థాన్ల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కూడా పెరుగుతున్నాయి. పొరుగు దేశంతో వాణిజ్య సంబంధాలను తెంచుకునే దిశగా భారత్ అడుగులు వేస్తున్నది. ఇప్పటికే పాక్ నుంచి ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, ఆ తర్వాత పొరుగు దేశ నౌకలను భారత్‌లోని ఓడరేవుల్లోకి అనుమతించకూడదని నిర్ణయించింది. అయితే కాస్త ఆలస్యంగా పాకిస్థాన్ మరో నిర్ణయం తీసుకుంది. భారత్‌కు చెందిన నౌకలను తమ ఓడరేవుల్లోకి అనుమతించబోమని నిర్ణయించింది. పొరుగు దేశంతో సముద్ర సార్వభౌమత్వం, ఆర్థిక ప్రయోజనాలు,



జాతీయ భద్రతను కాపాడటానికి పాక్ తక్షణమే పలు చర్యలను అమలు చేస్తుంది. భారత నౌకలను పాక్ ఓడరేవుల్లోకి వచ్చేందుకు అనుమతులు లేవు అంటూ సముద్ర వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాలను జారీ చేసింది. భారత వాణిజ్య మంత్రిత్వశాఖ పాక్ నుంచి వచ్చే దిగుమతులపై నిషేధం విధిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేసింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. మర్చెంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆంక్షలు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. మరో వైపు ఆ దేశం నుంచి భారత్‌కు వివిధ మార్గాల్లో వచ్చే అన్నిరకాల ఉత్తరాలు, పార్సిళ్ల రవాణాను కూడా నిలిపివేస్తున్నట్లు తపాలా శాఖ ప్రకటించింది. 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాక్ దిగుమతులపై 200% సుంకాన్ని కేంద్రం విధించింది. దాంతో అవి చాలావరకు తగ్గిపోయాయి. పహల్గాం ఉగ్రదాడి, సరిహద్దుల్లో కవ్వింపు చర్యల నేపథ్యంలో ఇప్పుడు ఇతర దేశాల మీదుగా పాక్ నుంచి వచ్చే దిగుమతుల్ని సైతం నిలిపివేసింది. దీంతో భారత్‌కు ఎగుమతులపైనే ఆధారపడుతున్న పాక్‌లోని కొన్ని పరిశ్రమలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉండడం వల్ల ఆ దేశం ప్రతీకార చర్యలకు పాల్పడుతోంది.



## సింగపూర్ ప్రధానిగా మళ్లీ లారెన్స్ వాంగ్

**సింగపూర్, మే 4:** ప్రపంచంలో ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న సమయంలో సింగర్‌పూర్‌లో జరిగిన ఎన్నికల్లో అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) మరోసారి ఘన విజయం సాధించింది. అక్కడ జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని లారెన్స్ వాంగ్ నేతృత్వంలో భారీ గెలుపును సొంతం చేసుకుంది. దీంతో ప్రధానిగా మరోసారి ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. సింగపూర్ పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8గంటల వరకూ జరిగింది. దాదాపు 26 లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ దేశంలో ఓటేయడం తప్పనిసరి. అనంతరం రాత్రి జరిగిన ఓట్ల లెక్కింపులో పీఏపీ తిరుగులేని విజయం సాధించింది. సింగపుర్ పార్లమెంటులో మొత్తం 98 సీట్లుండగా 5 చోట్ల ఇప్పటికే పీఏపీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికలు జరిగిన 93 సీట్లలో 82 చోట్ల ఆ పార్టీ విజయం సాధించి మొత్తం 87సీట్లను గెలుచుకుంది. ప్రతిపక్ష వర్కర్స్ పార్టీ 10 సీట్లలో గెలిచింది. 66 ఏళ్లుగా సింగపూర్‌లో పీఏపీనే అధికారంలో కొనసాగు తోంది. గత ఏడాది సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన లారెన్స్ వాంగ్ (52) తన నేతృత్వంలో జరిగిన తొలి ఎలక్షన్‌లో పట్టును నిరూపించుకున్నారు. అమెరికాలో శిక్షణపొందిన ఈ ఆర్థికవేత్త సింగపూర్ ఆర్థిక మంత్రిగానూ సేవలందిస్తున్నారు. సింగపూర్ సార్వత్రిక ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో విజయం సాధించిన లారెన్స్ వాంగ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఆయనతో కలిసి పనిచేయడం కొనసాగించాలని ఎదురుచూస్తు న్నట్లు చెప్పారు. భారత్, సింగపుర్ మధ్య బలమైన, బహుముఖ భాగస్వామ్యాన్ని పంచుకుంటాయి అని అన్నారు. 97 పార్లమెం టరీ స్థానాల్లో 87 స్థానాలను గెలుచుకుంది పీఏపీ. సింగపూర్‌లో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది.



## పాక్‌కు రహస్య సమాచారం లీక్ చేసిన ఇద్దరి అరెస్టు

**అమృత్‌సర్, మే 4:** అమృత్‌సర్‌లో భారత ఆర్మీ కంటోన్మెంట్ ప్రాంతాలు, వైమానిక స్థావరాలకు సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారం, ఫొటోలను పాకిస్థాన్‌కు చేరవేస్తున్న ఇద్దరు వ్యక్తులను పంజాబ్‌లోని అమృత్‌సర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వీరిని పాలక్ షేర్ మసీహ్, సూరజ్ మసీహ్‌లుగా గుర్తించారు. వీరు పాక్‌లోని ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌లతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు సమాచారం ప్రకారం హర్‌ప్రీత్ సింగ్ అలియాస్ పిట్టు అలియాస్ హ్యాపీ సూచనల మేరకు వీరు పని చేస్తున్నట్లు తేలింది. ప్రస్తుతం హర్‌ప్రీత్ సింగ్ అమృత్‌సర్ జైల్లో ఉన్నాడు. వీరి వద్ద అత్యంత సున్నితమైన విజువల్స్‌తోపాటు, డేటా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అధికార రహస్యాల చట్టం కింద వీరిపై కేసులు పెట్టారు. దర్యాప్తు ముందుకు సాగే కొద్దీ మరిన్ని విషయాలు బయటపడవచ్చని, ఇంకొన్ని అరెస్టులు ఉండొచ్చని పోలీసులు చెబుతున్నారు.

## ఇమ్రాన్, భుట్టోల ఎక్స్‌ఖాతాలు నిలిపివేత

**న్యూఢిల్లీ, మే 4:** పహల్గాం దాడి తర్వాత పాక్‌పై భారత్ అనేక చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా తాజాగా పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆ దేశ విదేశాంగ మాజీ మంత్రి పిపిపి చీఫ్ బిలావల్ భుట్టోల ఎక్స్ ఖాతాలను నిలిపివేసింది. పహల్గాం ఉగ్ర దాడితర్వాత జమ్ముకాశ్మీర్‌పై వారు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని కేంద్రం నిలిపివేతకు ఆదేశించింది. ఇటీవలే పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా మహ్మద్ ఆసిఫ్ ఎక్స్ ఖాతాను భారత్ నిలిపివేసింది. పాక్ కేంద్రంగా నిర్వహిస్తున్న 16 యూట్యూబ్ ఛానళ్లపైనా వేటు వేసింది. పహల్గాం ఉగ్రదాడిపై ఇటీవల ఇమ్రా



న్‌ఖాన్ మీడియాతో మాట్లాడుతూ ఇది చాలా విషాదకర సంఘటన అన్నారు. కాశ్మీర్‌పరంగా భారత్ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి న అవసరం ఉందని ప్రేలాపనలు చేసారు. ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ పాక్‌పై దాడులకు దిగితే గట్టిగా బదులిస్తామని హెచ్చరించారు. పాక్‌మాజీ విదేశాంగమంత్రి భిలావల్‌భుట్టో సైతం ఇదేవిధంగా నోరుపారేసుకున్నారు. సింధూజలాలు ప్రవహించకపోతే రక్తం పారుతుందని రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసారు. సింధూనది తమదేనని ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈదాడితో పాక్, భారత్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. పాక్ సీమాంతర ఉగ్రవాదం విడిచిపెట్టేవరకూ ఆదేశంపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించిన భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకొని పాక్ జాతీయులను దేశం నుంచి వెళ్లగొట్టింది.

## ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడి ఢిల్లీ-టెల్‌అవీవ్ విమానం అబుదాబీకి



**టెల్‌అవీవ్, మే 4:** ఇజ్రాయెల్‌లోని కీలక నగరమైన టెల్ అవీవ్ శివారులోని బెన్ గురియన్ విమానాశ్రయం సమీపంలో క్షిపణి దాడితో ఎయిరిండియా అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ నుంచి టెల్‌అవీవ్‌కు వెళ్తున్న ఎయిరిండియా విమానాన్ని అధికారులు అబుదాబీకి మళ్లించారు. ఎయిర్ ఇండియాబోయింగ్ 787 విమానం ఎఐ 139 టెల్‌అవీవ్‌లో ల్యాండ్ కావడానికి దాదాపు గంట ముందు ఈ దాడి జరగడంతో దారి మళ్లించినట్లు సమాచారం. ఈ విమానం తిరిగి ఢిల్లీకి వచ్చేస్తుందని సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్‌రాడార్ 24.కామ్ ప్రకారం అబుదాబీకి మళ్లించాలని నిర్ణయం తీసుకున్న సమయానికి ఈ విమానం జోర్డాన్ గగనతలంలో ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో టెల్‌అవీవ్ నుంచి ఢిల్లీకి ఆది వారం రావాల్సి న ఎయిరిండియా విమానం రద్దయింది.

**టెల్ అవీవ్‌కు ఎయిరిండియా విమాన సర్వీసులు రద్దు:** మరోవైపు, టెల్‌అవీవ్‌లో తాజా పరిణామాల నేపథ్యంలో మే 6 వరకు విమాన సర్వీసులు రద్దు చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. వినియోగదారులు, సిబ్బంది భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తమ ఉద్యోగులు కష్టమర్లకు సహాయం చేస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వారికి సహాయం చేస్తున్నట్లు పేర్కొంది. మే 4 నుంచి 6 మధ్య ప్రయాణాలకు టికెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి మొత్తాన్ని రిఫండ్ చేస్తా మని 'ఎక్స్'లో పేర్కొంది. ఇతర సమాచారం కోసం 011-69329333, 011-69329999 నంబర్లు లేదా తమ అధికారిక వెబ్‌సైట్ ఎయి రిండియా.కామ్‌ను సంప్రదించవచ్చని సూచించింది.

**అంతకు ఏడురెట్లు బలంగా దెబ్బ కొడతాం: ఇజ్రాయెల్ రక్షణ మంత్రి:** యెమెన్ నుంచి హూతీ తిరుగుబాటుదారులు ప్రయోగించిన క్షిపణి ఆదివారం ఉదయం బెన్ గురియన్ విమానాశ్రయం ప్రధాన టెర్మినల్ సమీపంలో కూలినట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు. ఈ క్షిపణి దాడి సమీపంలో టెల్ అవీవ్ శివారులో ఉన్న విమానాశ్రయం సమీపంలో దట్టమైన పొగలు అలముకున్నట్లు ఉన్న విడియో ఫుటేజీలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్షిపణి దాడి నేపథ్యంలో టెల్ అవీవ్‌లోని విమానాశ్రయానికి విమాన రాకపోకలు నిలిపివేశారు. ఈ క్షిపణి దాడిలో ఆరుగురికి గాయాలైనట్లు సమాచారం. ఈ ఘటనపై ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ మాట్లాడుతూ తమపై దాడిచేసిన వారికి.. అంతకు ఏడు రెట్లు బలంగా దెబ్బతీస్తామని హెచ్చరించారు.

## బలూచ్ ఆర్మీతో పాకిస్థాన్‌కు వణుకు



**ముజఫరాబాద్, మే 4:** భారత్ తమపై ఎక్కడ యుద్ధానికి దిగుతుందోనని భయపడిపోతున్న పాకిస్తాన్‌కు మరో షాక్ తగిలింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడులతో పాకిస్తాన్ ఆర్మీ అల్లాడిపోతోంది. కొన్ని రోజుల క్రితం పాక్ సైనికులు వెళుతున్న ట్రైన్‌ని హైజాక్ చేసిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ తాజాగా బలూచిస్తాన్‌లో ఓ టౌన్‌ని కూడా స్వాధీనం చేసుకుంది. బీఎల్‌ఏ వరుస దాడులతో బలూచిస్తాన్‌పై పాకిస్తాన్ నియంత్రణ కోల్పోతోంది. తాజా దాడిలో పాక్ సైనికులను బంధించి మంగుచోర్ పట్టణాన్ని బీఎల్‌ఏ స్వాధీనం చేసుకుంది. బలుచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా ప్రకటించాలని బీఎల్‌ఏ పోరాడుతోంది. ఇప్పటికే బీఎల్‌ఏ దాడుల్లో వందలాదిమంది పాక్ సైనికులు మృతి చెందారు. సొంతదేశంలో నిరసనకారుల నుంచి ఓ పట్టణాన్ని కాపాడుకోలేక పోయిన పాక్ భారత్‌పై మాత్రం దాడులకు వెనుకాడబోం అంటూ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉంది. పాకిస్తాన్‌లోని నైరుతి ప్రాంతమే బలూచిస్తాన్. ఇది పాక్‌లో ఒక ప్రావిన్స్‌గా ఉంది. పాకిస్తాన్ మొత్తం విస్తీర్ణంలో 44 శాతం బలూచిస్తాన్ ఉంటుంది. విస్తీర్ణం పరంగా పాకిస్థాన్‌లో అతి పెద్ద ప్రావిన్స్‌గా బలూచిస్తాన్ ఉంది. అలాగే మిగతా అన్ని ప్రావిన్స్‌లో కెల్లా అతి తక్కువ జనాభా ఉన్న ప్రావిన్స్ కూడా బలూచిస్తానే. బలూచిస్తాన్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయు వు వనరులు పుష్కలంగా ఉన్నాయి. బ్రిటిష్ ఇండియాలో విలీనం చేయకముందు వరకు బలూచిస్తాన్ స్వతంత్ర దేశంగానే ఉండేది. బ్రిటిష్ వారి నుంచి మనకు స్వతంత్రం వచ్చిన తర్వాత దేశ విభజన తర్వాత పాకిస్తాన్‌లో భాగమైంది. ఆ తర్వాత కొంత కాలానికి స్వతంత్ర దేశం కోసం బలూచిస్తాన్ నుంచి డిమాండ్ పుట్టుకొచ్చింది. ఆ ప్రావిన్స్‌లో పాక్ సాగిస్తున్న మారణకాండ కూడా తిరుగుబాటుకు మరో కారణం. 2011 నుంచి 2024 జనవరి వరకు పాక్‌లో మొత్తం 10,078 మంది అదృశ్యం అయ్యారు. అదృశ్యమైనవారిలో 2,752 మంది బలూచ్ పౌరులే. 2001-2017 మధ్య 5,228 మంది బలూచ్ పౌరులు అదృశ్యం కావడం గమనార్హం. ప్రస్తుతం బీఎల్‌ఏ చురుకుగా వేర్పాటువాద కార్యకలాపాలు సాగిస్తోంది. బలూచిస్తాన్ స్వతంత్ర దేశం కావాలనే డిమాండ్‌తో బీఎల్‌ఏ ఏర్పాటైంది. దశాబ్ద కాలంగా పాకిస్తాన్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తోంది. అయితే పాకిస్థాన్ ప్రభుత్వం, అమెరికా బీఎల్‌ఏను ఒక ఉగ్ర సంస్థగా గుర్తించాయి. ప్రస్తుతం పాక్, ఇండియాతో యుద్ధం వస్తుందేమో అని భయపడుతున్న క్రమంలో బీఎల్‌ఏ పాకిస్థాన్‌తో పాటు చైనాకు కూడా వార్నింగ్ ఇచ్చింది. వెంటనే బలూచిస్తాన్‌ను వదిలివెళ్లిపోవాలంటూ ఆ రెండు దేశాలను హెచ్చరించింది.



## భారత వాయుసేనతో ఘర్షణ జరగొచ్చు పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజ ఆసీఫ్

**ఇస్లామాబాద్, మే 4:** మాపై 36 గంటల్లో భారత్ దాడి చేయడం ఖాయం అంటూ గగ్గోలు పెట్టిన పాక్ రక్షణ మంత్రి ఖవాజ ఆసీఫ్ ఇప్పుడు కొత్త పల్లవి అందుకొన్నారు. ఆయన 36 గంటలు అని చెప్పి నాలుగు రోజులు దాటినా భారత్ నుంచి ఎటువంటి ప్రతిదాడి లేకపోవడంతో కొత్త కోణం తెరపైకి తెచ్చారు. భారత్ వాయుసేనతో ఘర్షణ జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని అంచనా వేశారు. ఆయన పాక్‌కు చెందిన ఎఆర్‌వై న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే తమ గగనతలంలోకి వచ్చేందుకు ప్రయత్నించిన రఫేల్ యుద్ధ విమానాలను అడ్డుకొన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఇక ఇదే మంత్రి మరో ఛానెల్‌లో మాట్లాడుతూ సింధు నదిపై భారత్ నిర్మించే ఏ కట్టడాన్నిఅయినా దాడిచేసి కూల్చేస్తామని పేర్కొన్నారు. అసలు భారత్ దీనిపై నిర్మాణాలకు యత్నించడమే దౌర్జన్యంగా భావిస్తా మన్నారు. గత నెల చివరలో ఆసీఫ్ ఓ ప్రకటన చేశారు. భారత్ 24-36 గంటల్లో తమపై సైనిక చర్య చేపడుతుందని సంచలన ప్రకటన చేశారు. భారత్‌లో సిసిఎస్ సమావేశం ముగిసి ఉగ్రవాదులపై చర్యకు మిలటరీకి అధికారాలు ఇచ్చిన వేళ ఈ ప్రకటన వెలువడటం సంచలనం సృష్టించింది. కానీ అటువంటిది ఏమీ చోటుచేసుకోలేదు.



## జార్ఖండ్‌లో రోడ్డుపై వెళ్తున్న కారులో పేలుడు డ్రైవర్ సజీవ దహనం

**రాంచీ, మే 4:** రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు చెలరేగాయి. కొన్ని క్షణాల్లోనే ఆ కారులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో కారులో వ్యాపించి మంటల్లో కాలి డ్రైవర్ సజీవదహనమయ్యాడు. ఇది చూసి అక్కడున్న జనం షాక్ అయ్యారు. జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. కద్మా ప్రాంతంలో రోడ్డుపై వెళ్తున్న కారులో మంటలు వ్యాపించాయి. దీంతో డ్రైవర్ కారును రోడ్డుపై ఆపాడు. అయితే ఆ కారు డిక్కీలో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఆ మంటల్లో కారు కాలిపోయింది. కారు డ్రైవ్ చేసిన వ్యక్తి సజీవ దహనమయ్యాడు. ఈ సంఘటన చూసిఅక్కడున్న జనం షాక్ అయ్యారు. కాగా, ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందం అక్కడకు చేరుకున్నారు. మృతుడిని సునీల్ అగర్వాల్‌గా గుర్తించారు. కారు పేలిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ సంఘటనకు సంబంధించిన విడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## భారత్-పాక్ సరిహద్దులో పాక్ రేంజర్

### అదుపులోకి తీసుకున్న బిఎస్ఎఫ్ జవాన్లు

**జైపూర్, మే 4:** భారత్ సరిహద్దులోకి చొరబడిన పాకిస్థాన్ రేంజర్‌ను బీఎస్ఎఫ్ జవాన్లు పట్టుకున్నారు. శనివారం రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ సమీపంలో ఉన్న భారత్‌పాక్ బోర్డర్‌లోకి ఓ పాకిస్థాన్ రేంజర్ చొరబడ్డాడు. అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో బీఎస్ఎఫ్ జవాన్లు అతడిని అదుపులోకి తీసుకున్నారు. భారత్‌పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ పాకిస్థాన్ రేంజర్ భారత్‌లోకి ప్రవేశించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల అనుకోకుండా భారత్ సరిహద్దు దాటి పాక్‌లోకి ప్రవేశించిన ఓ బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌ను పాకిస్థాన్ ఆర్మీ నిర్బంధించింది. అతనిని విడుదల చేయాలని భారత్ సైనిక అధికారులు చర్చలు జరుపుతున్నప్పటికీ, ఫలితం కనిపించడం లేదు. ఉన్నతాధికారుల అనుమతి లేనిదే ఆయన్ను



విడుదల చేయడం కుదరదని పాక్ ఆర్మీ వర్గాలు అంటున్నాయి. మరి ఇప్పుడు పాక్ రేంజర్‌ను అదుపులోకి తీసుకున్న భారత్ ఎలా స్పందిస్తుందో చూడాలి. పాక్ మహిళను పెళ్లాడిన విషయాన్ని రహస్యంగా ఉంచడమే కాకుండా, వీసా గడువు ముగిసినా ఆమెను ఇక్కడే ఉంచిన ఓ జవాన్‌ను సీఆర్పీఎఫ్ ఉద్యోగం నుంచి తొలగించింది. పహల్గాం ఉగ్రదాడి తరువాత ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఈ వ్యవహారం బయటకొచ్చింది. పాక్ జాతీయులు స్వదేశానికి వెళ్లిపోవాలని భారత్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆమె వివరాలు ఆరా తీయగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సీఆర్పీఎఫ్ 41వ బెటాలియన్‌కు చెందిన మునీర్ అహ్మద్ అనే జవాన్ గతేడాది మే నెలలో పాక్‌కు చెందిన ఓ మహిళను వీడియో కాల్ మాధ్యమంలో పెళ్లి చేసుకున్నాడు. ఆ తరువాత ఆమె వీసాపై భారత్‌కు చేరుకుంది. అయితే, ఈ విషయాన్ని సదరు జవాన్ ఉన్నతాధికారుల వద్ద దాచి ఉంచాడు. పైగా వీసా గడువు ముగిసినా ఆమెను ఇక్కడే ఉంచాడు. దీంతో ఉన్నతాధికారులు మునీర్‌ను ఉద్యోగం నుంచి తొలగించారు. పాక్ జాతీయురాలితో వివాహం జరిగిన విషయాన్ని మునీర్ అహ్మద్ దాచిపెట్టాడు. అంతేకాదు ఆమె వీసా గడువు ముగిసిందని తెలిసి కూడా ఆశ్రయం కల్పించాడు. అందుకే అతన్ని తక్షణం సర్వీసు నుంచి తొలగిస్తున్నాం. నిబంధనలు ఉల్లంఘించడంతోపాటు జాతీయ భద్రతకు విఘాతం కలిగేలా ప్రవర్తించాడు. అందుకే ఈ మేరకు చర్యలు తీసుకున్నాం'అని ఆర్పీఎఫ్‌ప్రతినిధి వెల్లడించారు.

## 128 యేళ్ల యోగా గురువు స్వామి శివానంద కన్నుమూత



**వారణాసి, మే 4:** ప్రముఖ యోగా గురువు, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి శివానంద (128) తుదిశ్వాస విడిచారు. వారణాసిలోని నివాసంలో ఆయన కన్నుమూసినట్లు సన్నిహితులు వెల్లడించారు. శివానంద మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి యోగా రంగానికి తీరని లోటుగా పేర్కొన్నారు. 1896 ఆగస్టు 8న అవిభాజ్య భారత్‌లోని సిల్హెట్ ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో ఉన్న జిల్లాలో నిరుపేద కుటుంబంలో స్వామి శివానంద జన్మించినట్లు వారి శిష్యులు వెల్లడించారు. ఆరేళ్ల వయసులోనే శివానంద తల్లిదండ్రులు మరణించారు. దీంతో ఆయన బెంగాల్‌లోని ఓ ఆశ్రమంలో పెరిగారు. గురు ఓంకారానంద గోస్వామి ఆయనను పెంచి పెద్ద చేయడమేగాక, యోగా వంటి ఆధ్యాత్మిక విషయాలను బోధించారు. ఈ క్రమంలోనే తన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేశారు. 50 ఏళ్లుగా పూరిలో 4,00, 600 కుష్టు రోగులకు సేవ చేశారు. అయితే యోగా రంగానికి చేసిన కృషికి గాను 2022లో శివానంద, అప్పటి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఆ సమయంలో తెల్లని ధోవతి, కుర్తా ధరించి కాళ్లకు చెప్పులు లేకుండా అత్యంత సామాన్యంగా వచ్చి పురస్కారాన్ని స్వీకరించారు. దీంతో అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించారు.



## ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను వాడం: పుతిన్

**మాస్కో, మే 4:** ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ఉపయోగించే అవసరం తలెత్తదని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించారు. ఆ పరిస్థితి ఏర్పడదని తాను ఆశిస్తున్నట్లు స్పష్టం చేశారు. రష్యా అధికారిక టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి తాత్కాలిక ముగింపు తీసుకురావడానికి రష్యా వద్ద బలం ఉందన్నారు. మరోవైపు రష్యా నిర్వహిస్తున్న 'విక్టరీడే' కవాతుకు హాజరయ్యే విదేశీ ప్రముఖుల ప్రాణాలకు తాను హామీ ఇవ్వలేనంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరిక జారీ చేశారు.

## తెరుచుకున్న బద్రీనాథ్ దేవాలయం

### ప్రధాని మోడీ పేరిట ఉత్తరాఖండ్ సిఎం మహాభిషేకం



**డెహ్రాడూన్, మే 4:** ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథుడి ఆలయ ద్వారాలు ఆరు నెలల తర్వాత తెరుచుకోగా, ప్రధాని నరేంద్ర మోదీ పేరిట సీఎం పుష్కర్ సింగ్ ధామి తొలి మహాభిషేక పూజను నిర్వహించారు. ఆ తర్వాత దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు. లక్ష్మీ దేవి, వినాయకుడు సహా ఆలయ ప్రాంగణంలోని అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆ సమయంలో ఆయనతోపాటు పలువురు పండితులు కూడా ఉన్నారు. కొన్ని నెలలపాటు ఉన్న కఠిన వాతావరణ పరిస్థితులు తగ్గడంతో ఆదివారం ఉదయం ఆరు గంటలకు భక్తుల జయ జయ ధ్వానాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మత పెద్దల సమక్షంలో బద్రీనాథ్ ఆలయ ప్రధాన ద్వారాలను అధికారులు తెరిచారు. ఆ సమయంలో భారత సైనికులు ప్రత్యేక సంగీతాన్ని ఆలపించారు. అంతకుముందు 15 టన్నుల రకరకాల అందమైన పుష్పాలతో ఆలయాన్ని ముస్తాబు చేశారు. దేశం నలుమూలలతోపాటు నేపాల్ నుంచి వచ్చిన వందలాది మంది భక్తులు బద్రీనాథుడిని దర్శించుకున్నారు. బద్రీనాథ్ ధామ్ తలుపులు తెరిచిన సందర్భంగా మానా, బామ్ని గ్రామానికి చెందిన మహిళలు ఆలయ ప్రాంగణంలో నృత్యం చేశారు. సీఎం పుష్కర్ సింగ్ ధామి బద్రీనాథ్‌లోని యాత్రికుల నుంచి ప్రయాణ ఏర్పాట్లపై అభిప్రాయాలను తీసుకున్నారు. సురక్షితమైన చార్‌ధామ్ యాత్ర, భక్తులకు సౌకర్యాల కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ఆలయ సమీపంలో జరుగుతున్న నిర్మాణ పనులను కూడా ఆయన పరిశీలించారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీసు సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. గోవింద్ ఘాట్ వద్ద అలకనంద నదిపై నిర్మాణంలో ఉన్న వంతెన నిర్మాణ పనుల గురించి ఆయన ఆరా తీశారు. జిల్లా మేజిస్ట్రేట్‌ను వంతెన నిర్మాణాన్ని నాణ్యతతో పూర్తి చేయాలని కోరారు. గతనెల 30న గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలు పులు తెరవడం వల్ల చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైంది. ఈనెల 2న, భక్తుల కోసం కేదార్‌నాథ్ ధామ్ తలుపులు తెరుచుకోగా, బుధవారం బద్రీనాథ్ ధామ్ తలుపులు భక్తుల కోసం తెరుచుకున్నాయి. దీంతో ఛార్‌ధామ్ యాత్ర సంపూర్ణంగా ప్రారంభమైనట్లైంది.



## రాంబన్‌జిల్లాలో లోయలోకి పడిన ఆర్మీ వాహనం ముగ్గురు సైనికులు మృతి

**శ్రీనగర్, మే 4:** జమ్ము కశ్మీర్‌లోని రాంబన్ జిల్లాలో సైనిక వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ఈ దుర్ఘటనలో వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన సైనికులను అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. ఆర్మీ వాహనం పడిన లోయ ఏకంగా 700 అడుగుల లోతు ఉండటం ప్రమాద తీవ్రతను తెలియజేస్తోంది. ప్రమాద స్థలిలో సైనికుల మృతదేహాలతో పాటు వారికి సంబంధించిన కొన్ని వస్తువులు కొన్ని పత్రాలు దొరికినట్లు సమాచారం. జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న సైనిక వాహన శ్రేణిలో ఆవాహనం ఒక భాగమని సైనిక వర్గాలు తెలిపాయి. బ్యాటరీ చష్మా ప్రాంతంలో వాహనం లోయలో పడింది. వెంటనే అక్కడకు చేరుకున్న సైన్యం, జమ్ముకశ్మీర్ పోలీసులు, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. కాన్వాయ్‌లో భాగమైన ఆర్మీ వాహన డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదం జరి గింది. వాహనంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. దురదృష్టవశాత్తు వారు ముగ్గురూ మరణించారు. పోలీసు బృందం, ఆర్మీ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు నిర్వహించాయి. మృతదేహాలను వెలికితీసి పైకి తీసుకురావడానికి చర్యలు చేపట్టాం. ఘటనాస్థలానికి వెళ్లగా అక్కడ ఒక నట్‌బోల్ట్ కనిపించింది.

అది బహుశా స్టీరింగ్ వీల్స్ నుంచి వచ్చి ఉండవచ్చు. కాబట్టి ఆ నట్‌బోల్ట్ కారణంగా డ్రైవర్ స్టీరింగ్ వీల్స్‌పై నియంత్రణ కోల్పోయాడని భావిస్తున్నాం. అదే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా తెలుస్తోంది. దర్యాప్తు తర్వాతే విషయాలు స్పష్టంగా తెలుస్తాయి అని రమ్బాన్ ఎస్ఎస్పీ కుల్బీర్ సింగ్ తెలిపారు.

# శివయ్యకు ధారా పాత్ర

**శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త:** సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం నుంచి డొల్లు కత్తెర ప్రారంభం కానున్నట్లు ఆలయాధికారి డి.బాపిరెడ్డి తెలిపారు. విశ్వసునామ సంవత్సరం వైశాఖ చిత్త శుద్ధి సప్తమి ఆదివారం రాత్రి 12.23 గంటలకు డొల్లు కత్తిర ప్రారంభం అయినట్లు వివరించారు. మండుటెసవిలో స్వామి వారికి ఉపశమనం కల్గించుటకు ఈ ఏర్పాట్లు చేసేటట్లు ఆది నుంచి వస్తుందని తెలిపారు.ఈ సంప్రదాయాన్ని అమలు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. ఈ మేరకు ఆలయ అర్చకులు, వేదపండితులతో చర్చించిన మీదట నిర్ధారణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వాయులింగేశ్వరుని మూల విరాట్టుకు పై భాగాన ధారా పాత్ర నెలకొల్పబడిందని వివరించారు. ఆలయంలోని వాయులింగేశ్వరుని మూల విరాట్టు మీద అలాగే ఆలయ ప్రధాన ద్వారం పక్కనే ఉన్న అష్టోత్తర లింగం ,పట్టణంలోని జెట్టిపాళెంలో వెలసిన చక్రేశ్వరస్వామి ఆలయంలోనూ, అలాగే అర్ధనారీశ్వరాలయంలో కూడా ఈ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఆదివారం రెండవ కాలాబిషేకం తరువాత స్వామి విగ్రహంపై ధారాపాత్రను ఏర్పాటు చేసారు. ఈ నెల 11 నుంచి నిజ కత్తెర ప్రారంభమౌతుందన్నారు. ఈ నిజ కత్తెర మే నెల 28 వరకు కొనసాగుతుందన్నారు. 28న రాత్రి 1.28గంలకు కత్తెర త్యాగం జరుగుతుందని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, వివరించారు. ఈ సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.


అష్టోత్తర లింగంపై ధారా పాత్ర ఏర్పాటు

**6 నుంచి శివయ్యకు చిన్న కొటాయ్ ఉత్సవం**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలు, సేవలు భిన్నంగా ఉంటాయి. ఈ నేపధ్యంలో ఈ నెల 6నుంచి స్వామి అమ్మవార్లకు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహించబడుతుందని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదివారం వివరించారు. ఆలయంలో స్వామి అమ్మవార్లతోపాటు అనుంబంధంగా ఉన్న పరివార దేవతలకు కూడా నిత్యం ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో పెద్దకొటాయ్ ఉత్సవాలను పది రోజుల పాటు నిర్వహిస్తారు. వేసవిలో స్వామి అమ్మవార్లకు వారం రోజుల పాటు చిన్న కొటాయ్ ఉత్సవం నిర్వహిస్తారు.ఈ ఏడాది విసువాశ్వ నామ సంవత్సరం చిన్న కొటాయ్ ఉత్సవం ఈ నెల 6 నుంచి 12 వరకు నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం ప్రతి రోజూ 5.30గంటలకు ఈ ఉత్సవం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా అలంకరించి గ్రామోత్సవంగా ఆలయ ఆవరణ లోని పొగడ చెట్టు కిందకు తీసుకువస్తారు.అక్కడ వట్టివేళ్ళతో పందిళ్ళు, పరదాలు ఏర్పాటు చేస్తారు. అక్కడ స్వామి అమ్మవార్లకు సేవలందించి అభిషేకాలు, అనంతరం మూడు ప్రదక్షిణలు జరిపి దీపారాధన, హారతులు అందించి ఆలయానికి చేర్చబడుతుందన్నారు.మే 5న గ్రామోత్సవం నిర్వహిస్తామని ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి వివరించారు.



## వేసవి సెలవులతో జనసంద్రంగా కాణిపాకం

### సర్వ దర్శనానికి నాలుగైదు గంటలు

**కాణిపాకం, మే 4 ప్రభాతవార్త:** వరుస సెలవుల కారణంగా సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిది ద్ధ వినాయక స్వామి అలయం భక్తుల రద్దీతో ఆదివారం భక్తజన సంద్రంగా మారింది సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈమేరకు శని, ఆదివారాలు వారంతపు రోజులు కావడంతో పాటు విద్యాసంస్థలకు వేసవి సెలవులు రావడం, ఆదివారం ప్రభుత్వ సెలవు రోజు రావడంతో కాణిపాకం ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం ఆలయ దర్శనానికి భారీగా తరలి రావడంతో ఉదయం నుండి ఆలయంలోని క్యూలైన్లన్ని భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు.దీనితో కాణిపాకం ఆలయం భక్తజన సంద్రంగా మారింది. రీద్దతో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిసి ్ధతి నెలకొంది. 100 రూపాయల శీఘ్ర దర్శనం, 150 రూపాయల అతిశీఘ్రదర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం క్యూకాంప్లెక్స్, క్యూలైన్లులో సుమారు మూడు గంటలకు పైగా వేచి వుండాల్సిన పరిస్థితి

# భగీరథ మహర్షికి ఘన నివాళి

**అనంతపురం న్యూటౌన్, మే 4 ప్రభాతవార్త:** భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ దగ్గర గల కేర్ క్యూర్ హాస్పిటల్ ఎదురుగా వున్న భగీరథ మహర్షి విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవ ప్రయత్నంతో చాలా పెద్ద సాధనను చేయొచ్చు అనేదానికి భగీరథ మహర్షి ఒక ఉదాహరణ అని అన్నారు. మన జిల్లాకు అది వర్తిస్తుందని, కరువు జిల్లా, తక్కువ వర్షంపడే ప్రాంతం అయినా కూడా ప్రభుత్వం నుంచి చేస్తున్న ప్రయత్నాలు ఉపాధి హామీ పథకం, జల్ శక్తి అభియాన్, లాంటి పథకాలను జిల్లాలో సజావుగా అమలు చేస్తున్నామన్నారు. అందరూ మంచినీరు, తాగనీటిపై జవాబుదారీగా ప్రవర్తించాలన్నారు.

**భగీరథ ప్రయత్నం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంపీ అంబికా లక్ష్మినారాయణ:** భగీరథ జయంతి సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా ఉన్న సగర ఆత్మీయ బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. భగీరథుడు ఎలాంటి ప్రయత్నాలు చేపట్టారు అనేది గుర్తుంచుకోవాలని, కరువు సీమలో నీటి కోసం తన శక్తి వంచన లేకుండా ధారపోసి భూమి లోపల నుంచి నీటిని తీసుకువచ్చి అపర భగీరథ ప్రయత్నం గురించి మనం మాట్లాడుకుంటామని,


భగీరథ వవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపి అంబిక లక్ష్మినారాయణ

ఎంత కష్టంతో కూడుకున్నదైనా సాధించేందుకు మొక్కవోని దీక్షతో ప్రపంచంలోనే మానవాళికి ఉపయోగపడేటువంటిది భగీరథ ప్రయత్నంగా మనం భావించాలన్నారు. అలాంటి నీటి వనరులను గుర్తించి బయటకు తీసుకువచ్చి మనందరికీ స్ఫూర్తిదాయకమైనటువంటి, కఠోరమైనటువంటి శక్తిని చూపించిన మహానుభావుడుగా భగీరథ మహర్షి మనందరి హృదయాలలో నిలిచిపోయారన్నారు. భగీరథ మహర్షి ప్రయత్నాలను ఎలా సఫలీకృతం చేసారో అలాంటి ప్రయత్నాలను రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నారని, భగీరథ ప్రయత్నంతో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి నీటి సదుపాయాన్ని రాష్ట్రానికి కల్పించే ఆలోచనతో పనిచేస్తున్నారన్నారు. భగీరథ మహర్షి ఆశీస్సులు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి, మనందరికీ ఉండాలని ఆశిస్తున్నామన్నారు.

రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు : అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాష్ట్రంలో సాగు తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథ ప్రయత్నం చేస్తున్నారన్నారు. భగీరథుడు కేవలం ఉప్పర కులస్తులకు మాత్రమే దైవం కాదని, ఏ పని తలపెట్టినా ఆయన పూర్తిగా నిలిచే దైవమని అన్నారు. భువి నుంచి దివికి గంగను తీసుకొచ్చేందుకు భగీరథుడు చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచే ఉంటుందన్నారు. లక్ష్యసాధనలో ఆయన తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు. విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్లో కష్టాల నుంచి గట్టెక్కించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం భగీరథ ప్రయత్నంలా ఉందని అన్నారు. భగీరథ మహర్షి స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, రంగమ్మ, గంగాద్రి, బీసీ హాస్టల్ వార్డెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, జిల్లా అధ్యక్షులు మారుతి ప్రసాద్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల సంఘాల నాయకులు, బీసీ హాస్టల్స్ వార్డెన్లు, జిల్లా కార్యాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మొదలైన ప్రపంచ సుందరీమణుల సందడి

### మిస్ బ్రెజిల్ జెస్సికా, మిస్ సౌత్ఆఫ్రికా జోయలైజ్ రాక

### మిస్ వరల్డ్ పోటీలకు ముస్తాబవుతున్న హైదరాబాద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 4:** హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల సందడి మొదలైంది. ఈ నెల 10న హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ అందగత్తెలు ఒక్కొక్కరుగా హైదరాబాద్‌కు చేరుకుం టున్నారు. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న మిస్ బ్రెజిల్ జెస్సికా స్కేన్డ్రియుజ్య్ పెడ్రోసో శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు ఆదివారం ఉదయం చేరుకున్నారు. శంషాబాద్‌కు చేరుకున్న మిస్ బ్రెజిల్ కు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు. కాగా, మిస్ వరల్డ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవేలిన్ మోర్లి, మిస్ కెనడా మిస్ ఎమ్మా దయన్నా క్యాథరీన్ మొర్రిసన్ లు ఇప్పటికే చేరుకున్నారు. కాగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు మిస్ సౌత్ ఆఫ్రికా జోయలైజ్ జన్సెన్ వాన్ రెన్స్ బర్గ్ ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఇప్పటివరకు కెనడా, బ్రెజిల్, సౌత్ ఆఫ్రికా కు చెందిన ప్రతినిధులు హైదరాబాద్ వచ్చారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మిస్ సౌత్ ఆఫ్రికాకు తెలంగాణ ప్రభుత్వ అధికారుల బృందం స్వాగతం పలికింది. ఈ మిస్ వరల్డ్ పోటీల కంటెస్టర్లు ఈ నెల 6 వ తేదీ నుండి




హైదరాబాద్‌కు మరింత మంది చేరుకుంటారు. మే 10 నుంచి 31 వరకు పోటీలు జరగనున్నాయి. మూడు వారాల పాటు 120 దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్‌లో సందడి చేయనున్నారు. ఈ పోటీలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. తొలిసారి హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నాయి. గచ్చిబౌలి స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. మే 31న ఫైనల్స్ ఉంటాయి. ఈ పోటీల్లో పాల్గొనే బ్యూటీలు మే 8లోపు హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో మహానగరం ప్రపంచ సుందరీమణుల పోటీలకు ముస్తాబవుతోంది. రహదారులు, కూడళ్లు, పర్యాటక కేంద్రాలు, ముఖ్యమైన భవాలను అందంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ నడుం బిగించింది. అందాల భామలు,అతిథులు తిరిగే రహదారులపై గుంతల్లేకుండా చూసుకోవడం, లేన్ మార్కింగ్, కాలిబాటలు, కూడళ్ల సుందరీకరణ, పచ్చదనం ఏర్పాట్లను యుద్ధప్రాతిపదిన పూర్తి చేయాలని కమిషనం ఆర్‌వి.కర్ణన్ ఆ దిశగా యంత్రాంగానికి ఆదేశాలు సైతం జారీ చేశారు. ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేవారు ఇప్పటికే నగరానికి చేరుకోవడం ప్రారంభించారు. పోటీదారులు, అతిథులు శంషాబాద్ విమానాశ్రయం నుంచి నగరంలోకి చేరుకునే అన్ని రోడ్లను బల్దియా చక్కదిద్దుతోంది. అటువైపు వెళ్లే రోడ్లు, చుట్టుపక్కల ప్రాంతాలను ముస్తాబు చేయాలని నిర్ణయం తీసుకుంది. రోజంతా పారిశుద్ధ్య నిర్వహణకు జోనల్, సర్కిళ్ల స్థాయిలో కమిటీలు వేసింది. 151 కి.మీ. రోడ్లను కేంద్ర కార్యాలయం మ్యాపింగ్ చేసి, పర్యవేక్షణకు ఉన్నతాధికారులను బాధ్యులుగా నియమించింది. ప్రపంచ సుందరి పోటీలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలను సైతం జీహెచ్ఎంసీ చేపట్టబోతోంది. నగరంలో ఉన్న 250 బస్టాపులపై ఫ్లెక్సీ బోర్డులు, పలు వారసత్వ కట్టడాలు, రహదారుల్లో రూ.1.8 కోట్లతో ఎల్ఈడీ విద్యుద్దీపాల ఏర్పాటు, సెల్ఫీ పాయింట్లు, ఇతరత్రా ఏర్పాట్లు పురోగతిలో ఉన్నాయి. పోటీదారులు, అతిథులు ఆ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో విహరించే అవకాశం ఉండటంతో రూ.1.89 కోట్లతో వంతెనలపై క్రాష్ బారియర్లు, రోడ్ల డివైడ్లు, కాలిబాటలకు రంగులు సైతం వేస్తున్నారు. యూటర్న్లు, రహదారులకు మరమ్మతులు, లేన్ మార్కింగ్ చేస్తున్నారు. చౌమహల్లా ప్యాలెస్, చార్మినార్, తదితర ప్రాంతాలనూ అతిథులు సందర్శిస్తారని అధికారులు చెబుతున్నారు. అక్కడా మరమ్మతులు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది.

**మిస్ వరల్డ్ బ్యూటీలపై టాలీవుడ్ కన్ను**

ప్రస్తుతం టాలీవుడ్ పాన్ వరల్డ్ సినిమాలు తీసే స్థాయికి ఎదిగింది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో జరగబోయే మిస్ వరల్డ్ పోటీలపై టాలీవుడ్ దర్శక నిర్మాతలు దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ పోటీల్లో తమ అందం, అభిన యంతో అలరించే అందగత్తెలతో సినిమా ఒప్పందాలు చేసుకోవడానికి వారు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. టైటిల్ గెలవని అందమైన ముద్దుగుమ్మలను సైతం తమ సినిమాల్లో నటింపజేసేందుకు మేకర్స్ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# బకాయిల చెల్లింపునకు రూ.6వేల కోట్లు విడుదల

### ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు

**శ్రీ సత్యసాయి జిల్లా , మే 4, ప్రభాతవార్త ప్రతినిధి:** విడతలవారీగా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు హామీ ఇచ్చినట్లు ఉత్తరాంధ్ర టీచర్ల ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం అయన ఎమ్మెల్సీగా మూడోసారి ఎన్నికవడంతో భగవాన్ సత్యసాయి బాబా దర్శనార్థం విచ్చేసి మహాసమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై తాను ఇప్పటికే ముఖ్యమంత్రితో పాటు విద్యా శాఖమంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారని, అందులో భాగంగానే మొదటి విడతలో బకాయిల చెల్లింపులకు రూ.6 వేలకోట్ల నిధులను విడుదలచేసి వారి సమస్యల పరిస్కా రంలో ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో రెండో విడత నిధులను విడుదల చేసి డిఏ బకాయిలతో పాటు ఈ ఎల్ సి తదితర గత ప్రభుత్వ హయాంలో ఉన్నబకాయిలను సైతం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్న ట్లు ఆయన తెలియజేశారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగస్తులు కోరుకుంటున్నట్లుగా ఐఆర్ తో పాటు పిఆర్సి కమిటీవేసి ఉత్తమమైన రీతిలో పిఆర్సి అందివ్వాలన్నారు. ప్రస్తుత వేసవికాలంలో 10వతరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడియల్ క్లాసులు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహిస్తున్నారని, ఇదిసరైనది కాదని వేసవిని దృష్టిలో ఉంచుకొని రోజుకు 6 గంటల సమయం క్లాసులు బోధిస్తే చాలన్నారు.గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన 117 జీవోను రద్దుచేసి తరగతిగదిలో 40 మందిమాత్రమే ఉండేలా చూడాలని అప్పర్ ప్రైమరీ పాఠశాలలో అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. వేసవికాలంలో క్లాసులు బోధించిన ఉపాధ్యాయులకు పనిచేసిన కాలానికి ఈయల్స్ మంజూరు చేయాలని, డీఎస్సీ రిక్రూట్మెంట్ నందు పరీక్షపేపరు జిల్లాల వారిగా కాకుండా రాష్ట్రమంతటా ఒకటే పరీక్ష పేపర్ ఉండేలా చూడాలన్నారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థ కొత్తపుంతలు తొక్కుతోందని, మెరుగైన విద్యా విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం వివిధ రకాల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. వీటిలో కూడ కొన్ని ఇబ్బందికర అంశాలు ఉన్నాయని వాటినిసరిచేసి మంచివిద్యను అందిస్తే ఉత్తమమైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. చాలాకాలం తర్వాత డిఎస్సీ నిర్వహిస్తున్నారని నిరుద్యోగులకు టెట్ లో ఉత్తీర్ణులు కావడానికి మరో అవకాశం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ దరఖాస్తులలో పర్సెంటేజీ విధానాన్ని రద్దుచేయాలని, ప్రస్తుతం బీఈడీ, డీఎడ్ పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు కూడా ప్రస్తుత డీఎస్సీలో అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రైమరీ మోడల్ పాఠశాలను నిర్వహించాలన్నారు. పదోన్నతులకు సంబంధించి ఉన్నత పాఠశాలలో గ్రేడ్ వన్ హెచ్ఎంలు నియమించాలని, స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్స్ గా పదోన్నతులు కల్పించాలని, సర్వీస్ రూల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని కేటగిరీల ఉపాధ్యాయులకు పదవి విరమణ వయసు 62 కు పెంచాలన్నారు. ఈహెచ్ఎస్ ద్వారా దేశంలో ఎక్కడికెళ్ళిన వైద్యం సేవలు పొందేటట్లు ఇన్సూరెన్స్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు శక్తివంచనలేకుండాకృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో వైయస్ఆర్టీఏ జిల్లా అధ్యక్షులు పివి .రమణారెడ్డి , అపుష్ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, పిఆర్టియు నాయకులు రామకృష్ణారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లాగౌరవాధ్యక్షులు రజనీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రామాంజనేయులు, రామకృష్ణారెడ్డి, నారాయణస్వామి, సోధామణి, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీ స్కాంపై యేడాదిన్నరగా సాగుతున్న ఎసిబి విచారణ

### ఇంకా పట్టుబడని ఇద్దరు అసలు నిందితులు

### రూ.2.10 కోట్లతో మొదలై రూ.700 కోట్లకు చేరిన కుంభకోణం

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో వెలుగు చూసిన గొర్రెల పంపిణీ స్కాంపై ఎసిబి విచారణ ఏడాదిన్నరగా సాగుతున్నా పెద్దగా పురోగతి లేదనే విమర్శలు వున్నాయి. ఈ గోల్‌మాల్‌లో అసలు నిందితులు కాంట్రాక్టర్ మొయినుద్దీన్ అలియాస్ మొయిద్ అతని కుమారుడు ఇక్రముద్దీన్ ఇప్పటి వరకు పట్టుబడలేదు. రూ.2.10 కోట్ల రూపాయల స్కాంగా మొదలైన ఈ కుంభకోణం 700 కోట్ల రూపాయలకు చేరడం ఎసిబి అధికారులనే ఆశ్చర్యప రిచింది. ఈ కేసులో 15 మంది నిందితులు అరెస్టయినా అసలైన వారు ఇద్దరు ఇంకా దొరక్క పోవడంతో విచారణ ముందుకు సాగడం లేదని ఎసిబి అధికారులు చెబుతున్నారు. ఈ కేసులో పెద్ద తలకాయలు వుండడం వల్లే విచారణ ముందుకు సాగడం లేదనే విమర్శ బలంగా వుంది.

పెద్దపెద్ద కుంభకోణాలు కూడా చిన్నస్థాయిలో జరిగే పొరపాట్ల వల్లే వెలుగు చూస్తాయనడానికి గొర్రెల పంపిణీ స్కాం ఒక ఉదాహరణగా చెప్పాలి. రాష్ట్రంలో 2023 నవంబర్‌లో వెలుగు చూసిన గొర్రెల నిధుల గోల్‌మాల్ కేసులో కేవలం రెండు కోట్ల పది లక్షల రూపాయల చెల్లింపుల వద్ద జరిగిన పేచీ మొత్తం గోల్ మాల్‌ను రట్టు చేసింది. ఎపిలోని కొందరు రైతుల వద్ద గొర్రెలు ఖరీదు చేసి వారికి రెండు కోట్ల పది లక్షల రూపాయలను ఎగ్గొట్టినందుకు నమోదైన చీటింగ్ కేసు ఆ తరువాత భారీ స్కాంగా మారి గచ్చిబౌలి పోలీసు స్టేషన్ నుంచి ఎసిబికి బదిలీ అయ్యింది. అప్పటి సర్కారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం వాస్తవంలో గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఎంతగానో ప్రయోజనకరంగా వుందని రైతుల నుంచి ప్రశంసలు వచ్చాయి. రాష్ట్రంలో మాంసం వినియోగం పె రగడంతో దానికి తగినట్లుగా గొర్రెలు, మేకల ఉత్పత్తి పెరగాలని భావించి అప్పటి సర్కారు ఈ పథకాన్ని ప్రవేశపెట్టినా అధికారులు, కొందరు నాయకుల చేతివాటం వల్ల ఏకంగా 700 వందల కోట్ల రూపాయల స్కాంగా మారింది. 2024 జనవరిలో రట్టయిన గొర్రెల పంపిణీ నిధుల స్వాహా కేసు అంతకు ముందే గచ్చిబౌలి, నాంపల్లి పోలీసు స్టేషన్‌లలో వేరు వేరుగా నమోదయ్యాయి. తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు ఈ పథకం ప్రవేశపెట్టగా ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వెళ్లి మేలు రకమైన గొర్రెలను కొని ఇక్కడి రైతులకు సబ్సిడీగా అందించాల్సి వుంది. ఈ క్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారులు ఎపి సహా పలు రాష్ట్రాలకు వెళ్లి మేలు రకమైన గొర్రెలను కొనుగోలు చేసి వాటిని వాహనాలలో తెలంగాణ కు తరలించి ఇక్కడి రైతులకు సబ్సిడీ రూపంలో అందించామని అప్పట్లో అధికారులు ప్రచారం చేసుకున్నారు. అయితే ఇక్కడే స్కాంకు తెరలేచిందని ఎసిబి అధి కారులు గుర్తించారు. గొర్రెల కొనుగోలు సమయంలో ఆయా రాష్ట్రాలకు చెందిన అధికారులతో ఇక్కడి పశు సంవర్ధక శాఖ అధికారులు మాట్లాడకుండా మధ్యవర్తు లు, దళారులతో మాట్లాడి వారిని గొర్రెల రిసైక్లింగ్‌కు ముందుగానే ఒప్పించి కొంత కమీషన్ ఇచ్చి, వారి ద్వారా తమకు నచ్చిన జీవాలను కొన్నారు. ఇందులో మేలు రకం జీవాలు ఎన్ని, సాధారణ రకం ఎన్ని అనేదానిపై లెక్కలు లేవని ఎసిబి అధికారుల విచారణలో తేలింది. దీని తరువాత వీటిని తెలంగాణలో తాము ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇచ్చి ఫోటోలు దిగిన తరువాత వాటిని మరో బృందం లబ్ధిదారులకు, ఆ తరువాత ఇంకో బృందం లబ్ధిదారులకు ఇలా పది అంత కు ఎక్కువ సంఖ్యలో లబ్ధిదారులకు ఇవ్వడం ద్వారా పశు సంవర్ధక శాఖ అధికారులు స్కాంకు పాల్పడినట్లు ఎసిబి అధికారులు తేల్చారు. ఈ క్రమంలో లబ్ధిదా రులకు కొంతమేర నగదు ఇచ్చి వారు ఎవరికీ చెప్పకుండా చూసినట్లు తేలింది. గొర్రెల కోసం గట్టిగా కోరిన కొందరు లబ్ధిదారులకు మాత్రమే గొర్రెలు, మేకలు ఇచ్చారని, నగదుకు సరే అన్నవారికి కొంత మేర డబ్బులు ఇచ్చేసి ఎవరు మాట్లాడకుండా చేయగలిగారని, ఈ క్రమంలోనే దళారులు, మధ్యవర్తులతో పశు సంవర్ధ క శాఖ అధికారులు కుమ్మక్కయ్యారని ఎసిబి గుర్తించింది. ఇందుకోసం సర్కారుకు ఇచ్చిన బిల్లులన్నీ నకిలీవని, వాహనాల నంబర్లు కూడా నకిలీవని ఎసిబి విచా రణలో తేలింది.ఈ పథకం కోసం సర్కారు అప్పట్లో నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చించగా ఇందులో 700 కోట్ల రూపాయలు దారి మళ్లినట్లు ఎ సిబి తేల్చింది. కొన్నిచోట్ల ముసలి జీవాలు, అనారోగ్యంతో వున్న జీవాలను లబ్ధిదారులకు అంటగట్టారని ఎసిబి గుర్తించింది. ఈ వ్యవహారమంతా అప్పట్లో గొర్రె లు, మేకల కొనుగోలుకు సంబంధించి సర్కారు ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా వున్న పశు సంవర్ధక శాఖ సిఈఓ సభావత్ రాంచందర్ నాయక్‌తో పాటు ఆ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ కుమార్‌లకు తెలిసే జరిగిందని ఎసిబి అధికారులు తేల్చారు. రైతులకు గొర్రెలు, మేకలు అందించకు ండానే సరఫరా చేసినట్లు, సర్కారుకు తప్పుడు లెక్కలు ఇచ్చి 700 కోట్ల రూపాయల సర్కారు నిధులకు దళారులు, మధ్యవర్తులు, దళారులు, కొందరు పశు స ంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఈ స్కాంలో నిధులను వీరిద్దరితో పాటు కాంట్రాక్టర్ మొయినుద్దీన్, అతని కుమారుడు ఇక్రముద్దీన్‌లు కాజేశారని ఎసిబి అధి కారులు భావిస్తున్నారు. ఈ కేసులో నిందితులుగా వున్న కల్యాణ్, రాంచందర్ సహా అప్పటి పశుసంవర్ధక శాఖ అధికారులు, దళారులు మొత్తం 15 మందిని ఎ సిబి అరెస్టు చేసింది. ఈ కేసులో పలువురు నాయకులను ఎసిబి అరెస్టు చేయనుందని వార్తలు వచ్చాయి. వారిని విచారించనున్నారని ప్రచారం జరిగినా అలా జరగలేదు. ఎసిబి విచారణలో ఇప్పటి వరకు ఎలాంటి ఆస్తులను జప్తు చేయలేదు, నిందితుల బ్యాంకు ఖాతాలను కొన్నింటిని జప్తు చేసినా వాటిలో పెద్దగా నగ దు లేదని సమాచారం. ఈ కేసులో అసలు నిందితులుగా చెబుతున్న మొయినుద్దీన్, ఇక్రముద్దీన్‌లు అరెస్టయితే కానీ విచారణ ముందుకు సాగేలా లేదు. మరో వై పు ఇదే కేసులో మనీలాండరింగ్ కోణంలో ఈడీ కూడా విచారణ చేబట్టి పలువురిని విచారించి వాంగ్మూలం తీసుకుంది. మొత్తం మీద గొర్రెల పంపిణీ స్కాంపై ఏడాదిన్నరగా సాగుతున్న విచారణలో పెద్దగా పురోగతి లేదనే విమర్శలు వున్నాయి. ఈ కేసులో పెద్ద తలకాయలు వుండడం వల్లే విచారణ సవ్యంగా సాగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

## క్షణికావేశంలో ప్రేమజంట ఆత్మహత్య

**రాజాపూర్, మే 4, ప్రభాతవార్త :** క్షణికావేశంలో ఓ ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నరేపల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. ఎస్సై శివానంద్ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎట్టి జంగయ్యకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కుమారుడు ఎట్టి శివప్రసాద్ (17) గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. వీరిద్దరికీ వయస్సు లేకపోవడంతో తల్లిదండ్రులు నచ్చజెప్పి, వచ్చే సంవత్సరం పెళ్లి చేస్తామని బుజ్జగించారు. ఆదివారం మధ్యాహ్నం ఏమైందో తెలియదు కానీ యువతీ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎట్టి శివప్ర సాద్ ఓ వ్యవసాయ పొలం పశువుల కొట్టంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## విరిగిపడిన టోల్‌గేట్.. నిలిచిపోయిన వాహనాలు

**కొండపాక, మే 4, ప్రభాతవార్త:** రాజీవ్ రహదారిపై దుద్దెడ శివారులోని టోల్‌గేట్ గాలివానకు విరిగిపోయి ట్రాఫిక్‌కు అంతరయం కలిగిన సంఘటన అదివారం చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని రాజీవ్ రహదారిపై ఉన్న టోల్‌గేట్ రాత్రి బలంగా వీచిన గాలివానకు టోల్ గేట్‌కు ఇరువైపు ఏర్పాటు చేసిన క్యాష్ కౌంటర్లపై వేసిన రేకులు, సిగ్నల్ బోర్డులు, ఈ ట్యాగ్ పరికరాలు విరిగి పడిపోయాయి. దాంతో వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్‌కు కొంత సేపు అంతరాయం ఏర్పడింది.



## 8 న జరిగే తలసేమియా రన్ విజయవంతం చేయాలి




**విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త**

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలిచేందుకు ఎన్‌టిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 8న విశాఖ బీచ్ రోడ్ లో జరిగే తలసేమియా రన్‌ను విజయవంతం చేయాలని వీఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ కోరారు. గురువారం సాయంత్రం 6 గంటలకు ఆర్ కె బీచ్ నుంచి జరిగే ఈ తలసేమియా రన్‌లో నగరవాసులు, స్వచంద సంస్థల ప్రతినిధులు, మహిళలు, క్రీడాకారులు, యువత పెద్ద ఎత్తున రిజిస్ట్రేషన్ చేసుకొని పాల్గొనాలని కోరారు.

## పాడేరులో భిన్న వాతావరణం



8..లో

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
26
వార్త



# భగీరథుని కఠోర శ్రమ..దీక్ష మరువలేనిది



### - గాజువాక దుర్గానగర్ లో భగీరథుని విగ్రహావిష్కరణ
### - ఘనంగా భగీరథ మహర్షి జయంతి
### - రాష్ట్ర వెనుకబడిన వర్గాల సంక్షేమం చేనేతజౌళిశాఖ మంత్రి ఎస్.సవిత

**గాజువాక, మే 4, ప్రభాతవార్త**

భగీరథ మహర్షి పరోపకారానికి, దీక్షకు, సహనానికి ప్రతిరూపం, ఎంత కష్టాన్నైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే మహా జ్ఞాని అని రాష్ట్ర వెనుక బడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. ఆదివారం జీవీఎంసీ 71వ వార్డు, గాజువాక దుర్గానగర్‌లో రాష్ట్రస్థాయి భగీరథ మహర్షి జయంతి మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భగీరథ మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా మంత్రి సవిత, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు , అధికారులతో కలిసి భగీరథుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సవిత పాల్గొని ప్రశాంగించారు. భగీరథుని వారసులుగా సగరులు ఎంతో పట్టుదల, శ్రమ, నిజాయితీతో ఉంటారని కొనియాడారు. భగీరథుని ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సంకల్ప బలంతో బీసీ వర్గాల్లోని సామాన్యులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భగీరథుని యొక్క ఆశయాలను కొనియాడారు. ముఖ్యమంత్రి బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో బీసీలు అధికంగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. బీసీలు అభివృద్ధి చెందడానికి చదువు యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఉప్పర కులాన్ని సగరుగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికి అభినందనీయమన్నారు. ఇటువంటి మహనీయులు కృషిగుర్తు చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలియజేశారు. రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఈ కార్యక్రమం ఇక్కడ జరగడం ఆనందంగా ఉందని అన్నారు. చరిత్రను తరతరాలకు అందించే ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. భగీరథుడు మానవాళికి చేసిన కృషిని అందరూ గుర్తుంచుకోవాలని, ఆయన వారసులుగా ఆ కృషిని ఎప్పటికీ మరవకూడదని సూచించారు. ఈ ప్రాంతంలో పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ భగీరథుని వారసులుగా ఒకప్పుడు ముందున్న సగరులు ప్రస్తుతం వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల అక్షరాస్యత యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వం బీసీలకు సుమారు 2000 కోట్ల రూపాయల రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, వెనుకబడిన తరగతుల కోసం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీసీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ .మల్లికార్జున మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీల కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధికి, ఉత్పాదకత పెంపునకు ఖిఆదరణ 3ఖి పేరుతో 18 రకాల వృత్తుల వారికి పనిముట్లు అందించే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులు బీసీ కార్పొరేషన్‌ను సంప్రదించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, భగీరథుని కఠోర శ్రమ, కష్టపడే తత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. జిల్లాలో 60 కోట్ల రూపాయల అంచనాలతో 2500 యూనిట్లు మంజూరు చేయనున్నారని, ఇప్పటికే 400 యూనిట్లు గుర్తించామని తెలిపారు. పేదలకు మెరుగైన జీవనం అందించేందుకు ఖిబంగారు కుటుంబంఖి వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నంలో 73 వేల బంగారు కుటుంబాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, స్థానిక కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, రాజాన రామారావు, పల్లా శ్రీనివాస్, వార్డు సభ్యులు బీసీ సంఘం నాయకులు, ప్రజలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఉచితానికి తూట్లు..

### - అనకాపల్లిలో ఇసుక మాఫియా?
### - ఉచితంకు వక్రభాష్యం చెబుతున్న కూటమి నాయకులు



**అనకాపల్లి, మే 4, ప్రభాతవార్త**

అనకాపల్లిలో ఇసుక మాఫియా చెలరేగిపోతుంది. నిరుపేద, మద్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని పేదలు ఎంత వినియోగించుకుంటున్నారో తెలియదు కానీ కొందరు కూటమి నాయకులు బ్రహ్మాండంగా వాడేసుకుంటున్నారు. నాటు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లపై ఇసుక ను నదిలో నుంచి తీసుకువెళ్లి రాశులుగా పోసి సొమ్ము చేసుకుంటున్నారు. షరా మామూలుగా రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వెళ్లిపోతున్నారు. మండలంలోని తగరంపూడి గ్రామాన్ని ఉదాహరణకు తీసుకుంటే ఏకంగా ఇక్కడ వేలం పాటలు జరుగుతున్నాయి. ఇసుక మాఫియా శారదానది పరివాహక ప్రాంతాన్ని నాశనం చేస్తుంది. నాయకులు కాసుల కోసం పడుతున్న కక్కుర్తి కి రెవెన్యూ అధికారులు వత్తాసు పలకడం దారుణం. కూటమి నాయకుడు ఒకరు ఏడాదికి పది లక్షల రూపాయలకు వేలం పాటలో అదే గ్రామానికి చెందిన నాయుడు అనే వ్యక్తి దక్కించుకొని దొరికినకాడికి తవ్వేసుకొని అమ్మేసుకొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యవసాయ భూములకు సాగునీరు అందించే గ్రోయన్లు వద్ద కూడా ఇసుక తవ్వకాలు యధేచ్చగా జరిగిపోయాయి. ఈ గ్రామంలోనే కాదు శారదానది పరివాహక ప్రాంతం అంతా ఇదే దందా నడుస్తుంది. అసలు ఉచిత ఇసుక పథకం కేవలం కూటమి పార్టీల నాయకుల కోసమే అమలు చేస్తున్నారని విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. మరోవైపు ఉచిత ఇసుక పథకం దుర్వినియోగం అవుతోందని కూటమి నాయకులు కూడా చెబుతున్నారు. కొంతమంది కోసమే అన్నట్టుగా ఉన్న ఈ పథకాన్ని ఎత్తివేయాలని, లేదా అధికారుల పర్యవేక్షణలో అర్హులకు మాత్రమే అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు కోరుతుండడం విశేషం.

## జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

### - విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు
### - జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాల లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 మే 05 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. నగరంలో పారిశుద్ధం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు మే 05 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ తెలియచేశారు.

## బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుందరపు

**అనకాపల్లి, మే 4, ప్రభాతవార్త**



అనకాపల్లి టూ అచ్యుతాపురం రోడ్డులో మునగపాక పెద్ద మదుం దగ్గర నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనులను శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదివారం పరిశీలించారు. బ్రిడ్జి కాంక్రీట్ వాల్ పనులను పరిశీలించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ ఉన్న ఇంజనీర్లుకు సూచిం చడం జరిగింది. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆయన వెంట కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, దాడి ముసలి నాయుడు, మొల్లేటి సత్యనారాయణ, మొల్లేటి ఆనంద్, ఆడారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేస్తున్నాయి....అకాల వర్షాలు

### - ఏపీలో పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్

**విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త**

మండు వేసవిలో అకాల వర్షాలు ఠారెత్తిస్తున్నాయి. ఒకవైపు ఎండలు, మరోవైపు వర్షాలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పాడేరు జిల్లాలో మరీ దారుణం. ఉదయం మంచు కురుస్తుంది. మధ్యాహ్నం వరకూ ఎండ, సాయంత్రం వర్షాలు పడుతుండడం విశేషం. కాగా రాగల రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురియనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రెడ్, ఆరెంజ్ జోన్లను ప్రకటించింది. రెడ్ అలెర్ట్ ప్రకటించిన జిల్లాలు ఇవే. ప్రకాశం, కృష్ణా, బాపట్ల, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు, వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని తెలిపారు. గంటకు 6085 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ఆరెంజ్ అలెర్ట్ గా కొన్ని జిల్లాలను ప్రకటించారు. అల్లూరి, విజయనగరం, అనకాపల్లి, విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. హోర్డింగ్స్, చెట్ల కింద, శిథిలావస్థ లో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదని సూచించారు.



# జీఓ నంబర్ 3కు ప్రత్యామ్నాయం చూపాలంటూ ప్రభుత్వానికి వినతి

- జనసేన,టిడిపి,బిజెపి ప్రతినిధులు ప్రభుత్వానికి వినతులు
- జనసేన పార్టీ పాడేరు అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలత

**పాడేరు,మే4, ప్రభాతవార్త**



జివో నెంబర్ 3కు ప్రత్యామ్నాయం చూపాలని కూటమి ప్రభుత్వాన్ని జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య,అరకు జనసేన ఇంచార్జ్ శెట్టి.చిరంజీవి,పాడేరు మాజీ ఈశ్వరి,అరకు ఇంచార్జ్, ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొర,జి.సిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, బీజేపీ పార్టీ గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు కూటమి నాయకులంతా జివో నెంబర్ 3కు ప్రత్యామ్నాయ జీఓ తీసుకు రావాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలతో వినతి రూపంలో ఇచ్చారని ఎవరు ఆందోళన చెందవద్దని జనసేన పార్టీ పాడేరు అధికార ప్రతినిధి బొంకులదివ్యలత పేర్కొన్నారు. గిరిజన యువతకి తీవ్ర అన్యాయం చేసిన ఘనత గత వైకాపా ప్రభుత్వాని దేనని మండిపడ్డారు. జివో నెంబర్ 3 పై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జివో నెంబర్3 ను సుప్రీం కోర్టు కొట్టి వేసిందని దీన్ని సవాల్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పిటిషన్ కూడావేయకపోవడంతో గిరిజన నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగిందనీ బొంకుల దివ్యాలత ఆరోపించారు. తెలిపారు.జివో నెంబర్ 3ను పునరుద్దరించాలని కోర్టులో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించి సాధించుకోవాలని లేదా ఆంధ్రప్రదేశ్ చట్టం చేసి తీర్మానం చేసి కేంద్రానికి పంపించి పునరుద్దరించుకోవాలని తెలిసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వైసిపి వ్యవహరించడంతో గిరిజనులకు అన్యాయం జరిగిందని ఆమె అన్నారు. జివో నెంబర్ 3 తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని ఆ విషయం మరువకూడదన్నారు. జివో నెంబర్ 3 ఇచ్చాక అనేక సార్లు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ఘనత చంద్రబాబు దన్నారు. వైకాపా ప్రభుత్వం యువతకి ఉద్యోగ్య అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకపోగా జివో నెంబర్ 3 పోతున్న అధికారంలో ఉండీ కూడా రివ్యూ పిటిషన్ వెయ్యకుండా గిరిజన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద బురద జల్లే విధంగా ప్రయత్నం చేస్తున్నారని దివ్యలత అన్నారు.అప్పటి వైసిపి ప్రజా ప్రతినిధులుగా గిరిజన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంటే నోరు మెదపకుండా చోద్యం చూశారన్నారని దివ్యలత ఆరోపించారు. ఇప్పుడు జివో నెంబర్ 3పై ఉద్యమాలు, పోరాటలంటూ చేస్తున్న హడావిడి చూస్తే గిరిజన నిరుద్యోగ యువతకు, గిరిజన ప్రజలను మభ్యపెట్టి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు. ఇప్పటికైన వైసిపి కి చిత్తశుద్ధి ఉంటే మీకు నిజంగానే గిరిజన ప్రాంత ప్రజల మీద అపారమైన ప్రేమ అభిమానాలు ఉంటే అసెంబ్లీ కి వెళ్లి జి ఓ 3 పై వాదించాలని ఆమె డిమాండ్ చేశారు.

## మోతుగూడెం పంచాయితి పరిదిలో దోమలమందు పిచికారి

**మోతుగూడెం, మే 4, ప్రభాతవార్త**



నివారణా చర్యలపై డాక్టర్ పగ్న సూచనలు సలహాలు! మోతుగూడెం గిరిజన కాలనీ మరియు పొల్లూరు గ్రామంలో సోమవారం నాడు ఐఆర్ఎస్ (ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేయింగ్) కార్యక్రమం చేపడుతున్నట్లు డాక్టర్ ప్రగ్న తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి కీలక వ్యాధుల నివారణకు ఇది చాలా కీలకమని , పూర్వంలో కొన్ని ఇండ్లలో నిరాకరణ చూపడం జరిగింది. కానీ మలేరియా ఒక బాధాకరమైన, ప్రాణాంతక వ్యాధి. దీని నుండి రక్షణకు ఇంట్లో దోమల నివాసాలను తొలగించటానికి స్ప్రేయింగ్ తప్పనిసరి అన్నారు ఐ ఆర్ ఎస్ స్ప్రేయింగ్ ఇల్లల్లో చేయించుకోవటం వలన కలిగే ప్రయో జనాలు గురించి మోతుగూడెం పి హె చ్ సి వైద్యాధికారిణీ మాట్లాడుతు మలేరియా వ్యాధి వ్యాప్తిని తగ్గిస్తుందని ఇంట్లో దాగి ఉన్న దోమలను అణిచేస్తుందని చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు వంటి ప్రమాదానికి లోనయ్యే వ్యక్తులకు రక్షణ కల్పిస్తుంది.కొన్ని నెలల పాటు దోమల నివారణ చేస్తుందని .ప్రతి కుటుంబం చేయవలసిన సూచనలు: స్ప్రేయింగ్ రోజు ఇంట్లో ఉండే పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు బయటకి వెళ్లాలి. ఆహార పదార్థాలు, నీటి పాత్రలు మూతపెట్టాలి లేదా కప్పాలి స్ప్రేయింగ్ జరిగే గది 23 గంటల పాటు మూసివేయాలని తెలిపారు. ఇంట్లోని గోడలు, గడియారాలు, దుప్పట్లు తాకకుండా ఉండాలి – స్ప్రే చేయబడిన గోడలు పనిచేయేలా ఉంచాలి. స్ప్రేయింగ్ అనంతరం ఇంటిని శుభ్రం చేయవద్దు – స్ప్రే ప్రభావం ఉండేందుకు గోడలను వదిలేయాలి మీ ఇంట్లో స్ప్రేయింగ్ చేయనివ్వడం ద్వారా మీరు మరియు మీ కుటుంబం ఆరోగ్యంగా ఉండగలరన్నారు. ఇది ప్రభుత్వం అందించే ఉచిత సేవ. అందరూ సహకరించి, మలేరియాను నిర్మూలించేందుకు ముందుకు రావాలని కోరారు.


## గ్రంథాలయంలో నీతి కథలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



చిన్నదొడ్డిగళ్ళు గ్రంథాలయంలో విద్యార్థులకు నీతి కథలు వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు పురస్కరించుకొని నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖ గ్రంథాలయంలో ఆదివారము గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నీతి కథలు పుస్తకాలు చదివించటం కథలు చూడకుండా చెప్పటం నిర్వహించారు. విద్యార్థులకు పంచతంత్రం కథలు నేర్పించారు నీతి కథలు తెలుసుకోవడం వల్ల పెద్దలు గురువులను తల్లిదండ్రులను ఎలా గౌరవించాలి ఎదుటివారి పట్ల ఎలా మసలు కోవాలో తెలుస్తుందన్నారు. ఇందుకు పంచతంత్ర కథలు ఎంతగానో దోహదపడతాయని జనార్ధన్ వివరించారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వి. రమణమ్మ వివిధ పాఠశాలలకు చెందిన 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు.





## వికసించిన బ్రహ్మకమలం పువ్వులు

**పాడేరు,మే4, ప్రభాతవార్త**

పాడేరు జిల్లా పౌర సంబంధాల అధికారి గోవిందరాజులు నివాసంలో ఆదివారం రాత్రి బ్రహ్మ కమలం పూసింది.ఒక బ్రహ్మ కమలం మొక్కకు పొడవుగా ఉన్న కాడకు బ్రహ్మకమలం పువ్వులు వికసించాయి.తెల్లటి రంగులో పెద్ద బ్రహ్మ కమలం ఎంతో అందంగా కనిపిస్తూ ఆకర్షణీయంగా ఉంది.రాత్రికి రాత్రి బ్రహ్మకమలం పువ్వు వికశించడంతో చూపరులకు ఆకర్షణీయంగా ఉంది.

## పాడేరులో భిన్న వాతావరణం

**పాడేరు,మే 4, ప్రభాతవార్త**

ఆదివారం మధ్యాహ్నం పాడేరు పట్టణంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.దీంతో రహదారులు,కాల్వలు,పొంగి ప్రవహించాయి. పాడేరులో ఉదయం మంచు,మధ్యాహ్నం ఎండలు,సాయంత్రం వర్షం పడుతూ భిన్నవాతావరణం గా మారుతుంది.దీంతో ఎండ కాలంలో కూడా పాడేరులో చలికాలం వాతావరణం కనిపిస్తుంది.



## అంగరంగ వైభవంగా మోదకొండమ్మ తల్లి అమ్మవారి జాతర ప్రారంభం

**హుకుంపేట,మే 4, ప్రభాతవార్త**



మన్యం వాసుల దైవం శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర మహోత్సవములు హుకుంపేటలో ఆదివారం నుండి ప్రారంభమైంది.మూడు రోజులపాటు జరగనున్న శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై నా అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం, అమ్మవారి ఘట్టాలను మోసి శతకం పట్టు వద్ద చేర్చి ప్రత్యేక పూజలు చేస్తూ, ప్రాంత ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. స్థానిక అమ్మవారి ఆలయం నుండి ఘటాలు ఊరేగింపు బ్యాండ్ మేళాలతో దింస నృత్యాలతో అతి వైభవంగా శతకం పట్టు వద్ద ప్రతిష్టించారు.మూడు రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలలో అనేక సాంస్కృతి కార్యక్రమాలతో పాటు జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలను ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. జాతర సమయంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరకు ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తిరి రవిప్రసాద్ , వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ హుకుంపేట మండల అధ్యక్షుడు పాంగి అనిల్ గారు, హుకుంపేట సర్పంచ్ సమీడా వెంకట పూర్ణిమ , అరకు అసెంబ్లీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం ఇంచార్జీ కాపు మాధవరావు ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి గిరిజ ప్రియదర్శిని అకాల మృతి

**జగదాంబ, మే 4, ప్రభాతవార్త**



తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న మాటూరి గిరిజ ప్రియదర్శిని(54) ఆదివారం హైదరాబాద్ లో అకాల మరణం చెందారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమె వివిధ కోర్టుల్లో జిల్లా జడ్జిగా కూడా పని చేసారు. ఈ సంధర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్ట్ సమీపంలోగల బి ఎ కే ఛాంబర్స్ లో ఆమె సంతాప సభను నిర్వహించారు. సభధ్యక్షత వహించిన ఎపి రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ బైపా అరుణ్ కుమార్ ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆమె కుటుంబానికి సంతాపం తెలియజేసారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలలో హైకోర్ట్ లో రాజ్యాంగ బద్ధంగా తీర్పులను ఇవ్వడం గొప్ప విషయం అని కొనియాడారు. ఆమె మరింత అత్యున్నత స్థానానికి ఎదుగుతారని ఆశించామని కానీ ఆమె అకాల మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు వాగుపల్లి చిన్నారావు, డా. టి. బోసు బాబు, పాకా సత్యనారాయణ, లాయర్స్ ఫోరమ్ ఫర్ జస్టిస్ గుడిపల్లి సుబ్బారావు, నిమ్మకాయల ఈశ్వర్ రావు, సి. రవి, పడమట సురేష్, కోమల కిరణ్ తదితరులు పాల్గొని స్వర్గీయ గిరిజ ప్రియదర్శిని కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

## ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్‌గా డాక్టర్. వాసవి నియామకం

**చింతపల్లి, మే 4.ప్రభాతవార్త**



చింతపల్లి ఏరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్‌గా ఎస్ వాసవిని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు నియమించారు. ఏరియా ఆసుపత్రిలో మూడు గైనకాలజిస్ట్ పోస్టుల్లో ఒకరు మాత్రమే ఉన్నారు. ఆమె ప్రస్తుతం ప్రసూతి సెలవులు ఉన్నారు. మరో రెండు గైనకాలజిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ అందుబాటులో లేకపోవడం వల్ల మైదాన ప్రాంతాల నుంచి రెండు రోజులకు ఒక గైనకాలజిస్ట్ డిప్యూటేషన్ పై ఇక్కడకు వచ్చి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. తాజా నియామకాల్లో ఏరియా ఆసుపత్రిలో ఖాళీగానున్న గైనికాలజిస్ట్ భర్తీ చేస్తూ వాసవిని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె శనివారం విధుల్లో చేరారు ఆమె మూడేళ్ల పాటు గాయత్రి మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పనిచేయాలని సంకల్పంతో చింతపల్లి ఏ హెచ్ సి ని తాను ఇష్టపడి కోరుకున్నానని గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుకు మురళీధర్ సత్కారం

**కశింకోట, మే 4, ప్రభాతవార్త**



విశాఖ మహానగర పాలక సంస్థ మేయర్ గా బాధ్యతలు చేపట్టిన పీలా శ్రీనివాసరావు ను మండల టీడీపి అధ్యక్షుడు కాయల మురళీధర్ ఆధ్వర్యంలో ఆదివారం పీలా స్వగృహంలో పీలాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసిన వాళ్లకు గుర్తింపు ఉంటుందని, ఏ సమస్య తనకు ఫోనే చేస్తే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.మేయర్ ను కలిసి సత్కరించిన వారిలో ద్వారపురెడ్డి సత్తిబాబు, పక్కుర్తి సంతోష్, ఏరం శెట్టి రవి, అనాల తాతీయులు నాయుడు,నానాజీ తదితరులు ఉన్నారు.

## నూతనంగా విద్యుత్ స్తంబాలు ఏర్పాటుతో సరఫరా పునరుద్ధరణ

**రాజవొమ్మంగి, మే 4, ప్రభాతవార్త**



ఈదురు గాలులుతో కూడిన భారీ వర్షానికి జడ్డంగి పంచాయితీ రేవటి పాలెం గ్రామం వద్ద రెండు విద్యుత్ స్తంబాలు పడిపోయి ఒక స్తంభం ఒరిగిపోయిన విషయం తెలిసిందే. దీనివల్ల రంపచోడవరం నుండి రాజవొమ్మంగి మండల కేంద్రానికి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఆదివారం అడ్డతీగల డి. ఇ. ఇ దివాకర్ , ఇంచార్జి ఏ. ఇ. కె. అబ్బాయిదొర పర్యవేక్షణలో మూడు విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్దరణ చేశారు. విద్యుత్ సమస్యలు. ఏర్పడినప్పుడు విద్యుత్ సిబ్బందికి తెలుపాలని ఎవరూ విద్యుత్ వైర్లను తాకవద్దని. డిఈఈ సూచిస్తున్నారు. వర్షం కురుస్తున్నప్పుడు విద్యుత్ స్తంబాలను తాకరాదన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఇ. ఇ. దివాకర్, ఇన్ చార్జి ఏ. ఇ. కె. అబ్బాయిదొర, సిబ్బంది అప్పన్నదొర, వరప్రసాద్, శ్రీనివాస్ దొర, ప్రకాష్ దొర, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## బిఎస్ ఎన్ఎల్ సేవలు అందని ద్రాక్ష

- మూడేళ్లుగా నిర్లక్ష్యం వహిస్తున్న బిఎస్ఎన్ఎల్ అధికారులు

**చింతపల్లి మే 4 ప్రభాతవార్త**



మండలంలోని కొమ్మంగి గ్రామపంచాయతీలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఉన్నప్పటికీ సేవలు మాత్రం అందని ద్రాక్షగా ఉన్నాయి. కొమ్మంగి గ్రామంలోగత మూడు సంవత్సరాలు క్రితం బిఎస్ఎన్ఎల్ టవర్ ని ఏర్పాటు చేశారు. ఏర్పాటు ప్రారంభం నుంచి సేవలు అందుబాటులో లేక గ్రామ సచివాలయంలో చేయవలసిన ముఖ్యమైన పనులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ముళ్ళుమెట్ట గ్రామానికి వెళ్లి ముఖ్యమైన పనులను చేయించుకోవలసిన పరిస్థితి నెలకొంది. పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ బిఎస్ఎన్ఎల్ అధికారులు ఎవరు స్పందించిన దాఖలాలు లేవు. గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఎన్ని విన్నపాలు చేసిన అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటారని గ్రామంలో సెల్ టవర్ ఉన్నా లేకున్నా ఒకే విధంగా ఉందని గ్రామస్తుడు చల్లంగి సురేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ్ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్ ను ఆదరించాలని ప్రకటనలు గుప్పిస్తున్నప్పటికీ బిఎస్ఎన్ఎల్ సేవలు మాత్రం అందరిని ద్రాక్షగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ అధికారులు తక్షణమే స్పందించి కొమ్మంగి గ్రామంలో సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## గ్రంధాలయంలో కప్పగంతుల పోటీలు

**డుంబ్రిగుడ రూరల్, మే 4, ప్రభాతవార్త**




మండలంలోని శాఖ గ్రంథాలయంలో వార్షికోత్సవాల సందర్భంగా శాఖ గ్రంథాలయ అధికారిణి శెట్టి సునీత ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు రన్నింగ్ పోటీలను ఆదివారం కప్ప గంతుల పోటీలను నిర్వహించి క్రీడలతోనే ఉల్లాసం కలిగిస్తుందని చిన్నారులకు అవగాహన కల్పించారు. శాఖ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు రోజు చదవడం వల్ల విజ్ఞాన పరికిణానం పెరుగుతుందని వివిధ పోటీల పరీక్షల్లో ఎంతో దోహదపడుతుందని ఆమె కొనియాడారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించాల్సిందే..!

- మండల టిడిపి కార్యదర్శి బంటు లక్ష్మణ్

**కొయ్యూరు, మే 4, ప్రభాతవార్త**



పార్టీపై, పార్టీ అధిష్టానం పై గౌరవం ఉన్న ప్రతి ఒక్కరూ అధిష్టానం నియమించిన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిని గౌరవించాల్సిందేనని టిడిపి మండల కార్యదర్శి బంటు లక్ష్మణ్ సంచలన వ్యాఖ్య చేశారు. శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అందరూ నేతలు గౌరవించదగిన వారేనని, అటువంటి వారంతా పార్టీ నిర్ణయించిన నియోజకవర్గ ఇన్చార్జిని గౌరవించాల్సిందేనని అన్నారు. ఎవరికివారు తామే భవిష్యత్తులో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జినంటూ ఇప్పటినుండే కార్యకర్తలను లేనిపోని ప్రలోభాలకు గురి చేస్తూ గ్రూపులు తయారు చేయడం వలన పార్టీ మనుగడ ప్రమాదమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పాడేరు నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని ప్రోటోకాల్ ప్రకారం గౌరవించాల్సిన బాధ్యత పార్టీలో అందరిపై ఉందని ఆయన హితవు పలికారు.

## ఘనంగా ప్రారంభమైన భరతనాట్యం

- కూచిపూడి నాట్య శిక్షణ తరగతులు

**పాడేరు, మే 4, ప్రభాతవార్త**



శ్రీ నృత్యాంజలి అకాడమీ హైదరాబాద్ కేంద్ర ఆధార్యంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో భరత నాట్యం, కూచిపూడి నాట్య శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీ చైతన్య ప్రభు ఆధ్వర్యంలో గిరి కైలాస క్షేత్రం పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సామే తశ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవాలయంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో ఆదివారం ఈ శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభం అయ్యాయి. వారానికి రెండు రోజులు ప్రత్యేకంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. ఈ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ఆలయ ధర్మక ర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పలసీతారా మశాస్త్రి, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఆధ్యాత్మిక మహిళ సేవా బృంద సభ్యులు, కూచిపూడి, భరతనాట్యకారిణి మయూరి,కె.సత్యవతి, రుబ్బి నిర్మల,జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## భక్తులకు అన్న ప్రసాదం

**పాడేరు,మే4, ప్రభాతవార్త**




ఆదివారం పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయకమిటే ఆద్వర్యంలో ఉచిత అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు నాయుడు పర్యవేక్షణలో ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో జరిగింది.

# మళ్లీ జగన్ పాలన కోసం ప్రజలు ఎదురుచూపులు

### - వివాహా వార్షికోత్సవంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్లు

**విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త**

అధికారం కోసం అమలు కానీ హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని 41 వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్లు అన్నారు. వారి వార్షికోత్సవ సందర్భంగా 41వ వార్డు వైఎస్ఆర్సిపి కుటుంబంతో సమావేశం నిర్వహించారు. ముందుగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. కేక్ కటింగ్ చేసి, క్రీస్తు ప్రార్ధనలతో ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల ప్రభుత్వం అంటే వైసిపి మాత్రమేనని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో పేదల ఎంతో సంతోషంగా ఉండేవారన్నారు. ఇప్పుడు సంక్షేమం అందక, తిరిగి ప్రజల నుండే దోపిడీ చేసే రాజ్యం వచ్చిందని ఆరోపించారు. ప్రజలు మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సుపరి పాలన కోరుకుంటున్నారని వెల్లడించారు. దక్షిణ నియోజకవర్గంలో




ఎమ్మెల్యే కనీసం ప్రజల సమస్యల కానీ, అభివృద్ధి కానీ పట్టని వ్యక్తిని గెలిపించుకున్నామన్నారు. గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్ నిరంతరం ప్రజలతో ఉండి, ప్రజా దర్బార్ల ద్వారా సమస్యలు పరిష్కరించే వారిని అన్నారు. ఇప్పటికీ తన సొంత నిధులతో విద్యా వైద్యం కోసం పేద ప్రజలకు నిత్యం సేవ చేసే ఒకే ఒక్క నాయకుడు వాసుపల్లిని అధికారం నుండి దూరం చేసుకోవడం దురదృష్టకరమన్నారు. 41వ వార్డు జ్ఞానాపురంలో కూటమినేతల దందాలకు మాత్రమే పరిమితం అయ్యారని ఆరోపించారు. అనారోగ్య పరిస్థితి కారణంగా ప్రజలతో కొంతగ్యాప్ ఏర్పడిందని, మళ్లీ శుభ సందర్భంలో ప్రజలతో మమేకమై, ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. ఈ సారి వచ్చే ఎన్నికలలో మంచి చేసే వారిని గెలిపించుకుందామని కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్ లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు వైసీపీ శ్రేణులు వేలంగిని రావు, లక్కోజి కుమార్ సునీల్, మధు, రాజు, మురళి పాల్గొన్నారు

## గూడుపమ్మ క్షేత్రంలో భక్తుల సందడి

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి ఆలయం ఆదివారం భక్తుల తాకిడితో కళకళలాడింది. అనేక గ్రామాల నుంచి భక్తులు రేబాక శ్రీ గూడుపమ్మ తల్లి క్షేత్రానికి వచ్చారు. భక్తుల గోత్ర నామాలతో ఆలయంలో పూజలు చేశారు. మహిళలు పసుపు, కుంకుమలు, పసుపు కొమ్ములతో అమ్మవారికి పూజలు చేశారు. సాయంత్రం వరకూ వాతావరణం ఆహ్లాదకరంగా వుండడంతో పిల్లల నుంచి పెద్దల వరకూ సందడి చేశారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ మేరకు గూడుపమ్మ తల్లి క్షేత్రం లో ఆలయ గర్భగుడికి టేకు డోర్స్ అందజేసిన ఎలమంచిలికి చెందిన త్రిపురాల రాము దంపతులను ఆదివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు , త్రిపురాల రాముదంపతులకు అమ్మవారి చిత్రపటాన్ని శేష వస్త్రాన్ని బహుకరించారు. ఆలయంలో వారి పేరిట ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం చేశారు. ఎన్నో విశిష్టతలకు నిలయమైన గూడుపమ్మ తల్లి క్షేత్రాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతమని రాము అభిప్రాయపడ్డారు.





## ప్రపంచ వక్తల దినోత్సవంగా మే 12 సన్ మూర్తి జన్మదినం

**విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త**

విశాఖకు చెందిన ప్రముఖ వక్త, సామాజిక విశ్లేషకులు, రచయిత, దర్శకులు అయిన సన్ మూర్తి జన్మదినం సందర్భంగా మే 12 ను 2025 సంవత్సరం నుంచి ప్రతియేటా ప్రపంచ వక్తల దినోత్సవం గా ప్రకటిస్తున్నట్టు తెలియజేశారు. 2025న అదే రోజు బుద్ధ పూర్ణిమ కావడంతో ఈ ప్రకటన చేసినట్టు తెలిపారు. సోషల్ మీడియా విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఏ అంశం గురించి అయినా అనర్గళంగా ప్రసంగించే వారిని ప్రోత్సహించే దిశలో ప్రకటన చేసినట్టు పేర్కొన్నారు. విశాఖ తో పాటు ప్రపంచంలో అనేక దేశాలలో ఆ రోజు ప్రత్యేక ప్రసంగ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు. సదస్సులు సమావేశాలకు హాజరయ్యే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుండడంతో ప్రసంగీకులు కేవలం ఆన్లైన్ లోనే తమ ప్రసంగాలు కొనసాగిస్తున్న తరుణంలో పబ్లిక్ స్పీకింగ్ కు ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ప్రసార మాధ్యమాలు అయిన టెలివిజన్, రేడియో ద్వారా కూడా శ్రోతలను అలరించే ప్రసంగీకులను ఈ సందర్భంగా అభినందిస్తున్నట్టు తెలిపారు. తెలుగు ప్రసంగీకుల్లో ప్రముఖులు గా పేరుపొందిన సన్ మూర్తి ని ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించాలని ఈ సందర్భంగా పలువురు కళా సేవా రంగ ప్రముఖులు కోరారు.



## ఘనంగా ముగిసిన శ్రీ రామ రక్షా రథయాత్ర

### - ఆదివారం అయోధ్య రామునికి సుప్రభాత సేవ, గోపూజతో ముగింపు

**ఎలమంచిలి, మే 4, ప్రభాతవార్త**



విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద కుమార్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామరక్ష రథయాత్ర ఎలమంచిలి నియోజకవర్గంలో 21 రోజులు పాటు ప్రతి గ్రామంలో ఈ రథయాత్ర పేరుతో ప్రజలకు అయోధ్య రాముని దర్శన భాగ్యం కల్పించారు. ఆఖరి రోజు రాత్రి కొత్తపాలెం గ్రామంలో భారీ జన సమూహం మధ్యన హారతి, ఊంజల సేవ కార్యక్రమం తో రథయాత్ర ముగించారు. రాత్రి అక్కడే ఉంచి ఆదివారం ఉదయాన్నే మున్సిపల్ చైర్మన్ పిల్లా రమా కుమారి ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, గోపూజ చేసి రథాన్ని ఎలమంచిలి తీసుకొని వచ్చి ఉత్సవ విగ్రహాలను బాల రాముని విగ్రహం చినరామస్వామి దేవాలయంలో నిత్య పూజ జరిగే విధంగా ఏర్పాటు చేశారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు

**అనకాపల్లి, మే 4, ప్రభాతవార్త**

భగీరథ మహర్షి జయంతిని గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతిప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథుడు దీక్షకు, సహనానికి ప్రతిరూపమని, ఎంత కష్టమైనా లెక్కచేయకుండా, అనుకున్నది సాధించారని దివినుండి భువికి గంగను తీసుకువచ్చారని తెలిపారు. అందుకే కష్టాన్ని లెక్కచేయకుండా, అనుకున్నది సాధించే వారిని భగీరథునితో పోలుస్తారన్నారు. భగీరథుని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు జీవితంలో లక్ష్యాన్ని చేరుకొనుటకు ప్రయత్నం చేయాలని, అపజయాలకు భయపడకుండా ప్రయత్నం చేయాలని, కష్టపడితే తప్పకుండా ఫలితం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె. రాజేశ్వరి మాట్లాడుతూ భగీరథుడు పట్టుదలకు, ప్రయత్నానికి ప్రతిరూపమని తెలిపారు. భగీరథ వారసులైన ఉప్పర కులానికి చెందిన వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.



## తోట నగేష్‌ని సత్కరించిన పాత్రికేయులు




**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కాకినాడ జిల్లా మహాసభ సందర్భంగా సభకు హాజరైన ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ ను పాత్రికేయులు మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు చేతుల మీదుగా సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు తోపాటు ఆ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జ్ఞాపికను బహుకరించారు. సీనియర్ పాత్రికేయులు దేవవరపు అర్జున్ రావు ఉన్నారు.



## జనసేన సభ్యత్వ నమోదు కిట్లు పంపిణీ

**తగరపువలస, మే 4, ప్రభాతవార్త**

జనసేన పార్టీ అధ్యక్షులు ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, భీమిలి ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆదేశాల మేరకు ఆదివారం భీమిలి 2వ వార్డు అధ్యక్షులు నీలపు. శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్క జనసైనికులకి క్రియాశీలక సభ్యత్వాలకు సంబంధించిన కిట్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. అదేవిధంగా నమ్మి వాని పేట, విడసరిపేట , వలందపేటలో వాలంటీర్లుగా పనిచేసిన పాసి. శ్రీను, పళ్ల. అప్పలనాయుడులను ఆయన సన్మానించారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ 2వ వార్డు సెక్రెటరీ నాగేశ్వర్ రావు, జనరల్ సెక్రటరీ వందరాని. వెంకట్, జాయింట్ సెక్రటరీ పల్లా. అప్పలనాయుడు, సెక్రటరీ పాసి. శ్రీను, జాయింట్ సెక్రటరీ నర్సింగ్, నకిల్ల. రాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.





## స్కూల్ డైరెక్టర్ మళ్ల రామునాయుడుకి గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డు ప్రధానం

**విశాఖపట్నం, మే 4, ప్రభాతవార్త**

ప్రపంచ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులకు అందించే అవార్డు స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ డైరెక్టర్ మళ్ల రామునాయుడు విశేష గౌరవం ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు 2025 ని పొందారు. ఇది ప్రపంచ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న నందుకు అందించబడింది. ఈ పురస్కార ప్రదానోత్సవం ఈ నెల 3న కొలంబో, శ్రీలంకలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎనిమిది ఆసియన్ దేశాల నుండి వచ్చిన ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు. మొత్తం 35 అవార్డులు విద్య రంగంలోని వివిధ విభాగాల్లో అందించ బడ్డాయి. ఈ వేడుకకు ప్రముఖ తెలుగు నటుడు అలీ, ఓ గౌరవనీయ బౌద్ధ సన్యాసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, దీని వల్ల ఈ కార్యక్రమానికి సాంస్కృతిక, ఆధ్యాత్మిక పరంగా విశిష్టత చేకూరింది. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ ఈ గౌరవం తనకు మాత్రమే కాదని ఇది మనందరి గౌరవమని వ్యాఖ్యానించారు. నిత్యం తమకు ప్రేరణ కలిగించే పిల్లలు, నమ్మకంతో నిలిచే తల్లిదండ్రులు, అంకితభావంతో పనిచేసే గురువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.




## మృతుడు కుటుంబానికి చెక్కు అందజేత

**సింహాచలం, మే 4, ప్రభాతవార్త**

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి సింహాచలం చందనోత్సవంలో భాగంగా జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఎడ్ల వెంకట్రావు కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించింది. జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీవో సంగీత్, ఎమ్మార్వో పాల్ కిరణ్, వార్డ్ కార్పొరేటర్, పీవీ నరసింహం, ఈత కుటుంబానికి కలిసి ప్రభుత్వ తరపున 25 లక్షల పరిహారాన్ని మృతుడు భార్య ఎడ్ల రామలక్ష్మీ చెక్ రూపంలో అందజేశారు . కుటుంబంలో ఒకరిక ఔటు సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వడానికి ప్రభుత్వము సముఖంగా ఉందని, ఎవరికి ఇవ్వాలని బాధిత కుటుంబం నిర్ణయించి తెలపాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు శ్రీనివాసరావు, యువత అధ్యక్షుడు గుసిడి అవినాష్, రౌతు రాంబాబు, గుసిడి శంకర్రావు, గోపాల్, లండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సింహాచలంలో గోడకూలిన దుర్ఘటనలో గాయపడిన వారికి చెక్కు అందజేత

**ఆరిలోవ, మే 4, ప్రభాతవార్త**

సింహాచలం దేవస్థానంలో చందనోత్సవం రోజున గోడ కూలిన దుర్ఘటనలో గాయాలు పాలైన బాలాజీనగర్ ఆరిలోవకు చెందిన పైలా ప్రవీణ్ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకుంది. ఆదివారం తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్, ఎమ్మార్వో పాల్ కిరణ్ బాధితుని ఇంటికి వెళ్లి 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జ్ రాగతి అచ్యుత రావు, వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు , ఒమ్మి సన్యాసిరావు, గాడి సత్యం తదితర నాయకులు పాల్గొన్నారు.



## కడుపుబ్బ నవ్వించిన "వినోదాల విందు"

**జగదాంబ, మే 4, ప్రభాతవార్త**

ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ విశాఖ, హైదరాబాద్ ఆదివారం ద్వారాకా నగర్ పౌరగ్రంథాలయంలో ప్రతి నెల నిర్వహించే "వినోదాల విందు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. "వినోదాల విందు" కార్యక్రమం ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విచ్చింది. ఈ కార్యక్రమంలో ఎం వి సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, డేవిడ్ రాజు, గణేష్, కుమారి, పుషమి నాయుడు, గోపి కృష్ణ, జి వి లక్ష్మి, నరసింగరావు, నిరోషాలు లఘు నాటికలు, జడ్జిమెంట్, స్లిప్ హింస, సబ్బవరం, చల్లగా ఉండు, డాక్టర్ పేషెంట్, ఛానల్ ఓపెన్ అయింది, సూర్య నమస్కారాలు, ఓటీపీ, పొదుపు, పచ్చడి, ప్రదర్శించి నవ్వులతో ముంచారు. ముందుగా అల్లు వెంకటరమణ శిష్యులు అనూష, అనన్య, పింకీ శాస్త్రీయ నృత్యం చేసి అధితుల చేతుల మీదుగా మొమెంటోలు అందుకున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ ఎం వి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగింది.



## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి

**గాజువాక, మే 4, ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనంపై వెళుతూ మార్గమధ్యలో రోడ్డు ప్రమాదానికి గురై ఓ వ్యక్తి మృతి చెందగా మరొక వ్యక్తి ప్రాణాలతో బయట పడ్డాడు. మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రామకృష్ణాపురం పెట్రోల్ బంక్ సేవా రహదారి వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం....ఆదివారం సాయంత్రం త్రినాథ పురానికి చెందిన శివమణి ప్రకాష్ (38)తోటి స్నేహితుడితో కలిసి మల్కాపురం నుంచి గాజువాక వైపు బైక్పై వెళుతుండగా వెనుకనుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనదారుడు ఢీ కొట్టడంతో కిందపడి పోయారు. వాహనం నడుపుతున్న శివమణి ప్రకాష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక ఉన్న వ్యక్తికి స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. విషయం తెలుసుకున్న మల్కాపురం ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కె జి హెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



# చిల్లపేట చెరువును సందర్శించిన గంటా రవితేజ

**భీమునిపట్నం మే 4 ప్రభాతవార్త**

భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు యువ నాయకులు గంటా రవితేజ ఆదివారం భీమిలి తగరపువలస జీవీఎంసీ ఒకటవ వార్డులోఉన్న చిల్లపేట చెరువును సందర్శించారు. చిల్లపేట చెరువు అభివృద్ధి కొరకు గతంలో టిడిపి హయాంలో గంటా శ్రీనివాసరావు రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు 1 కోటి 98 లక్షలు మంజూరు చేశారు. 90 లక్షల రూపాయలతో వాకింగ్ ట్రాక్ మరియు ఇతర నిర్మాణాలను కూడా చేశారు. 2019 లో ప్రభుత్వం మారిన తరువాత నుండీ చెరువు అభివృద్ధికి నోచుకోక చెరువులో నీరు వ్యర్థ పదార్థాలతో నిండి చెరువులో నీరు మొత్తం కలుషితమై దానిలో చేపలు చనిపోతూ, దుర్గంధ వెదజల్లుతూ, తుప్పలు పెరగడంతో చెరువు అంతా కల్మషం అయిపోయింది. చెరువును సందర్శించిన అనంతరం గంటా. రవితేజ మాట్లాడుతూ ఈ పరిస్థితిని భీమిలి శాసనసభ్యుల దృష్టిలో ఉన్నదని త్వరలోనే చిల్లపేట చెరువు అభివృద్ధికి అధికారులను అప్రమత్తం చేసి తక్షణమే తగు చర్యలు చేపట్టే విధంగా కృషి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒకటో రెండవ వార్డుల తెలుగుదేశం, జనసేన నాయకులు పిట్ట సురేష్, తమ్మిన సూరిబాబు, కొప్పల రమేష్, గాడు అప్పలనాయుడు, చోడుపిల్లి సాయి, పరిమి ప్రీతం, శంకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.







వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ **2 separate 2nd floor flats** (no lift), with open balconies and separate car parkings,for sale in Dabagardens, close to the main road. Price negotiable but near the circle rate and payment by DD / netbanking only. Contact **9811753114** for a 1000 sq ft flat and **9811476608** for a 975 sq ft flat.

(Ro.No.4562)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## వీర బ్రహ్మంగారి ఆలయానికి రూ.90 వేలు విరాళం



నెల్లిమర్ల, మే 4 ప్రభాతవార్త

మండలంలోని సారిపల్లి గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నిర్మానానికి ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి కర్రోతు బంగా ర్రాజు రూ.90 వేల విరాళం అందజేశారు. పోలిపల్లిలోని తన స్వగృహం వద్ద ఆదివారం తనను కలిసిన ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులకు ఈ సొమ్ము అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, డెంకాడ మాజీ జెడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయంలో చేతిరాత నైపుణ్యాలను బోధించిన డ్రాయింగ్ మాస్టర్

బాడంగి, మే 4 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీ కార్యదర్శి వారికి ఆదేశాలు మేరకు బాడంగి గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్, పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రవి బాబు ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహణలో భాగంగా 6 ఈరోజు విద్యార్థిని, విద్యార్థులకు చేతి రాత పై మంచి నైపుణ్యం కలిగిన కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయులు కె.నారాయణమూర్తి చేతి రాతపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ చక్కటి చేతి రాత ఎలా చాధించాలి ఏవిధంగా సాధన చేయాలి ఇలా అనేక అంశాలను విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించడంతో పాటు వాటికి సంబంధించిన 4రూల్ పుస్తకాలను బాడంగి గ్రంథాలయం తరుపున డ్రాయింగ్ మాస్టర్ చేతులు మీదగా విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగింది. పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రవిబాబు, బాడంగి గ్రంథాల యాధికారి ఆర్.దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ బాడంగి మండలంలో విద్యార్థులందరూ ఈ తరగతులను వినియోగించుకోవాలి కోరారు.

## వైసీపీ శవరాజకీయాలు మానుకోవాలి : జనసేన ఇంచార్జ్ విసినిగిరి



చీపురుపల్లి, మే 4, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సవ రాజకీయాలు మాను కోవాలని చీపురుపల్లి జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలందరికీ మంచి పరిపాలన అందిస్తున్న ఎన్డిఏ కూటమి సుపరిపాలనను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు శవ రాజకీయాలకు తెరలేపారన్నారు. ఇటీవల సింహాచలం దేవాలయ సన్నిధిలో దురదృష్టవశాత్తు గోడ కూలి మరణించిన వారి కుటుంబాలకు సంఘీభావం తెలపడం పోయి, వారి కుటుంబాలకు అండగా ఉండకపోవడం పోయి, అక్కడ కూడా శవ రాజకీయాలకు తెరలేయ పారని ఆయన అన్నారు. ఎక్కడ శవాలు లేస్తే ఆ శవాల మీద పేలాలు అమ్ముకునే ఈ వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. వైసీపీ పార్టీ పుట్టుకే శవ రాజకీయాల మీద ఆధారపడి ఉందని అది ప్రజలందరికీ తెలుసు అని శవాల మీద పునాదులు వేసుకుని పుట్టిన పార్టీ వైసిపి అని ఎద్దేవా చేశారు. దయచేసి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఈ వైసీపీ చోటా, గల్లీ లీడర్లు అందరూ కూడా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే ప్రజలందరీ మద్దతు ఉంటుందని ఇలాంటి వై చీప్ రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు.

## అవినీతి అధికారులను అడ్డుకోలేరా.. జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా



చీపురుపల్లి, మే 4, ప్రభాతవార్త

చీపురుపల్లి ఆర్ఇసిఎస్ పరిధిలో అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులను కూటమి పాలకులు ఎందుకు అడ్డుకోవడం లేదని జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంట అప్పారావు ప్రశ్నించారు చీపురుపల్లి ఆర్ఇసిఎస్ ఎండి అవినీతిపైన ఐఏఎస్‌తో విచారణ జరిపించాలి. సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటానా డిమాండ్ చేశారు ఈ మేరకు ఆదివారం ఆయన చీపురుపల్లిలో విలేకరులతో మాట్లాడారు. అక్రమాలకు పైన ఐఏఎస్ అధికారులతో విచారణ జరిపించాలని చీపురుపల్లి సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటల అప్పారావు కోరారు. ఆదివారం చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్ఈసిఎస్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపైన కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని వివరించారు. నామినేటెడ్ గా చైర్మన్ పదవిని నియమిస్తున్న నేపథ్యంలో అధికారిక అక్రమార్కుల పైన కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన కోరారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఆర్ఇసిఎస్‌కి పట్టిన గ్రహనములా ఉన్న పిల్లి రమేష్ ని ఎందుకు తొలగించట్లేదు అని ఆయన ప్రశ్నించారు. ఆర్ఇసిఎస్ఎండిగా అతను చేసిన అనేక అవినీతి అక్రమాలు పై చర్యలు కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా ఎందుకు తీసుకొనట్లేదు అర్థం కావట్లేదు అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆర్ఇసిఎస్ లో ఎనర్జీ అసిస్టెంట్లు నియామకం కు 116 సి ప్రకారం రిజిస్టర్ వారి ఆమోదం లేకుండా నియామకాలు జరగడమే కాకుండా అందులో అనేక అక్రమాలు జరిగాయని ఆయన వివరించారు. ముఖ్యంగా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇచ్చి ఉన్నారని అనేకమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. ప్రస్తుతము 6గురి అభ్యర్థులకు మాత్రమే నోటీసులు ఇచ్చినట్లు పత్రిక ముఖంగా తెలియజేసిన యండి మిగతా నకిలీ వారికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు అని గంటానా ప్రశ్నించారు. రేస్కోలో జరిగిన అవినీతి బాగోతాలు బట్టబయలు కావాలి అంటే, విషయం బయటకు రావాలంటే, ఏపీ ఈపీడీసీఎల్ విజిలెన్స్ వారి నివేదిక బయటకు రావాలన్నారు. ఆ నివేదిక బయటపడితే ఆధారలతో ఆర్ఇసిఎస్ అక్రమాలు బయటపడతాయి అన్నారు. ఎండి పై ఎంక్వయిరీలు గానీ కలెక్టర్ నివేదిక కోరుచు సమయంలో తప్పుడు సమాచారంతో వారికి తప్పు దోవ పట్టిస్తున్నారని గంటానా ఆరోపించారు. ఉదాహరణగా గ్రీవెన్స్‌లో తాను ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదుపై ఎండి క్రింద అధికారైన డిఆర్ రామ్మూర్తి వచ్చి ఎంక్వయిరీ చేశారన్నారు. సదరు ఎంక్వయిరీలు ఈపిడిసిఎల్ వీలైన్స్ ఎంక్వయిరీలో ఉన్న అంశములు ఆయనపై ఆయనకు స్టేట్మెంట్ రూపంలో తెలియజేయడమైనది అన్నారు. రేవల్ల కణం నాయుడు గచ్చల వలస సబ్ స్టేషన్‌లో పనిచేస్తున్న వ్యక్తి పై దొంగ సర్టిఫికెట్లుతో ఆరోపణతో ఎంక్వయిరీలో నిర్ధారణ కాగా ఈపీడీసీఎల్ వారు ఆయనను ఉద్యోగం నుండి తొలగించి ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసి ఉన్నారు అన్నారు. సదరు కన్నం నాయుడు చదివిన కాకాలే కాలేజీ ధర్మప్రియ సాక్షపరిషత్ ఉత్తర ప్రదేశ్ లో చదివినట్లు ఉన్నది అని, అది దొంగ సర్టిఫికేట్ అని నిర్ధారణ కాబడినది అనిగా నిర్ధారించారన్నారు.అదే కాలేజీలో చదివిన వాళ్ళ పేర్లను నేను ఎంక్వయిరీలో నివేదించుగా వారిలో కొందరికి మాత్రమే నోటీసులు ఇచ్చినట్టుగా పత్రికల్లో రావడం శోచనీయమన్నారు. సదురు ఎండి పై ఎంక్వయిరీలు వేసినప్పటికీ ఎం డి వారి క్రింద పనిచేసిన వారి డిపార్ట్మెంట్ వారినే ఎంక్వైరీ ఆఫీసర్‌గా ఉండడం వలన తనకు నచ్చినట్లు నివేదిక లో వ్రాయించు కుంటున్నారని గంటానా ఆరోపించారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే వారిని మెప్పించుట కొరకు, తన తప్పులను కపిపుచ్చుకోవడానికి కొత్తగా ఆరుగురిని నియమించినట్లు తెలియ వచ్చింది అని గంటానా వివరించారు కొత్తగా నియమించిన వారిలో సుధీర్, కరకం, లావణ్య, ఎమ్మెల్యే ఊరు, రాంబాబు, చీపురుపల్లి, రవి, చీపురుపల్లి నాగమణి, చిన్న బంటుపల్లి ఇంకొకరు ఉన్నారన్నారు. వీటికి కూడా ఎటువంటి ఆమోదములు గాని ఉత్తర్వులు గాని లేవు అన్నారు.కావున తక్షణమే ఆర్ఇసిఎస్ ఎండిగా అతని తొలగించి ఎండి వారు జాయిన్ అప్పటినుంచి అతను చేసిన మిగిలిన అక్రమాలపై ఎంక్వయిరీ జరగాలంటే ఒక ఐఏఎస్ ఆఫీసర్ ని నియమించి ఎంక్వైరీ చేయించ వలసిందిగా కోరుచున్నాను అని గంటానా కోరారు. ఏ అధికారైన 9 సంవత్సరాల పైబడి ఒకే సంస్థలో ఉద్యోగ కొనసాగడం ఏ ప్రభుత్వం ఆయననే కొనసాగించడం గల కారణాలు కేవలం అతను చేసిన అక్రమాలను దోపిడీని కప్పిపుచ్చు కోవడానికి మాత్రమే అని గంటల అప్పారావు ఆరోపించారు.

## గరుగుబిల్లి మండలంలోని రైతు సదస్సు

గరుగుబిల్లి, మే 4 ప్రభాతవార్త

వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి రస్తాకుంటు బాయి సమన్వయకర్త డాక్టర్ ఎస్.ధ్రువ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతుల ఆధునిక వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని పంటలలో అధిక దిగుబడులు సాధించాలని, శాస్త్రవేత్తల సూచనలను సలహాలను రైతులు తమ పంటలపై ఆచరించాలని వ్యవసాయ విద్యార్థులు గ్రామీణ పంటల సాగు పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని రైతులు పండించిన పంటలలో వచ్చేసమస్యలను గుర్తించి పరిష్కారం చేయాలని సూచించడం జరిగినది. నవధాన్య విత్తనాలు మరీ పచ్చిరొట్ట ఎరువులు వలన కలిగే ప్రయోజనాలు వివరించడం జరిగినది. అసోసియేట్ డాక్టర్ ఎం .భరతలక్ష్మి మాట్లాడుతూ రైతులకు ఎగుమతి అనుకూలంగా ఉన్న పంటలు పండిస్తే అధిక లాభాలు పొందవచ్చుని, ఆధునిక వ్యవసాయ పరికరాలతో నూతన విధానంలో పంటలు సాగు చేపట్టనున్నారు అరటి మరియు వరిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు. సీతంపేట అగ్రికల్చర్ రిజిస్ట్రేషన్ వ్యవసాయ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అరటి వరిలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు మరియు గ్రోమోర్ కంపెనీ సిబ్బంది సందర్శనకు ఉంచిన పలు రకాల ఎరువులు మరియు పురుగులు మందులు గురించి సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా నైరా వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డా.వై.రాజశేఖర్ వ్యవసాయ శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం. అనంత్ విహారి, డా.ఎం. స్రవంతి, డాక్టర్ అమృతవీణ, ఎంపీటీసీ ఎం. సింహాచలం గారు జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. ప్రహరాజు, రైతులు ఈ రైతు సదస్సులో పాల్గొన్నారు.



## 18కేజీల గంజాయి పట్టివేత...



శృంగవరపుకోట, మే 4 ప్రభాతవార్త

ఎస్.కోటలోని పందిరప్పన్న జంక్షన్ వద్ద ఆదివారం 18కేజీల గంజాయిని పట్టుకున్నామని ఎస్.కోట సీఐ విఎన్.మూర్తి తెలిపారు.ఇందుకు సంబంధించి వివరాలు ఆయన విలేకరులకు తెలిపారు. మ్యాక్సిమో ఫ్లస్ వాహనంలో ఎస్.కోట వైపు గంజాయి తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పందిరప్పన్న జంక్షన్ వద్ద సిబ్బందితో కాపు కాశామన్నారు.వచ్చిన వాహనాన్ని ఆపీ తనిఖీలు నిర్వహించగా ఒక ఫర్నీచర్ బెడ్ లోపల అమర్చిన 18కేజీల గంజాయి ప్యాకెట్లు బయట పడిందన్నారు. గంజాయిని తరలిస్తున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన మరియు అరుళ్‌ను అరెస్ట్ చేశామన్నారు. ఈమేరకు గంజాయి తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి నిందితుడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మూర్తి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ సీహెచ్ గంగరాజు, విఆర్వో సోమరాజు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థినులకు ల్యాప్ టాప్లను వితరణ చేసిన ఎంఎల్సీ

నెల్లిమర్ల, మే 4, ప్రభాతవార్త



ఎంఎల్సి డా.పివివి సూర్యనారాయణరాజు (సురేష్ బాబు) సతీమణి స్వర్గీయ పెనుమత్స రోజారాణి జయంతిని పురస్కరించుకుని ఇద్దరు పేద విద్యార్థినులకు ల్యాప్ టాప్ కంప్యూటర్లను వితరణగా డాక్టర్ సురేష్ బాబు అందజేశారు. మండలంలోని మొయిదలో తన స్వగృహం వద్ద ఆదివారం నిర్వ హించిన కార్యక్రమంలో భాగంగా స్వర్గీయ రోజారాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నగర పంచాయితీలోని జర జావుపేట గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని చింతకాయల హారికకు, గంట్యాడ మండలం కొర్లం గ్రామానికి చెందిన గణరాజు హిమవర్షిణికి లాప్టాప్ కంప్యూటర్లను వితరణ గా అందజేశారు. అలాగే మొయిద గ్రామానికి చెందిన బిఎస్ సి నర్సింగ్ విద్యార్థిని అల్లాడ మేఘనకు పదివేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు.

## కొండవెలగాడలో వైద్య శిబిరానికి విశేష స్పందన



నెల్లిమర్ల, మే 4, ప్రభాతవార్త

మండలంలోని కొండవెలగాడ గ్రామంలో టిడిపి నాయకుడు దంతులూరి అజయ్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన స్వర్గీయ దంతులూరి జోగి జగన్నాద రామచంద్రరాజు 76వ జయంతిని పురస్కరించుకుని ఈ వైద్య శిబిరం నిర్వహించినట్లు అజయ్ బాబు తెలిపారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. కొండవెలగాడతో పాటు పరిసర గ్రామాలకు చెందిన సుమారు 500 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. శిబిరానికి విజయనగరం క్వీన్స్ ఎన్ ఆర్ ఐ అసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరై రోగులకు పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామపెద్దలు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా...ఉత్సాహంగా.

### మిమ్స్‌లో ముగిసిన కళా క్రిత్వ 2025 వేడుకలు -స్టెప్పులతో అదరగొట్టిన వైద్య విద్యార్థులు

నెల్లిమర్ల, మే 4, ప్రభాతవార్త



మిమ్స్ వైద్య కళాశాలలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న 'కళా క్రిత్వ 2025 ముగింపు వేడుకలు శనివారం ఉల్లాసంగా జరిగాయి. వైద్య విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, కేరింతల మధ్య ఆనందంగా ముగిసాయి. వైద్య విద్య అభ్యాసనంలో రోజూ రాత్రి పగలు వత్తిడితో గడుస్తున్న నేపథ్యంలో వారికి ఆటవిడుపుగా ఉండే విదంగా కళా క్రిత్వ పేరిట ఈ కార్యక్రమాన్ని వినూత్న రీతిలో యాజమాన్యం రూపొందించింది. సుమారు 20. రోజులకు పైగా సాగిన ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో బాగంగా శనివారం రాత్రి ఆయా అంశాల్లో ప్రదములుగా నిలిచిన విజేతలకు మిమ్స్ చైర్మన్ అల్లూరి సత్యనారాయణరాజుతో పాటు జీవివిఎస్ఎన్ వర్మ, డీన్ డా.సిహెచ్.లక్ష్మికుమార్, డైరెక్టర్ డాక్టర్ వేణుగోపాల్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘు రామ్, మెడికల్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్ డా.నీలిమ చేతుల మీదుగా బహుమతులను, జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. గతంలో ఎన్నడూ జరగని రీతిలో ఈ కార్యక్రమం జరగడంతో వైద్యులు, వైద్య విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో విభిన్న రకాల విద్యుత్ కాంతుల మధ్య వేదికపై నృత్యం చేస్తూ విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొన్నారు.

## నీతి కథల ద్వారా మంచి భవిష్యత్తు ఏర్పడుతుంది..



శృంగవరపుకోట, మే 4, ప్రభాతవార్త

నీతి కథలు వినడం చదవడం ద్వారా మంచి భవి ష్యత్తు ఏర్పడుతుందని మంచి మార్గంలో నడుస్తామని ఎస్.కోట గ్రంథాలయం శాఖ అధికారి తెలిపారు. ఆది వారం ఎస్.కోట గ్రంథాలయం శాఖలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థుల చేత నీతి కథలు చెప్పించడం చదివించడం కార్యక్రమం నిర్వహించారు. అలాగే విద్యార్థులకు క్యారం బోర్డు, చదరంగం తదితర ఆటలు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో 23మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల మంజూరు పట్ల కళాకు కృతజ్ఞతలు తెలిపిన కె.పాలవలస గ్రామస్తులు

గరివిడి, మే 4, ప్రభాతవార్త



మండలంలోని కె.పాలవలస కు ఉన్నత పాఠశాల మంజూరు పట్ల చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకట రావుకి కె.పాలవలస గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన స్వగృహంలో కె.పాలవలస సర్పంచ్ మీసాల ప్రసాదరావు, మాజీ ఉప సర్పంచ్ మీసాల చిన్నం నాయుడు, ముల్లు లక్షుము నాయుడు, గదుల వెంకట రమణ తదితరులు కలసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా గ్రేడ్ చేయడం పట్ల వారు కళాను అభినందించారు. అలాగే కంటి శస్త్ర చికిత్స నిర్వహించుకున్న ఎమ్మెల్యేను వారు పరామర్శించారు.



## ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో గ్రామస్తుల హర్షం

మక్కువ, మే 4, ప్రభాతవార్త

మార్కొండ పుట్టి పంచాయతీ పెదఘాశిల గ్రామంలో విద్యుత్ అభివృద్ధి పనులను విద్యుత్ సిబ్బంది ఆదివారం నిర్వహించారు. గ్రామస్తులలో వోల్టేజ్ సమస్యతో చాలాకాలం ఇబ్బందులకు గురి అయ్యి సాలూరు విద్యుత్ సబ్ డివిజన్ కార్యాల యంలో ఇచ్చిన ఫిర్యాదుకు విద్యుత్ అధికారులు స్పందించి గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ను అమర్చారు. నూతన ట్రాన్స్ఫార్మర్ అమరికతో గ్రామంలో వోల్టేజ్ సమస్య తీరనుంది. ఇచ్చిన ఫిర్యాదును పరిగణలోకి తీసుకొని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసిన విద్యుత్ సిబ్బంది పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఒంటరి వృద్ధులను ఆదుకోండి : ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



కొత్తవలస, మే 4, ప్రభాతవార్త

కొత్తవలస మండల కేంద్రంలో తుమ్మికాపల్లి గ్రామం వద్ద ఉన్న ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విశ్వనాథ హరికుమార్ ఆధ్వర్యంలో 45 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా చినరావుపల్లి సర్పంచ్ బూసాల దేముడు, వాలీబాల్ జిల్లా అధ్యక్షులు కృష్ణంరాజు, సన్యాసిరావు, రైల్వే రిటైర్డ్ ఎంప్లాయ్ రమణ విచ్చేశారు. ట్రస్ట్ చైర్మన్ హరి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించినవారు కీర్తిశేషులు బూసాల అచ్చం నాయుడు జ్ఞాపకార్థం పదిమంది ఒంటరి వృద్ధులకు ఆర్థిక సహాయం అందించారని, సూర్యారావు రత్న కుమారి దంపతులు పెళ్లిరోజు సందర్భంగా పదిమంది ఒంటరి వృద్ధులకు సహాయం అందించారని ప్రగతి ప్రిన్సిపాల్ అయ్యన్న, జిల్లా వాలీబాల్ అధ్యక్షులు కృష్ణంరాజు రైల్వే రీటైర్డ్ ఎంప్లాయ్ రమణ, ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వృద్ధులను ఆదుకోవాలని మానవసేవయే మాధవసేవ అనే లక్ష్యంతో మన జీవన విధానం సాగాలని అన్నారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ హరి చేస్తున్న సేవలు అభినందనీయమని చిన్న వయసులో ఇలాంటి సేవలు చేయడం చాలా గొప్ప విషయమని ప్రతి ఒక్కరు ఈ యొక్క వృద్ధులను ఆదుకోవాలని ఎలాంటి అవసరం వచ్చిన నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ట్రెజరర్ శ్రావణ్ కుమార్, సభ్యుల నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మహిళ మృతి

రామభద్రపురం, మే 4, ప్రభాతవార్త

రామభద్రపురం మండలం జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో శ్రీరామ్ నగర్ కాలనీ నుండి మృతురాలు కూరగాయలు అమ్ముటకు రామభద్రపురం మార్కెట్‌కు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి పేరు తలమళ్ళ సత్యవతి (64). ఈమె భర్త పేరు చిన్న రావు. ఈమెకు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలరు. ఘటన స్థలంలో కొంతమంది చూసిన ఒరిస్సా నుండి వచ్చిన కారు మృతురాలిని ఢీ కొట్టినట్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసులు నమోదు ఏఎస్ఐఐ వి రమణ. దర్యాప్తు చేస్తునట్టు తెలిపారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## వంగర ఘటనకు రాజకీయాలు ఆపాదించొద్దు : కిమిడి నాగార్జున

విజయనగరం, మే 4, ప్రభాతవార్త ప్రతినిధి



ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఏనాడూ దాడులు, రాజకీయ కక్షలు లేవని.. వ్యక్తిగత అంశాలతో జరిగిన ఘటనకు రాజకీయ రంగు అద్దడం సరికాదని డీసీసీబీ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున వైసీపీ నాయకులకు సూచించారు.. రాజాం నియోజకవర్గం వంగర మండలంలో కరణం సుదర్శనరావుపై జరిగిన దాడికి రాజకీయాలు ఆపాదించడం సరికాదన్నారు. ఆదివారం విజయనగరంలోని పార్టీ జిల్లా కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ వైసీపీ తీరుని దుయ్యబట్టారు. వైకాపా మండల అధ్యక్షుడైన సుదర్శనరావుకు కొంతకాలంగా వ్యాపారపరమైన ఆర్థిక లావా దేవీలు ఉన్నాయని ఈ విషయమై వంగర పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్లు తెలుస్తోందని చెప్పారు. ప్రశాంతమైన విజయనగరం జిల్లాలో ఈ తరహా దాడులను తాము కూడా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అక్కడకు వెళ్లి, ఘటనకు రాజకీయాలను పులమడం చాలా దారుణమన్నారు. ఏదో ఘటనను తీసుకొచ్చి, ఆయన వైకాపా మండల అధ్యక్షుడు కాబట్టి తెదేపా వారే దాడి చేశారని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిం చారు. 'పదవుల్లో ఉన్న వైకాపా నేతలకు ఈ విషయం తెలియదా? ఎవరైనా ఆయన మీద దాడులు చేయాలని చెప్పా రా? ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదా? అని నాగార్జున నిలదీశారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న వంగర మండలంలో వివాదాలు పెంచవద్దని హితవు పలికారు.

### వైకాపా పాలనలో ఆఫ్ఘనిస్తాన్‌లా ఏపీ

'ఆంధ్రప్రదేశ్ బీహార్‌లా అయిపోతుందా? బీహార్‌లో పరిస్థితులు మారుతున్నాయన్న విషయం మీకు తెలియదా? అని నాగార్జున వైకాపాని ప్రశ్నించారు. అక్కడ శాంతిభద్రతలు బాగానే ఉన్నాయి. గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆఫ్ఘనిస్తాన్‌లో మారిందని విమర్శించారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండేలా చూడాలని.. సంఘటన జరిగితే అందరూ పరిష్కరించుకోవాలని సూచించారు. జగన్ దృష్టిలో పడాలని ప్రతి దానికీ రాజకీయాలతో ముడిపెట్టవద్దని హితవు పలికారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### వైభవంగా సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ, స్వామి వివేకానంద,గౌతమ్ బుద్ధుడు నూతన విగ్రహాల ఆవిష్కరణ



బొబ్బిలి, మే 4, ప్రభాతవార్త

బొబ్బిలి మండలం పక్కి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఆయన సోదరులు మండల ఎంపీపీ శంబంగి వేణుగోపాలనాయుడు లక్ష్మీ హాజరయ్యారు. ముందుగా పాఠశాలలో 1988-89 వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు,దాతలు, ఉపాధ్యాయులు సహకారంతో నూతనంగా నిర్మించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, స్వామి వివేకానంద, సరస్వతి దేవి, గౌతమ్ బుద్ధుని విగ్రహాలను మాజీ ఎమ్మెల్యే శంబంగి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు నారాయణమూర్తి, సూరపు నాయుడు, శీర గోపాల్ రావు, రెయ్యి లక్ష్మణరావు, మరియమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ పక్కి పాఠశాలలో మునుపెన్నడూ లేని విధంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఈ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన పూర్వ విద్యార్థుల అనుభవాలను అనుసరించి ప్రస్తుతం చదువుతున్న విద్యా ర్థులు అభివృద్ధి చెందడంతో పాటు పాఠశాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు సౌజన్యంతో 2024-25 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు పురస్కారం అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట పైడిరాజు, విద్య కమిటీ చైర్మన్ శంబంగి గణపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివిఎస్ఎన్ మూర్తి, పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిహెచ్సీల్లో ప్రసవాల మెరుగుకు కృషి చేయాలి : డిఎం అండ్ హెచ్ఓ డా.భాస్కరరావు



పార్వతీపురం, మే 4, ప్రభాతవార్త

మాతా, శిశు వైద్య సేవలు, పిహెచ్సీ ప్రసవాలు మెరుగుకై స్టాఫ్ నర్సులకు ఎస్బిఏ శిక్షణ నిర్వహించడం జరిగిందనీ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ఎస్. భాస్కరరావు అన్నారు. ఈ మేరకు ఎస్బిఏ శిక్షణ పూర్తి చేసుకున్న పిహెచ్సీ స్టాఫ్ నర్సులకు ధ్రువ పత్రాలను శనివారం సాయంత్రం ఆరోగ్య కార్యాలయంలో అందజేశారు. డా.భాస్కరరావు మాట్లాడుతూ పిహెచ్సీలలో సాదారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా కృషి చేసే దిశగా స్టాఫ్ నర్సులకు ఎస్బిఏ(స్కిల్డ్ బర్త్ అటెండెంట్) రీఓరియంటేషన్ శిక్షణను నిర్వహించామని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి నుండి ఏప్రిల్ నెలాఖరు వరకు కొనసాగించడం జరిగిందని ప్రతీ బ్యాచ్‌కు 21 రోజులు శిక్షణ ఇవ్వడం జరిగినదని, ఇందులో ఒక వారం ఆరోగ్య కార్యాలయంలో, రెండువారాలు జిల్లా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. హై రిస్క్ ఆరోగ్య సమస్యలు ముందుగా గుర్తించడం, ప్రసవ సమయంలో తలెత్తే సమస్యలు నివారించడం, సురక్షిత ప్రసవం, శిశువుకి ప్రాథమిక, అత్యవసర సంరక్షణ అందించడం మొదలగు అంశాలపై శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డా.ఎం. నారాయణరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా కెవిఎస్. పద్మావతి, ప్రోగ్రాం అధికారులు డా.టి. జగన్మోహన రావు, డా పిఎల్. రఘుకుమార్, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

రాజాం బ్రాంచ్ (3188)
డి.నెం.60-2, శ్రీకాకుళం రోడ్డు, రాజాం,
ఏపీ-532127. ఫోన్: 8331015646

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

కు:

(1) శ్రీ వజ్జిపర్తి రాము, తండ్రి : వజ్జిపర్తి పొలిశెట్టి, డి.నెం.1-61, చిన్న వీధి, చిన శిర్ధం, రేగిడి, ఆమదాలవలస, రాజాం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532122 (ఋణగ్రహీత).

(2) శ్రీ గొర్లెల దుర్గా రావు, తండ్రి : జి. నారాయణ రావు, డి.నెం.ఎ-215/ఎ, మారుతీ నగర్, మోర్ షోరూమ్ ఎదురుగా, రాజాం, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532127 (హామీదారు).

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా కెనరా బ్యాంక్, రాజాం బ్రాంచ్ నుండి శ్రీ వజ్జిపర్తి రాము గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం & లోన్ తేది | వడ్డీతో కలిపి మొత్తం బకాయి | వడ్డీ రేటు |
|---|---|---|---|
| Housing Finance A/c No. 3188619000030 | రూ. 15,00,000/- తేది: 30.12.2017 | రూ. 13,55,840.75/- తేది.28.04.2025 నాటికి | 9.20 + 2% పీనల్ వడ్డీ |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ **సదరు ఋణాన్ని తేది.28-04-2025న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది.** అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా **రూ.13,55,840.75/- (అక్షరాల పదమూడు లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల నలభై రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సంబంధి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసును పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

షెడ్యూల్-ఎ : శ్రీకాకుళం జిల్లా, సంతకవిటి మండలం, రాజాం నగర పంచాయితీ పొనుగూటివలస గ్రామం వద్ద గల సర్వే నెం.108-1 నందు విస్తీర్ణం 437.67 చ॥గ॥లు ఖాళీ స్థలంలోని కార్తికేయ ఎన్‌క్లేవ్ అను పేరు మరియు స్టైల్‌తో UMR ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారు నిర్మించబడిన ఇల్లు. **హద్దులు: తూర్పు :** విశ్వనాధం గారి ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, **దక్షిణం :** ఇతరుల యొక్క ఖాళీ స్థలం, **పడమర :** గిరడ తవిటినాయుడు గారి ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, **ఉత్తరం :** 30 అ॥ల రోడ్డు.

షెడ్యూల్-బి : శ్రీకాకుళం జిల్లా, సంతకవిటి మండలం, రాజాం నగర పంచాయితీ, పొనుగూటివలస గ్రామం వద్ద గల సర్వే నెం.108-1 నందు మొత్తం ఏరియా 437.67 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచిన ఏరియా 54.70 చ॥గ॥లు వాటాతో అందులోని నిర్మించబడిన కార్తికేయ ఎన్‌క్లేవ్ అను పేరు మరియు స్టైల్‌తో UMR ఇన్‌ఫ్రా డెవలపర్స్ వారు నిర్మించబడిన అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తులోని యూనిట్-1 యొక్క నిర్మించబడిన పోర్షన్ ప్లింత్ ఏరియా 1075 చ॥అ॥లు, కార్ పార్కింగ్ 100 చ॥అ॥లు మరియు అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** మెట్లు మరియు కారిడార్.

టైటిల్ హోల్డర్: శ్రీ వజ్జిపర్తి రాము, **CERSAI ASSET ID: 400018141294**

తేది: 30-04-2025, ప్రదేశం: రాజాం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## కనీస సౌకర్యాలు లేని దండుగోపాలపురం హాల్ట్



సంతబొమ్మాళి, మే 4, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం రైల్వే హాల్ట్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని దాదాపు పది పంచాయతీల ప్రజలకు ఎంతో సౌకర్యం ఉన్న ఈ రైల్వే హాల్ట్‌లో ప్రతి రోజు పలాస నుంచి విశాఖపట్నం మధ్యలో నడిచే పాజింజర్ రైలు ఆగుతున్నాయి. బ్రహ్మపురి విశాఖపట్నం పాజింజర్, డిఎంయూ పాజింజర్ రైలు ఈ ప్రాంతం ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. దశాబ్దాలు కాలం నాటినుంచి ఈ హాల్ట్ (స్టేషన్)లో కనీసం ప్రయాణకులకు నిలువ నీడ లేక మండు ఎండలో రైలు కోసం వేచి ఉండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫ్లాట్ ఫారం ఎత్తు లేకపోవడంతో రైలు ఎక్కెందుకు ప్రయాణకులు నానా అవస్థలు పడుతున్నారు. వృద్ధులు అయితే వారి పరిస్థితి వర్ణ నాతీతం. ఈ రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం పలుమార్లు స్థానికులు ప్రజాప్రతినిధులు దృష్టిలోకి తీసువెళ్లిన ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది. రాత్రి వేల ఆగుతున్న డిఎంయూ రైలు నుంచి దిగేటప్పుడు ఫ్లాట్ ఫారంపై విద్యుత్ దీపాలు లేక చీకట్లో ప్రయాణీకులు నానా అవస్థలుపడుతున్నారు. అలాగే టికెట్లు కూడా కొన్ని సమయాలలో అందుబాటులో ఉండక పోవడంతో టికెట్ లేకుండా నెంలో ప్రయాణాలు సాగిస్తున్నారు. కాగా ఈ స్టేషన్ సమస్యలపై ఫోర్త్ జడ్ఆర్‌యూసిసి మెంబెర్ కోత మధు సుధనరావు ఇటీవల రైల్వే అధికారులు దృష్టిలో పెట్టినప్పటికి వారిలో కనీసం స్పందన లేకపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు ఇప్పటికైన చొరవ చూపి ఈ స్టేషన్‌లో కనీస సౌకర్యాలు మెరుగు కోసం చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## నేవీలో లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందిన దుద్ది వేణుకు ఘన స్వాగతం

కవిటి, మే 4, ప్రభాతవార్త



మండలం గొండ్యాల పుట్టుగా గ్రామానికి గర్వ కారణంగా నిలిచిన దుద్ది వేణు ఇటీవల భారత నావికా దళంలో లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా స్వగ్రామమైన గొండ్యాలపుట్టుగా మొదటిసారి విచ్చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు ఎంతో ఉత్సాహంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ దుద్ది వేణు మాట్లాడుతూ "ఈ స్థాయికి చేరుకోవడంలో నా గ్రామం, నా తల్లిదండ్రులు, గురువుల సహకారం అపూర్వం అని. దేశసేవలో భాగమవడం నా జీవిత లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు స్నేహితులు పాల్గొన్నారు.

## సామాజిక భవనాల ప్రారంభోత్సవంలో ఎంపీపీ



సోంపేట, మే 4, ప్రభాతవార్త

సోంపేట మండలం, కర్తలిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో మండల పరిషత్ నిధులతో నిర్మించిన సామా జిక భవనం, సామాజిక మండపం, వాటర్ ట్యాంకును ప్రారంభోత్సవం చేసిన సోంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డా.నిమ్మన దాసు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు మంగి గణపతి, సర్పంచ్ పొందూరు గున్నయ్య, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు శిలాగాణ భాస్కరరావు, బాబురావు మాస్టర్, మంగి జ్ఞానేశ్వరరావు, మంగి ధర్మారావు, తామాడ పాపారావు, బి.శంకర్, గ్రామ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

## కంచమ్మ తల్లి అమ్మవారి సంబరాలు శుభరాట

కంచిలి, మే 4, ప్రభాతవార్త



స్థానికుల ఇలవేల్పు శ్రీ కంచమ్మ తల్లి అమ్మవారి సంబరాల శుభరాట కార్యక్రమాన్ని కంచిలి గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం రైల్వే స్టేషన్ కూడలి అమ్మవారి సంబరాలు నిమిత్తం అమ్మవారి ని ఉంచే ప్రాంగణం వద్ద వేద బ్రాహ్మణులచే, వందలాది మహిళలచే ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ శుభరాట కార్యక్రమాన్ని జరుపుకున్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలచే మఠం కంచిలిలో గల చెరువులో గంగా హారతి కార్యక్రమాన్ని కడు రమ్యంగా జరిపించారు. అమ్మవారి కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు చీర జాకెట్ పసుపు కుంకుమ తాంబూలం అందజేశారు. కమిటీ సభ్యులు కంచిలి గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం : ఎంపీ కలిశెట్టి



రాజాం, మే 4, ప్రభాతవార్త

గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేల సహకారంతో జిల్లాలో గల ఏడు నియోజకవర్గానికి ఒక డిజిటల్ గ్రంథాలయంను ఎంపీ గ్రాంట్ నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోంద్రు మురళీమోహన్ సహకారంతో రాజాం నియోజకవర్గం ప్రధాన కేంద్రంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు భవనాన్ని త్వరలో పరిశీలిస్తామన్నారు. ప్రతి గ్రంథాలయంలో పత్రికలు, పుస్తకాలు, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, కంప్యూటర్లు అందుబాటులో ఉంచుతామని, గ్రంథాలయాల పర్యవేక్షణకు ఒక అధికారిని నియమిస్తామని చెప్పారు. దేశంలో బాగా పనిచేసే లైబ్రరీలను అధ్యయనం చేసి ఆ ప్రకారం ఇక్కడా నడిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గురవాన నారాయణరావు, సుమల వెంకట మన్మథరావు, దుప్పల పూడి శ్రీను,టంకాల కన్నం నాయుడు, పిల్లా సత్యం నాయుడు, సిమ్మ జగన్నాదం, పొట్నూరు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాలవలస వైసీపీలోకి పలువురు చేరికలు..



ఆముదాలవలస, మే4, ప్రభాతవార్త

గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థితో కలసి పనిచేసిన ఆముదాలవలస మున్సిపాలిటీ 14వ వార్డు, 8వ వార్డు(గేట్)లకు చెందిన 25 మంది యువకులు ఆముదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీలో చేరారు. వారిని నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్, మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, ఆముదాలవలస పట్టణ అధ్యక్షుడు పొడుగు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పొన్నాడ చిన్నారావు, జిల్లా ఇంటెలెక్టుల్ ఫోరమ్ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వరరావు, 14వ వార్డ్ ఇంచార్జి బొడ్డేపల్లి రమణమూర్తి, ఇతర వైస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైస్సార్సీపీ గెలుపే లక్ష్యంగా అందరం కలసికట్టుగా పనిచేస్తాం అని చింతాడ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు.

## బూర్జి మండలం రహదారులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, మే 4,ప్రభాతవార్త

బూర్జి మండలంలో పలు గ్రామాలకు రోడ్లుకు రూ.రెండు కోట్ల 80 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదివారం తెలిపారు. మండలంలోని నాబార్డ్ నిధులతో బుర్జ సిఎస్‌పి రోడ్డు నుండి వయా ఆర్ అండ్ బి భవనాల శాఖ నిర్వహిస్తున్న నారాయణపురం, గుత్తా వెల్లి 12 కిలోమీటర్లు తారురోడ్డుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులు మంజూరుకు కృషి చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ధన్యవాదాలు ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు.

## సందడిగా ముగిసిన బారువ బీచ్ ఉత్సవం

శ్రీకాకుళం మే 4, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలోని బారువ బీచ్ ఉత్సవం రెండురోజులుగా సందడిగా సాగి, ప్రజల హర్షధ్వానాల నడుమ విజయవంతంగా ముగిసింది. ప్రకృతి, పర్యాటకం, సాహస క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక రుచులు అన్నీ ఒకే వేదికపై నిలిచిన ఈ వేడుక పర్యాటక అభివృద్ధికి ఓ ప్రేరణగా నిలిచింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు స్థానిక వంటకాలను ఆస్వాదించడంతో పాటు, శ్రీకాకుళం సాంస్కృతిక వారసత్వాన్ని ప్రత్యక్షంగా చూశారు. యాశస్వి కొండేపూడి, జానపద కళాకారుల ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. ఈ ఉత్సవం వెనుక కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మార్గదర్శనం, అధికార యంత్రాంగం కృషి, స్థానికుల సహకారం స్పష్టంగా కనిపించాయి. రెండు రోజుల పాటు వేలాది మంది ప్రజల హాజరు, సాంఘిక మాధ్యమాల్లో పాజిటివ్ స్పందనతో ఈ వేడుక తీరప్రాంత పర్యాటనకు కొత్త దిశగా మారింది.

## లబ్ధిదారుల ఇంట పింఛన్ల పండుగ... రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని



ఆముదాలవలస, మే 4, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి నెలా ఉదయాన్నే ప్రతీ ఇంట పింఛన్ల పండగ నెలకొంటోందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. టిడిపి కార్యాలయంలో నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ ఆదివారం పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఫించన్లు ఎప్పుడూ వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలు అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతోందన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జనరంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు పెద్దఎత్తున ఆదరిస్తున్నారని చెప్పారు. ప్రతి నెల అందించే పింఛన్ అనివార్య కారణాల వలన లబ్ధిదారులు తీసుకోకుంటే మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే వెసులబాటును ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నూకరాజు, తాండ్ర హరి, జోగి చంద్రశేఖర్, గోండు రమణమూర్తి, లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యాటకులకు అందుబాటులో ఏటివి వాహనాలు



సీతంపేట, మే4, ప్రభాతవార్త

సీతంపేట ఐటిడిఏ ఎన్టీఆర్ అడ్వాంచర్ పార్క్‌లో పర్యాట కులకు అందుబాటులో ఎటీవీ రైడ్స్ వాహనాలు తీసుకు రావడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదివారం తెలిపారు. గత కొంతకాలంగా రైడ్స్ వాహనాలు మరమ్మతులకు గురి కావడంతో పర్యాటకులకు అందుబాటులో లేని పరిస్థితి నెలపొందని వీటిని దృష్టిలో పెట్టుకుని పర్యాటకులకు మరింత వినోదాన్ని కల్పించాలని ఉద్దేశంతో ఈ వాహనాలను సమకూర్చడం జరిగిందన్నారు. వీటిని పర్యటకులు వినియోగించాలని స్పష్టం చేశారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం

లింగం నాయుడుపేట, మే4, ప్రభాతవార్త



మండలంలోని లింగం నాయుడుపేట గ్రామంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాసు ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆంజనేయ స్వామి సుఖ సంతోషాలు కలిగించాలని పేర్కొన్నారు. ఎంపీపీ వాన గోపి, వైసీపీ జిల్లా కార్యదర్శి మొజ్జాడ శ్యామల రావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్, సర్పంచ్ ప్రతినిధి ధర్మాన వెంకట రమణ, సర్పంచి కొబకాపు త్రినాధరావు, పొన్నాన ముసలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామస్వామి ఆలయాన్ని దర్శించుకున్న పలువురు నేతలు

### ఆలయాన్ని సందర్శించి ప్రసాదాన్ని స్వీకరించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

మెరకముడిదాం, మే 4, ప్రభాతవార్త



మండలంలో చెల్లాపురంలో ఈనెల 2న శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ, శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ ధనలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం పలువురు నేతలు ఆలయాన్ని సందర్శించుకుంటున్నారు. అందులో భాగంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శ్రీ కోదండరామ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రసాదాన్ని స్వీకరించారు. వీరితోపాటు స్థానిక మండల, గ్రామస్థాయి నాయకులు శ్రీ కోదండ రామస్వామి ఆలయాన్ని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్ రద్దు చేయాలి



సాలూరు, మే 4, ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీ దేశవ్యాప్తంగా జరగబోవు సార్వత్రిక సమ్మె నోటీసు శానిటరీ ఇన్స్పెక్టర్ బాలకృష్ణకు మున్సిపల్ కార్మి కులు అందించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఈ లేబర్ కోడ్ కార్మిక హక్కులను హరిస్తున్నా యని ఉద్యోగ భద్రత లేకుండా బానిసలుగా మారుస్తున్నాయని అన్నారు. అలాగే ఔట్సోర్సింగ్ పోస్టులను పర్మినెంట్ చేయాలన్నారు. అంతేకాకుండా పర్మినెంట్ కార్మికులు డి.ఎ.సరెండర్ లీవులు బకాయిలు, సిక్ అలాగే డెత్ పోస్టుల భర్తీలలో కార్మికుల పిల్లలకు ఇవ్వాలని తదితర అంశాలను డిమాండ్ చేశారు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు టీ శంకర్ టి రాముడు కమిటీ సభ్యులు శ్రీను రవి మధు ఈశ్వరరావు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## చందులూరు హైస్కూల్‌లో 500 మార్క్స్ దాటిన విద్యార్థులకు నగదు బహుమతులు

లక్కవరపుకోట, మే 4, ప్రభాతవార్త



లక్కవరపుకోట మండలంలో చందులూరు హైస్కూల్‌లో 500పై మార్కులు సాధించిన విద్యార్థులకు ఆదివారం ఎచ్ ఎంబి గోవిందరాజు ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు గ్రామస్తులు ఇవ్వడం జరిగింది వీరిలో ఎన్.తేజ 573, ఎస్. మహేష్ 560, పీ.గీతం కుమారు 567 మార్కులు సాధించిన వీరికి జి హైమా, జి శిరీష,కె సత్యారావులు మొతటి బహుమతిగా 5000, రెండవ బహుమతిగా 3000 మూడవ బహుమతి, 2016 చొప్పున నగదు బహుమతి అందజేశారు. అలాగే 500 మార్కులు ఆపై మార్కులు సాధించిన 8 విద్యార్థులకు ఒక్కఒక్కరికి స్కూల్ కమిటీ చైర్మన్ బి.సన్యాసిరావు ఒక్కో విద్యార్థికి 500 చొప్పున 8 మందికి 4000 అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభలో ప్రధాన ఉపాధ్యాయుడు మాటాడుతూ చందులూరు హైస్కూల్ చరిత్రలో 573 మార్కులు ఇదే మొదటిసారి అని ఎన్.తేజను కొనియాడారు.

## పట్టుదలే విజయానికి పరమ వీధి - ఎమ్మెల్యే బేబీ నాయన

రామభద్రపురం, మే 4, ప్రభాతవార్త



ఇటీవల 10వ తరగతి పరీక్షలలో మండల టాపరుగా నిలిచిన కలిశెట్టి భరద్వాజను ఆదివారం మిర్తి వలస గ్రామంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడారు. కష్టపడి చదివి గ్రామానికి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఉన్నత చదువుల కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లవేళల నీకు అందిస్తానని భరోసా ఇచ్చారు. కష్టపడి చదివితే సాధించలేనిది ఏది ఉండదని అన్నారు. అలాగే గ్రామస్తులు మాజీ సర్పంచ్ కోట వెంకట రమణ, సర్పంచ్ మజ్జి రాంబాబు, మజ్జి లక్ష్మీ నాయుడు అభినందించారు.

## ఉద్యోగ మేళాలో 103మంది ఎంపిక : గొంప కృష్ణ



శృంగవరపుకోట,మే 4, ప్రభాతవార్త

ఎస్.కోటలోని వివేకానంద కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం (సీడాప్)ఆధ్వర్యంలో ఎంపీ భరత్, నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాలో మొత్తం 200 మంది యువతి యువకులు పాల్గొనగా ఇందులో 103 మంది ఎంపికయ్యారని టీడీపీ నాయకుడు గొంపక్రిష్ణ తెలి పారు. దీనికి సంబంధించి గొంప మాట్లాడుతూ ముందుగా ఎంపికైన వారికి వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, జామి మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు రవికుమార్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం పలువురు టీడీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## భగీరథ మహర్షి పట్టుదల స్ఫూర్తిదాయకం

### జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరావు

శ్రీకాకుళం, మే 4, ప్రభాతవార్త



భగీరథ మహర్షి పట్టుదలతో దివినుండి భువికి లోక కల్యాణం కోసం గంగను తెచ్చిన మహానుభావుడని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర రావు కొనియాడారు. ఆదివారం భగీరథ మహర్షి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భగీరథ మహర్షి ఎంతో పట్టుదల కలిగిన వ్యక్తి అని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా దివి నుండి భువికి గంగను లోక కల్యాణం కోసం తెచ్చిన మహాను భావుడన్నారు. ఆయన పట్టుదలకు మారు పేరని, అందుకే ఆయన అపర భగీరథుడుగా పేరొందారన్నారు. మరుగునపడిన చరిత్రకారుల జీవితాలను, మహనీయుల గొప్పతనాన్ని వెలికితీసి వారి ఆదర్శ భావాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారికంగా ఇలాంటి కార్యక్రమాలను చేపడు తుందన్నారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఇ.అనూరాధ, బిసి సంక్షేమ శాఖ జాతీయ కార్యదర్శి డా. బి. దేవభూషణ రావు, ఉప్పర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రామారావు, సెక్రెటరీ గజ్జల మాధవ రావు ఉపాధ్యక్షులు పిండి రాము, కలెక్టరెట్ ఎ ఓ సూర్యనారాయణ, బి.సి వెల్ఫర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బలకృష్ణాపురం ప్రతిష్టా కార్యక్రమంలో ఇరు రాష్ట్రాల ఎమ్మెల్యేలు



ఇచ్ఛాపురం, మే 4, ప్రభాతవార్త

బలకృష్ణాపురంలో నిర్వహించిన రాధా కృష్ణ మందిర పునః ప్రతిష్టా కార్యక్రమంలో ఇరు రాష్ట్రాలు కు చెందిన సరిహద్దు నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చికిటి ఒడిశా ఎమ్మెల్యే మనోరంజన్ ధ్యాన సంతరాయ్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాలం అశోక్‌లు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికింది. ఈ కార్యక్రమంలో దక్కత ఢిల్లీ రావు, శ్రీను,డి కామేశ్వరరావు, ఎస్.సహదేవ్, ఎల్.పద్మనాభం, ఏ.లీలారాణి, ఎం.సూర్యనారాయణ, ఎన్.జానీ,కె.దిలీప్,నారాయణ, మాధవరావు, బాలరాజు, తవిటయ్య, కృష్ణ, సారథి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మున్సిపాలిటీలో పూర్తి స్థాయి నీటి సరఫరా పునరుద్ధరణ

ఇచ్ఛాపురం, మే 4, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో గత నెల రోజులుగా నెలకొన్న నీటి కష్టాలకు చెక్ పడనుంది. ప్రజాప్రతినిధులు అధికారులు కృషి మేరకు ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ నుండి సంతపేట పంప్ హౌస్‌కు నీటిని తరలించే ప్రక్రియ పూర్తయ్యింది. కొలాయిల ద్వారా పూర్తి స్థాయిలో నీరు అదించ నున్నారు. సోమవారం నుండి నీటి సరఫరా పునరుద్ధరణ ఎమ్మెల్యే బెందాలం అశోక్ చేతులు మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేసినట్లు కమిషనర్ రమేష్ చెప్పారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక



సంతబొమ్మాళి, మే 4,ప్రభాతవార్త

మండలం లోని దండుగోపాల పురం ఉన్నత పాఠశాలలో 2009-2010బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ వృత్తులు, ఉద్యోగాలలో స్థిరపడిన 46మంది విద్యార్థులు హాజరయ్యారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు అందరిని స్వయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోనంకి గోవిందరావు ఐఏఎస్ అడిషనల్ డైరెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు టి.భాస్కరరావు అధ్యక్షత వహించారు.మొదటగా పాఠశాల ఆవరణలోని జాతీయనాయకుల విగ్రహాలకు అతిథులు పూలమాలంకృతులు చేశారు. పూర్వ ఉపాధ్యాయులు అయిన ధనుంజయరావు, దాశరథి, పాపారావు, విజయకుమార్, లోకేశ్వరరావు, చిన్నవాడు, శ్రీనివాసరావు, మోహనరావు, శ్యామలరావు, రాము, భాస్కరరావు, ప్రకాశరావు, నగేష్ గార్లకు పాదపూజచేసి, జ్ఞాపికలు, భహుమతులు అందచేసి దుశ్శాలువాతో 16 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. ముఖ్యఅతిథి గోవిందరావు పూర్వ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆనాడు ఈ పాఠశాలలో ఉపాధ్యాయునిగా తన అనుభవాలను వివరించారు మరియు కృషి, పట్టుదల, నిరంతర శ్రమ ఉంటే సాధ్యము కానిది ఉండదు అని ఉద్బోధించారు. పాఠశాల కేవలం నేర్చుకునే ప్రదేశం కాదు, మీలో ఆత్మీయ అనుబంధాలను పెంపొందిస్తుందని, మీ కలలను సాకారం చేస్తుందని, మమ్ముల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దే స్థలమని గుర్తుచేశారు. విద్యార్థికి వారి పాఠశాలకు మధ్య సంబంధం ఎప్పటికీ మసకబారదు - ఇది కాలక్రమేణా మరింత బలపడుతుందనీ తెలిపారు. ఈ సమావేశం పాత బంధాలను పునరుద్ధరిస్తుందని మరియు కొత్త జ్ఞాపకాలను సృష్టిస్తుందని తెలిపారు.విద్యార్థులు ప్రతి ఒక్కరు వారికి పాఠశాలతోనూ ఉపాధ్యాయులతోను గల అనుభవాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కరగాన ప్రసాద్ బొమ్మాళీ మల్లేష్, డొక్కరి లక్ష్మణరావు, నాయినిపత్రుని ప్రసాద్, ఆర్మీ, నరేష్ సాఫ్టవేర్ ఇంజనీరు లావణ్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు -జిల్లాలో కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడిన మంత్రి

కోటబొమ్మాళి, మే 4,ప్రభాతవార్త



వాతావరణ శాఖ అధికారులు సూచనల మేరకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడి పలు సూచనలు జారీ చేశారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలకు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ఇప్పటికే వాతావరణ శాఖ వర్షభావ పరిస్థితులపై సమాచారాన్ని విడుదల చేసిందని తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, గాలులు 70 నుంచి 80 కిలోమీటర్లు వేగంతో వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనలు చేసిందన్నారు. భారీ వర్షాలు కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే ప్రదేశాలు గుర్తించి అటువంటి ప్రదేశాల వద్ద అప్రమత్తం చేయాలని ఆదేశించారు. రహదారులు, కల్వర్టు పైనుండి నీరు పారే చోట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రధానంగా, విద్యుత్, రెవెన్యూ, శాఖ అధికారులతో పాటు ఇతర శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

5-5pg10exWQEH.qxd OK:5-5pg10exWQEH.qxd 1/1/02 6:53 AM Page 1



ఆట



## మహిళల హాకీలో.. ఆస్ట్రేలియా చేతిలో
# భారత్ చిత్తు

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత మహిళల హాకీ జట్టు వైఫల్య ప్రదర్శన కొనసాగుతున్నది. మహిళల హాకీ సిరీస్ చివరి మ్యాచ్‌లో భారత్ 2-3 తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. పెర్త్ హాకీ స్టేడియంలో జరిగిన నాల్గవ మ్యాచ్‌లో భారత మహిళల హాకీ జట్టు ఉత్సాహభరితమైన పోరాటాన్ని ప్రదర్శించినా, ఆస్ట్రేలియా చేతిలో ఓటమి తప్పలేదు. భారత్ తరపున నవనీత్ కౌర్ (35వ నిముషం), లాల్రెమ్సియామి (59వ నిముషం) గోల్స్ చేయగా, గ్రేస్ స్టీవర్ట్ (2వ నిముషం), జాడే స్మిత్ (36వ నిముషం), మరియు గ్రెటా హేస్ (42వ నిముషం) గోల్స్ చేయడంతో ఆస్ట్రేలియా ఆతిథ్య జట్టును ఓడించింది. మొదటి క్వార్టర్ ప్రారంభంలోనే ఆస్ట్రేలియా గోల్ చేసి, రెండో నిమిషంలోనే 1-0 ఆధిక్యంలోకి వెళ్ళింది. క్వార్టర్‌లో మిగిలిన సమయంలో భారత్ ఈక్వలైజర్ కోసం తీవ్రంగా ప్రయత్నించింది కానీ గోల్ చేయలేకపోయింది. ఇక రెండవ క్వార్టర్‌లో, భారత్ బాగా ఆడుకుంది. ప్రారంభంలోనే లభించిన పెనాల్టీ కార్నర్‌ను మరియు చివరిలో వచ్చిన మరో సెట్‌పీస్ ముప్పును విజయవంతంగా తిప్పికొట్టింది, హాఫ్ టైమ్‌లో లోటును ఒకే గోల్‌కు పరిమితం చేసింది. మూడో క్వార్టర్‌లో నవనీత్ 35వ నిమిషంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి 1-1తో భారత్‌ను ముందుకు తీసుకెళ్లింది. అయితే, 36వ నిమిషంలో స్మిత్ ఫీల్డ్ గోల్ చేయడంతో ఆస్ట్రేలియా వెంటనే ఆధిక్యాన్ని పునరుద్ధరించింది. ఆస్ట్రేలియా మరో రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకున్న తర్వాత 42వ నిమిషంలో హేస్ ఆతిథ్య జట్టు ఆధిక్యాన్ని పెంచాడు. చివరి క్వార్టర్ చివరిలో లాల్రెమ్సియామి గోల్ చేయడంతో భారతదేశం ఆధిక్యాన్ని తగ్గించింది, కానీ ఆస్ట్రేలియా విజయాన్ని ఖాయం చేసుకోవడానికి దృఢంగా నిలబడి సత్తా చాటి చివరకు విజయం సాధించింది.



## కెకియావో డైమండ్ లీగ్‌లో..
# సాబ్లెకు 8వ స్థానం

**న్యూఢిల్లీ:** కెకియావో డైమండ్ లీగ్‌లో 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌లో భారత్ యువ అథ్లెట్ అవినాష్ సాబుల్ 8వ స్థానంతో సరిపెట్టుకున్నాడు. కెకియావో వేదికగా జరిగిన పురుషుల 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్ ఈవెంట్‌లో సాబ్లె 8 నిమిషాల 23.85 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తిచేశాడు. అయితే ఇది అతని వ్యక్తిగత ఉత్తమ సమయం మరియు జాతీయ రికార్డు 8:09.91 కంటే చాలా దూరంగా ఉంది. కాగా గత వారం జియామెన్‌లో జరిగిన ఈ సంవత్సరం తన మొదటి ఢిల్లీ మీట్‌లో సాబుల్ పాల్గొని, దాన్ని 8:22.59 సమయంతో ముగించాడు. దీనికి ముందు, 30 ఏళ్ల అతను చివరిసారిగా సెప్టెంబర్ 2024లో జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్‌లో పాల్గొన్నాడు, అక్కడ అతను 8:17.09 సమయంతో తొమ్మిదో స్థానంలో నిలిచాడు. అయితే, సేబుల్ తన అర్హత ర్యాంక్ 12ని మెరుగుపరుచుకున్నాడు, అది అతనికి ఒక అర్హత పాయింట్‌ను తెచ్చిపెట్టింది. 2024 పారిస్ ఒలింపిక్ క్రీడల్లో 8:14.18 సమయంతో 11వ స్థానంలో నిలిచిన సాబుల్, తన పారిస్ 2024 ప్రదర్శన ఆధారంగా సెప్టెంబర్‌లో టోక్యోలో జరిగే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లకు ఇప్పటికే అర్హత సాధించాడు. ఇక అబ్రహం సిమ్ 8:07.92 సమయంలో అందరికంటే ముందు నిలిచాడు. ఇథియోపియన్ 2000 మీటర్ల మార్కు ద్వారా ఆధిక్యాన్ని నెలకొల్పాడు. కెన్యాకు చెందిన ఎడ్మండ్ సెరెమ్ (8:08.68) మరియు సైమన్ కిప్రోప్ కోచ్ (8:09.05) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. మొరాకోకు చెందిన అబ్దేరాఫియా బౌసెల్ దీవినీగా ట్యాగ్ చేయబడటానికి ముందు కిలోమీటర్ మార్కు వరకు ఆధిక్యంలో ఉన్నాడు. స్పెయిన్‌కు చెందిన డేనియల్ ఆర్స్, కెన్యాకు చెందిన చెమియాట్ విల్బర్‌ఫోర్స్ కోన్స్ రేసును పూర్తి చేయలేకపోయారు. జియామెన్‌లో మొరాకోకు చెందిన ప్రస్తుత ఒలింపిక్ మరియు ప్రపంచ ఛాంపియన్ సౌఫియానే ఎల్ బక్కాలిని ఆశ్చర్యపరిచిన సిమ్ స్వదేశీయుడు శామ్యూల్ ఫై రేవు 8:11.18తో ఆరో స్థానంలో నిలిచాడు. గత శనివారం ఫైర్వే 8:05.61 సమయంతో ఆరో స్థానంలో నిలిచాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతక విజేత అబ్రహం కిబివోట్ ఏడో స్థానంలో నిలిచాడు.

# ఐపిఎల్‌లో ఖరీదైన ఓవర్
## టాప్ 5లో జడేజా.. ఒక ఓవర్ 37 రన్స్‌తో అగ్రస్థానంలో క్రిస్ గేల్















**న్యూఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), చెన్నై సూపర్ కింగ్స్‌ను వారి సొంత మైదానంలో 2 పరుగుల తేడాతో ఓడించి ఐపిఎల్ -2025లో ఎనిమిదో విజయాన్ని నమోదు చేసింది. ఈ సీజన్‌లో చెన్నైకి ఇది తొమ్మిదో ఓటమి. ఇక ఆర్‌సీబీ తరపున ఆడిన ఈ మ్యాచ్‌లో రొమారియో షెపర్డ్ 14 బంతుల్లో 53 పరుగులు చేశాడు. ఖలీల్ అహ్మద్ వేసిన ఒక ఓవర్లో అతను 33 పరుగులు చేశాడు. ఐపిఎల్ 2025లో ఇదే అత్యంత ఖరీదైన ఓవర్‌గా నిలిచింది. ఇలాగే ఐపిఎల్ చరిత్రలో టాప్5 అత్యంత ఖరీదైన ఓవర్ల గురించి తెలుసుకుంటే ఆర్‌సీబీ ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో ఖలీల్ అహ్మద్ చెన్నై తరపున బౌలింగ్ చేయడానికి వచ్చాడు. అతను 33 పరుగులు ఇచ్చాడు. ఐపిఎల్ 2025లో అత్యంత ఖరీదైన ఓవర్ బౌలింగ్ వేశాడు. అంతేకాకుండా, ఐపిఎల్ చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఒకే ఓవర్లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్ అయ్యాడు. అతను 4 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టాడు. 2020లో రాజస్థాన్ రాయల్స్ పై లుంగి న్గిడి, 2021లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై సామ్ కుర్రాన్ తలా 30 పరుగులు ఇచ్చాడు. 2019లో, డ్వేన్ బ్రావో వేసిన ఓవర్‌లో ముంబై ఇండియన్స్ బ్యాట్స్‌మెన్ 29 పరుగులు చేశారు. ఖలీల్ 3 ఓవర్లలో 65 పరుగులు ఇచ్చాడు. ఒక మ్యాచ్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన చెన్నై బౌలర్‌గా కూడా అతను నిలిచాడు. కాగా ఐపిఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఓవర్ గూర్చి తెలుసుకుంటే 8 మే 2011న ఆర్‌సీబీ బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్, కొచ్చి టస్కర్స్ కేరళ బౌలర్ పి. పరమేశ్వరన్‌పై ఒక ఓవర్‌లో 37 పరుగులు చేశాడు. పరమేశ్వర్ ఒక ఓవర్లో అత్యధిక పరుగులు ఇచ్చిన బౌలర్ అయ్యాడు. తన ఓవర్లో గేల్ 6, 6 (నోబాల్), 4, 4, 6, 6, 4 పరుగులు చేశాడు. అలాగే ఐపిఎల్ 2021లో, చెన్నై సూపర్ కింగ్స్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఆర్‌సీబీ ఆటగాడు హర్షల్ పటేల్ వేసిన ఓవర్‌లో 37 పరుగులు చేశాడు. హర్షల్ వేసిన ఓవర్‌లో జడేజా 6, 6, 6 (నోబాల్), 6, 2, 6, 4 పరుగులు చేశాడు. ఐపిఎల్ 2022లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బౌలర్ డేనియల్ సామ్స్ ఒకే ఓవర్‌లో 35 పరుగులు ఇచ్చాడు. సామ్స్ ఓవర్‌లో కోల్‌కతాకు చెందిన పాట్ కమ్మిన్స్ 6, 4, 6, 6, 2 (నోబాల్), 4, 6 పరుగులు చేశాడు. తాజాగా 2025 ఐపిఎల్‌లో ఖలీల్ అహ్మద్ వేసిన ఓవర్‌లో రొమారియో షెపర్డ్ 33 పరుగులు చేశాడు. తన ఓవర్లో రొమారియో 6, 6, 6, 4, 6, 6 (నోబాల్), 0, 4 పరుగులు చేశాడు. 2014లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ (ఇప్పుడు పంజాబ్ కింగ్స్) తరపున పర్వీందర్ అవానా ఒక ఓవర్‌లో 33 పరుగులు ఇచ్చాడు. చెన్నై సూపర్ కింగ్స్‌కు చెందిన సురేష్ రైనా అవానా ఓవర్‌లో 6, 6, 4, 4, 4 (నోబాల్), 4, 4 పరుగులు చేశాడు.




## ఉత్కంఠ పోరులో..
## కోల్‌కతా నైట్ రైడర్స్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 18వ సీజన్ ప్లే ఆఫ్స్ రేసులోకి కోల్‌కతా నైట్ రైడర్స్ దూసు కొచ్చింది. ఆదివారం ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్‌ను ఒక్క పరుగు తేడాతో ఓడించింది. రియాన్ పరాగ్(95) పవర్ హిట్టింగ్‌తో భయపెట్టినా, హర్షిత్ రానా(241) రెండు వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అయితే 20వ ఓవర్లో శుభమ్ దూబే(25) 6, 4, 6 బాదడంతో కోల్‌కతా శిబిరంలో కలవరం మొదలైంది. కానీ, రెండో పరుగు తీసే క్రమంలో జోఫ్రా ఆర్చర్(12) రనౌటయ్యాడు. ఇక ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ సమిష్టి ప్రదర్శనతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. ఆండ్రూ రస్సెల్(57 నాటౌట్) మెరుపులతో భారీ స్కోర్ కొట్టిన కోల్‌కతా ప్రత్యర్థిని 2025 పరుగులకే కట్టడి చేసింది. ఛేదనలో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(4)మరోసారి నిరాశపరిచాడు. వైభవ్ అరోరా బౌలింగ్‌లో టైమింగ్‌కు కుదరక.. అజింక్యా రహానే చేతికి చిక్కాడు. వరుసగా వికెట్లు పడినా కెప్టెన్ రియాన్ పరాగ్(32 నాటౌట్) మాత్రం పట్టువిడవ లేదు. ఒంటరి పోరాటం చేసిన అతడు సిక్సర్లతో రెచ్చిపోయాడు. మోయిన్ అలీని ఉతికేస్తూ ఏకంగా ఐదు సిక్సర్లు బాది మ్యాచ్‌ను రాజస్థాన్‌ను వైపు తిప్పాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన హర్షిత్ రానా(241) ఈ ఇద్దరిని ఔట్ చేయడంతో కోల్‌కతా పోటీలోకి వచ్చింది. ఆ తర్వాత ఇంప్యాక్ట్ ప్లేయర్ శుభమ్ దూబే(25) వైభవ్ ఆరోరా వేసిన 20వ ఓవర్లో 6, 4, 6 బాదాడు. దాంతో, ఆఖరి బంతికి 3 పరుగులు అవసరమయ్యాయి. అయితే రెండో పరుగు తీసే క్రమంలో ఆర్చర్ రనౌట్ కావడంతో కోల్‌కతా ఒక్క రన్ తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది.

# టీమిండియాకు శ్రీలంక షాక్
## ఉత్కంఠ పోరులో 3 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే వరల్డ్ కప్ సన్నాహకాల్లో ఉన్న భారత జట్టుకు శ్రీలంక ఝలక్ ఇచ్చింది. ముక్కోణపు వన్డే సిరీస్‌లో అజేయంగా దూసుకెళ్తున్న హర్మన్ ప్రీత్ సేనను ఓడించింది. తొలి పోరులో కంగుతిన్న అనూహ్యంగా పుంజుకొని ఈసారి టీమిండియాకు షాకిచ్చింది. శ్రీలంక వేదికగా జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌లో జోరుమీదున్న భారత మహిళల జట్టుకు దీంతో కోలుకోలేని దెబ్బతిన్నట్లయింది. వరుసగా రెండు విజయాలతో టేబుల్ టాపర్‌గా ఉన్న హర్మన్ ప్రీత్ కౌర్ సేన ఎట్టకేలకు శ్రీలంక చేతిలో చిత్తయింది. ఆదివారం శ్రీలంక వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారీ స్కోర్లతో ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ నెలకొనగా, లంక 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ ప్లేయర్లు రీచా ఘోష్ (58) అర్ధ శతకానికి జెమీమా రోడ్రిగ్స్ (37) మెరుపులు తోడవ్వగా, భారత్ 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఛేదనలో నీలాక్షి డిసిల్వా (56), హర్షిత సమర విక్రమ (53)లు హాఫ్ సెంచరీలతో చెలరేగి జట్టుకు




అద్భుత విజయాన్ని అందించారు. ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (24), కష్వీ గౌతమ్ (17)లు ధనాధన్ ఆడడంతో ప్రత్యర్థికి భారత్ పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. ఇక టీమిండియా నిర్దేశించిన 279 పరుగుల ఛేదనలో లంక ఓపెనర్లు హాసిని పెరీరా (22), విష్మీ గుణరత్నే (33)లు అదిరే ఆరంభం ఇచ్చారు. తొలి వికెట్‌కు 30 రన్స్ జోడించిన హాసిని దీప్తి శర్మ త్రోకు రనౌట్‌గా వెనుదిరిగింది. ఆ తర్వాత హర్షిత సమరవిక్రమ (53), కెప్టెన్ చమరి ఆటపట్టు (23) భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ స్కోర్ బోర్డును ఉరికించారు. టెయిలెండర్లు అనుష్క సంజీవని(23 నాటౌట్), సుగంధిక కుమారి(19 నాటౌట్)లు అజేయంగా నిలబడి జట్టుకు 3 వికెట్ల విజయాన్ని అందించారు. ఇక గత పోరులో దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన లంకకు ఇది రెండో విక్టరీ.

వాణిజ్యం

# పాక్ రూపీతో పోలిస్తే భారత్ కరెన్సీ మెరుగు

**న్యూఢిల్లీ, మే 4:** ట్రంప్ సుంకాల భయం ఆసియాదేశాలలో ఎక్కువగా ఉన్న ప్రస్తుత సమయంలో భారత రూపాయి డాలర్‌తో పోటీ పడే సామర్థ్యం కలిగి ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా చైనా అయినా, వియత్నాం అయినా, పాకిస్తాన్ అయినా లేదా ఇతర దేశాల సుంకాలు కూడా భారతదేశం కంటే ఎక్కువగా ఉన్నాయి. గత 10 సంవత్సరాల గురించి మాట్లాడుకుంటే డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి పనితీరు పాకిస్తాన్ కంటే చాలా మెరుగ్గా ఉంది. ప్రస్తుత సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే పాకిస్తాన్ రూపాయి దాదాపు ఒక శాతం తగ్గింది. మరో వైపు, ప్రస్తుత సంవత్సరంలో భారత రూపాయి దాదాపు ఒక శాతం లాభంతో ట్రేడవుతోంది. గత 10 సంవత్సరాల్లో అంటే 2015 నుంచి ఇప్పటివరకు భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే తగ్గింది. 2016 సంవ



త్సరంలో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి 6 శాతం పెరిగింది. అదే సమయంలో ప్రస్తుత సంవత్సరంలో భారత రూపాయి డాలర్‌తో పోలిస్తే ఎక్కువగా ట్రేడవుతోంది. అయితే గత 10 సంవత్సరాల్లో డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి రెండంకెల క్షీణతను చూసిన సంవత్సరం ఒకటుంది. 2022 సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి 11 శాతం క్షీణతతో ముగిసింది. 5శాతం కంటే ఎక్కువ క్షీణత కనిపించిన సందర్భాలు మూడు ఉన్నాయి. సాజ్ 2022 కాకుండా 2018 సంవత్సరంలో దాదాపు 9 శాతం తగ్గుదల కనిపించింది. అయితే 2015 సంవత్సరంలో దాదాపు 5 శాతం తగ్గుదల కనిపించింది. మరోవైపు భారత రూపాయితో పోలిస్తే పాకిస్తాన్ రూపాయి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గణాంకాలను పరిశీలిస్తే పాకిస్తాన్ కరెన్సీ విధ్వంస స్థితిలో ఉన్నట్లు అనిపిస్తుంది. గత దశాబ్దంలో డాలర్‌తో పోలిస్తే పాకిస్థాన్ రూపీ పెరిగిన సందర్భం ఒక్కటే ఉంది. 2024 సంవత్సరంలో పాకిస్థాన్ రూపాయి 1.22 శాతం పెరుగుదల ఉంది. 2016 సంవత్సరంలో డాలర్‌తో పోలిస్తే పాకిస్థాన్ రూపాయి స్థిరంగా కనిపించింది. ప్రత్యేకత ఏమి టంటే గత పదేళ్లలో డాలర్‌తో పోలిస్తే పాకిస్తాన్ రూపాయి రెండంకెల క్షీణతను చూసిన 5 సంవత్సరాలు ఉన్నాయి. డేటా ప్రకారం 2022 సంవత్సరంలో 28.34 శాతం అతిపెద్ద క్షీణత కనిపించింది. దీనికి ముందు 2018లో పాకిస్థాన్ రూపాయి 25.62 శాతం తగ్గింది. 2023 సంవత్సరంలో 24.54 శాతం తగ్గుదల కనిపించింది. 2019 సంవత్సరంలో 11.60 శాతం, 2021లో 10.12 శాతం తగ్గుదల కనిపించింది. ప్రస్తుత సంవత్సరం లో ఇప్పటివరకు పాకిస్తాన్ కరెన్సీ దాదాపు ఒక శాతం తగ్గుదల కనిపించింది. భారత కరెన్సీ, పాకిస్తాన్ కరెన్సీ మధ్య చాలా తేడా ఉంది. భారత దేశం, పాకిస్తాన్ మధ్య రాకపోకలు ఆగిపోయినప్పటికీ ఎవరైనా పాకిస్తానీ భారతదేశానికి రావాల్సి వస్తే, పాకిస్తాన్‌లోని రూ.10లక్షలు భారతదేశం లో రూ. 3,03,049.50గా మారతాయి.

# పతంజలి సూపర్ సక్సెస్‌కు మూలం డిమాండ్

**ముంబై, మే 4:** 2024 ఆర్థిక సంవత్సరంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆహార తినదగిన నూనెల విభాగం దాదాపు 70శాతం అత్యధిక ఆదాయ వాటాను సాధించింది. ఆ తర్వాత ఆహారం, ఇతర ఎఫ్ఎంజిసి విభాగాలు వచ్చాయి. వారి ఆదాయ వాటా దాదాపు 30 శాతంగా కనిపించింది. పతంజలి ఫుడ్స్ అనేది భారతదేశంలో వినియోగదారు ఉత్పత్తులు, తినదగిన నూనె ఉత్పత్తులను తయారు చేసే ఒక భారతీయ ఎఫ్ఎంజిసి కంపెనీ. ప్రత్యేక విషయం ఏమిటంటే పతంజలి ఫుడ్స్ ఉత్పత్తులకు డిమాండ్ నిరంతరం పెరుగుతుండటం వల్ల, ఆదాయం, లాభం కూడా పెరుగుతోంది. ముందుగా ఆదాయం గురించి మాట్లాడుకుంటే.. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆదాయం 2025 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసిక ఫలితాలను కంపెనీ ఇంకా విడుదల చేయలేదు. కానీ మూడవ త్రైమాసికంలో ఆదాయం రూ.9,103.13 కోట్లుగా కనిపించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.7,910.70 కోట్లు. దీని అర్థం కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.1,192.43 కోట్లు పెరిగింది. లాభం గురించి మాట్లాడుకుంటే, గత 4 త్రైమాసికాలలో కంపెనీ లాభం నిరంతరం పెరుగుతూనే ఉంది. 2023 డిసెంబర్ త్రైమాసికంలో కంపెనీ లాభం రూ.216.54 కోట్లు. ఒక సంవత్సరం తర్వాత, అంటే డిసెంబర్ 2024 లో కంపెనీ లాభం రూ.370.93 కోట్లకు పెరిగింది. దీని అర్థం కంపెనీ లాభం రూ.154.39 కోట్లు పెరిగింది. రాబోయే రోజుల్లో కంపెనీ ఆదాయం, లాభం మరింత పెరిగే అవకాశం ఉందని పతంజలి అధికారులు భావిస్తున్నారు. పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ మార్కెట్ క్యాప్ గురించి మాట్లాడు కుంటే, అది చాలా ఎక్కువగా ఉంది. ప్రస్తుతం, పతంజలి ఫుడ్స్ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.69 వేల కోట్లు. ఇటీవల, కంపెనీల షేర్లలో క్షీణత కనిపించింది. దీని కారణంగా కంపెనీ మార్కెట్ క్యాప్ కూడా తగ్గింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే




రోజుల్లో పతంజలి ఫుడ్స్ మార్కెట్ క్యాప్ రూ.1 లక్ష కోట్ల కు మించి ఉండవచ్చు. పతంజలి తమ ఉత్పత్తులు పూర్తిగా హానిచేయనివని, ఎటువంటి రసాయనా లను కలిగి ఉండవని పేర్కొంది. అలాగే, వారి ఉత్పత్తులన్నీ సహజమైనవి, దీని కారణంగా వారి ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. దీని ప్రభావం స్టాక్ మార్కెట్‌పై కూడా కనిపిస్తుంది. పెట్టుబడిదారుల ఆదాయాల గురించి మాట్లాడుకుంటే, పతంజలి ఫుడ్స్ షేర్లు గత ఒక నెలలో 4 శాతానికి పైగా పెరిగాయి. కాగా, పతంజలి షేర్లు 6 నెలల్లో 6 శాతానికి పైగా పెరిగాయి. బిఎస్ఇ డేటా గురించి మాట్లాడుకుంటే, ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు 5 శాతం పెరిగాయి.

# రియల్ ఎస్టేట్‌లోకి పెట్టుబడుల వరద..

**ముంబై, మే 4:** దేశంలోని రియల్ ఎస్టేట్ రంగంలోకి ప్రత్యామ్నాయ పెట్టుబడులు (ఎఐఎఫ్) వెల్లువెత్తుతున్నాయి. 2024 డిసెంబర్ చివరి నాటికి రూ.73,903 కోట్లకు చేరాయి. గతేడాది డిసెంబరు నాటికి అన్ని రంగాల్లో ఎఐఎఫ్‌లు కలిపి రూ.5,06,196 కోట్లు రాగా, ఇందులో 15శాతం వాటా రియల్ ఎస్టేట్ రంగాలోకి వచ్చాయని ఒక నివేదిక వెల్లడించింది. నిధుల లేమీతో ఇబ్బందులు పడుతున్న ప్రాజెక్ట్‌లకు ఎఐఎఫ్ పెట్టుబడులు జీవాన్నిస్తున్నాయని, డెవలపర్లకు కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయని నివేదిక వెల్లడించింది. రియల్ ఎస్టేట్ తర్వాత అత్యధికంగా ఐటి, ఐటిఇఎస్ రంగంలోకి రూ.30,279 కోట్ల ఎఐఎఫ్ పెట్టుబడులు వెళ్లాయి. ఆతర్వాత ఫైనాన్షియల్ సర్వీసెస్ రూ.26,807 కోట్లు, ఎన్‌బిఎఫ్‌సి రూ.21,929 కోట్లు, బ్యాంకులు రూ.21,273 కోట్లు, ఫార్మా రూ.18,309 కోట్లు, ఎఫ్ఎంజిసి రూ.12,743 కోట్లు, రిటైల్ రూ.11,550 కోట్లు, పునరుత్పాదక ఇంధన రంగం రూ.11,433 కోట్ల చొప్పున ఎఐఎఫ్ పెట్టుబడులు ఆకర్షించగా, ఇరత రంగాల్లోకి రూ.2,77,970 కోట్లు, ఫార్మా రూ.18,309 కోట్లు, ఎఫ్ఎంసిజి రూ.12,743 కోట్లు, రిటైల్ రూ.11,550 కోట్లు, పునరుత్పాదక ఇంధన రంగం రూ.11,433 కోట్ల చొప్పున ఎఐఎఫ్ పెట్టుబడులు ఆకర్షించగా, ఇతర రంగాల్లోకి రూ.2,77,970 కోట్ల పెట్టుబడులు వెళ్లాయి. రియల్ ఎస్టేట్ అభివృద్ధి పరంగా వివిధ దశల్లో ఉన్న నిధుల సమస్యకు ఎఐఎఫ్ రూపంలో పరిష్కారం లభించినట్లయింది. దేశంలో సంపన్నులైన పెట్టుబడిదారులు ముఖ్యంగా కనీసం



రూ.కోటి పెట్టుబడి పెట్టగల హై నెట్‌వర్త్ ఇండివిద్యువల్స్, సంస్థల కోసం ఉద్దేశించిన ప్రైవేట్ పెట్టుబడి సమీకరణ సాధనాలే ఈ ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్. 2012 ఎఐఎఫ్ నిబంధనల ప్రకారం సెక్యూరిటీస్ అండ్ ఎక్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) వీటిని నియంత్రిస్తుంది. స్టాక్స్, బాండ్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి సంప్రదాయ పెట్టుబడులకు భిన్నంగా ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ కేపిటల్, హెడ్జ్ ఫండ్స్, రియల్ ఎస్టేట్, కమోడిటీస్, డెరివేటివ్స్ వంటి సంప్రదాయేతర ఆస్తుల తరగతులలో ఎఐఎఫ్ పెట్టుబడులు పెడతారు.

# ఐపిఓకు అర్బన్ కంపెనీ

**ముంబై, మే 4:** అర్బన్ కంపెనీ పెట్టిన ఈ ప్రతిపాదన కారణంగా ఆక్సెల్, ఎలివేషన్ కేపిటల్, టైగర్ గ్లోబల్, వైక్యాపిటల్ వంటి కంపెనీ పెట్టుబడిదారులు తమ వాటాలను విక్రయిస్తున్నందున ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.429 కోట్ల కొత్త ఇష్యూ, రూ.1,471 కోట్ల సెకండరీ షేర్ అమ్మకం జరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అర్బన్ కంపెనీ కొత్త టెక్నాలజీ అభివృద్ధితో పాటు క్లౌడ్ మౌలిక సదుపాయాల కోసం కంపెనీ రూ.190 కోట్లు ఖర్చు చేయనుంది. మిగిలిన డబ్బును ఆఫీస్ రెంట్, మార్కెటింగ్ కార్యకలాపాలలో పెట్టుబడి పెట్టనుంది. గతంలో అర్బన్ కంపెనీ రూ.3,000 కోట్ల ఐపీఓ తీసుకు రాబోతుందని వార్తలు హల్‌చల్ చేశాయి. కానీ ఇప్పుడు దానిని రూ.1,900 కోట్లకు తగ్గించారు. ఈ ఐపీఓ కోసం అర్బన్ కంపెనీ కోటక్ మహీంద్రా క్యాపిటల్, మోర్గాన్ స్టాన్లీ, గోల్డ్‌మన్ సాచ్స్, జేఎం ఫైనాన్షియల్‌లను తన బ్యాంకర్లుగా నియమించింది. ఈ కంపెనీ వ్యవస్థాపకులు అభిరాజ్ సింగ్ భాల్, వరుణ్ ఖైతాన్, రాఘవ్ చంద్ర, కంపెనీలో దాదాపు 21 శాతం వాటాను కలిగి ఉన్నారు. వారు ఈ ఐపీఓలో తమ వాటాను విక్రయించడం లేదు. 2025 ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో అర్బన్ కంపెనీ రూ. 846 కోట్ల నిర్వహణ ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది గత సంవత్సరం కంటే 41 ఎక్కువగా ఉంది. ఈ కాలంలో కంపెనీ రూ.242 కోట్ల నికర లాభాన్ని నమోదు చేయగా గత ఏడాది ఇదే సమయానికి రూ.58 కోట్ల నష్టాన్ని చవిచూసింది.

# క్రికెట్‌తో యూట్యూబ్ వేల కోట్ల ఆదాయం

**ముంబై, మే 4:** యూట్యూబ్‌లో వీడియోలు చేస్తూ డబ్బులు సంపాదించవచ్చు అనే విషయం చాలా మందికి తెలుసు. అయితే భారతీయ కంటెంట్ క్రియేటర్లు, యూబ్యూబర్లు ఎన్ని వేల కోట్ల ఆదాయం పొందారో తెలిస్తే మాత్రం నోరెళ్లబెట్టడం ఖాయం. ముంబైలో జరిగిన వేవ్ 2025 సమ్మిట్‌లో యూట్యూబ్ సిఇఒ నీల్ మోహన్ ఈ విషయం వెల్లడించారు. భారతదేశంలోని కంటెంట్ క్రియేటర్లకు యూట్యూబ్ ఇప్పటివరకు రూ.21,000 కోట్లు చెల్లించిందని, స్థానిక ప్రతిభను ప్రోత్సహించడం, సమర్థించడంలో యూట్యూబ్ పాత్రను మోహన్ పేర్కొన్నారు. భారతీయ క్రియేటర్ల వృద్ధిని, ప్రపంచవ్యాప్తంగా వారి పరిధిని మరింత పెంచడానికి రాబోయే రెండు సంవత్సరాలలో అదనంగా రూ.850 కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు కూడా ఆయన ప్రకటించారు. భారతదేశంలోని తదుపరి తరం సృష్టికర్తలకు మద్దతు ఇవ్వడానికి యూట్యూబ్ ఇక్కడ ఉంది అని మోహన్ అన్నారు. కొత్త పెట్టుబడి ప్రతిభకు శిక్షణ ఇవ్వడం, సృజనాత్మకతకు మద్దతు ఇవ్వడం, భారతీయ సృష్టికర్తలు ప్రపంచ ప్రేక్షకులను చేరుకోవడంలో సహాయపడటంపై దృష్టి సారిస్తుందని ఆయన వివరించారు. ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్‌లో 25 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లతో అత్యధికంగా ఫాలోవర్లు ఉన్న నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కూడా ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో కంటెంట్ క్రియేటర్ల సంఖ్య వేగంగా అభివృద్ధి చెందుతోంది. గత సంవత్సరంలో 100 మిలియన్లకు పైగా భారతీయ యూట్యూబ్ ఛానెల్‌లు కంటెంట్‌ను ప్రచురించాయి. 1 మిలియన్ కంటే ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్‌లను కలిగి ఉన్న ఛానెల్‌లు 11,000 నుండి 15,000కి పెరిగాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.